
02-05Pg1exHMNWJQEBPRCKLT.qxd:02-05Pg1exHMNWJQEBPRCKLT.qxd 01/01/01 9:03 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com
WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital




Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50



2-5pg2exHMNWJQE.qxd:2-5pg2exHMNWJQE.qxd 01/01/01 10:11 AM Page 1





ఢిల్లీలో గురువారం ఎపిజె అబ్దుల్ కలాం వర్సిటీలో యుపి గవర్నర్ ఆనందిబెన్ పటేల్ రచించిన 'చునౌతియా ముఝే పసంద్ హై' పుస్తకాన్ని ఆవిష్కరించి, బుక్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

>> కసిరెడ్డి తప్పించుకుని తిరిగే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో దుబాయ్ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నట్లు తెలుసుకున్న పోలీసులు శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ తరువాత అక్కడి నుంచి విజయవాడకు తీసుకువచ్చి రాత్రంతా కూడా సిట్ అధికారులు విచారణ జరిపారు. ఆపై తెల్లారి కూడా మరోసారి కసిరెడ్డిని విచారించారు సిట్ అధికారులు. ఈ సందర్భంగా పలు కీలక సమాచారం రాబట్టినట్లు సమాచారం. ఈ కేసులో సిట్ సేకరించిన పలు ఆధారాలు, మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి విచారణలో చెప్పిన సమాచారంతో సిట్ అధికారులు ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది. అయితే తొలుత అధికారులకు కేసిరెడ్డి సహకరించలేదని తెలుస్తోంది.
రెండో విడత విచారణలో కొన్ని ఆధారాలతో సిట్ అధికారులు ప్రశ్నించగా.. కొన్నింటికి సమాధానాలు చెప్పగా.. మరి కొన్నింటికి తనకు సంబంధం లేదని చెప్పినట్లు తెలుస్తోంది. సిట్ విచారణ అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో కసిరెడ్డి వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కసిరెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది కోర్టు. ఇక ఈకేసులో ముందస్తు బెయిల్ కోసం రాజ్ కసిరెడ్డి హైకోర్టును ఆశ్రయిం చారు. అయితే అక్కడ కూడా ఆయనకు నిరాశే ఎదురైంది. కసిరెడ్డి పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

# నిలిచిపోయిన మీ సేవలు

>> లరిగేలా ఈ సేవల చుట్టూ తిరుగుతున్నారుసమస్య ఏంటో తెలియదంటున్న నిర్వాహకులు బయోమెట్రిక్ సర్వర్‌లో లోపాలు తలెత్తాయని, అప్‌డేట్ చేసే పనిలో యంత్రాంగం నిమగ్నం అయినట్టుగా అంచనా వేసుకోవడం తప్ప ఎవరూ సమాచారం ఇవ్వడంలేదని దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్నారు. అప్లికేషన్ డేటా ఎంటర్ చేసిన తర్వాత ఎర్రర్ వస్తోందని ఒక్కొక్క అప్లికేషన్ ఎన్నిసార్లు డేటా ఎంట్రీ చేయమంటారని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సర్వీసును మీసేవకు అనుసంధానించిన అధికారులు సమస్య ఏమిటో చెప్పకపోవడంతో దరఖాస్తుదారులతో చీవాట్లు పడాల్సి వస్తోందని నిర్వాహకులు చెబుతున్నారు.

## మాజీమంత్రి విడదల రజని మరిదిపై ఎసిబి విచారణ

**విజయవాడ,మే 1,ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి విడదల రజని మరిది గోపీని ఎసిబి అధికారులు కస్టడీకి తీసుకున్నారు. అంతకు ముందు విజయవాడ జిజిహెచ్‌లో ఆయనకు వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం గొల్లపూడిలోని ఎసిబి కార్యాలయంలో అధికారులు విచారిస్తున్నారు. జగన్‌ప్రభుత్వ హయాంలో పల్నాడు జిల్లా యడ్లపాడు లోని శ్రీలక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి డబ్బు వసూలు చేశారని ఆరోపిస్తూ ఆయన్ను హైదరాబాద్‌లో ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. ఈకేసుకు సంబంధించి గురు, శుక్రవారాల్లో వివిధ అంశాలపై ప్రశ్నించను న్నారు. గోపిని ఉదయం 8నుండి సాయంత్రం 6 గంటల వరకు విచారించేందుకు ఇటీవల ఎసిబి కోర్టు అనుమతినిచ్చింది. న్యాయవాదులతో 3,4 సార్లు మాట్లాడేందుకు అవకాశం కల్పించింది. ప్రస్తుతం ఆయన విజయవాడ జిల్లాజైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్నారు.

# హబ్‌గా భారత్

>> సమ్మిట్ వేవ్స్‌ను మోడీ ప్రారంభిం చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రియేటర్లు, స్టార్టప్‌లు, ఇండస్ట్రీ లీడర్లు, పాలసీ మేకర్లను ఒకచోట చేర్చడం ద్వారా భారత్‌ను మీడియా, వినోదం డిజిటల్ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఉంచడం వేవ్స్ లక్ష్యమని మోదీ చెప్పారు. సామాజిక మాధ్యమాలు, ఓటీటీల్లో అసభ్య కంటెంట్‌ను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని, సమాజంలో సృజనాత్మకమైన బాధ్య తలు కలిగి ఉండటం ముఖ్యమన్నారు. మనుషులు రోబోల్లా మారకూడదని హితవు పలికిన ప్రధాని, మానవ సమాజ సున్నిత త్వాన్ని కాపాడాల్సిన అవసరాన్ని నొక్కిచె ప్పారు. మారుతున్న సాంకేతికతతో స్క్రీన్ పరి మాణం మినీగా మారుతున్నప్పటికీ భారత దేశకథలు మెగాగామారుతున్నాయని ఆయన అన్నారు. వందల కోట్లకు పైగా కథలకు నిలయం. గత శతాబ్ధకాలంగా ప్రపంచంలోని నలుమూలలా భారతదేశానికి ప్రాచుర్యాన్ని వ్యాప్తి చేయడంలో భారతీయ సినిమా విజయవంతమైంది.

# ప్రజలు గర్వపడేలా 'అమరావతి' నిర్మాణం

>> స్వయం ఆధారిత ప్రాజెక్టున్న సిఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చెప్పారు. సాక్షి మీడియాలో వచ్చేవి ఎప్పుడూ తప్పుడు వార్తలేనన్న చంద్రబాబు, వైఎస్సార్సీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు.
తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మే 2న జరగుతున్న అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. రాజధానిలో చేపట్టే 49 వేల కోట్ల పనులకు మోడీ శంకుస్థాపన చేస్తారని ముఖ్యమంత్రి వెల్లడించారు. వీటితో పాటు వర్చువల్ విధానంలో రాష్ట్రంలో డిఆర్డీవో, డిప్లీట్, ఎన్‌హైఐ, రైల్వేస్‌కు సంబంధించి 57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మోడీ చేతుల మీదుగా జరగనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్2047 రూపొందించుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించామన్న చంద్రబాబు, రాష్ట్ర భవిష్యత్ కోసం రైతులు భూములు ఇచ్చారని కొనియాడారు. కేంద్రం సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఎడిబి రుణం ఇచ్చాయని గుర్తు చేశారు. కర్నాటక వాళ్లు మా బెంగళూరు, తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, తమిళనాడు వాసులు మా చెన్నై అని అని ఎలా చెప్పుకుంటారో, మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా నిర్మిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిలో టిడిపి పాత్ర చెరగనిదన్న చంద్రబాబు, హైదరాబాద్ వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని వివరించారు. కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తూ నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యానని గుర్తు చేశారు. పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్న ఆయన, ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలు పాల్గొనాలని సూచించారు. మెడ మీద కత్తి పెట్టినా పార్టీ జెండా వదలని కార్యకర్తలకే తన ప్రాధాన్యమని స్పష్టం చేశారు. కార్యకర్తల మనోభావాలకు విరుద్ధంగా ఏ నాయకుడూ వ్యవహరించడానికి వీల్లేదని తేల్చి చెప్పారు. తాను ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యత ఇస్తానో, కార్యకర్తలకు కూడా అంతే ఇస్తానని స్పష్టం చేశారు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందామన్న చంద్రబాబు, ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీఏనే గెలవాలని పిలుపునిచ్చారు. రాజధాని పునఃప్రారంభ వేడుకకు కుటుంబ సభ్యులతో కలిసి రావాలంటూ భూములిచ్చిన అమరావతి రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఉండవల్లిలోని తన నివాసంలో అమరావతి అన్నదాతలతో సీఎం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశం వీరి మధ్య చర్చకు రాగా 2024 వరకు రెండు రాష్ట్రాలకూ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉందని, ఇప్పుడు ఆ ఇబ్బంది లేదని ముఖ్యమంత్రి అన్నట్టు రైతులు తెలిపారు.
అమరావతిలోనూ భవిష్యత్‌లో అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియాల నిర్మాణాలకు మరికొంత భూమి అవసరమవుతుందని దీనికి అనుగుణంగా అదనంగా భూసమీకరణ చేస్తున్నట్లు సిఎం వారికి తెలిపారు. స్వచ్ఛందంగా భూములిచ్చిన రాజధాని రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని చంద్రబాబు భరోసానిచ్చారు. అన్నదాతలకు తనకు మధ్య దూరం ఉండదని వారి ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదని హామీ ఇచ్చారు.
భవిష్యత్‌లో కృష్ణా నదిపై మరో మూడునాలుగు వంతెనలు, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయని చంద్రబాబు వివరించారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా ఓ స్మారకాన్ని నిర్మించాలని కోరగా శాతవాహనుల నుంచి అమరావతి ఉద్యమం వరకూ ప్రతి విషయాన్ని, పరిణామాన్ని క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధాని పరిధిలోని గ్రామాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలులేని వారికి పట్టాలివ్వాలని కోరగా త్వరలోనే ఇళ్ల పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టున్న సీఎం, వచ్చే 3 ఏళ్లలోనే అమరావతిలో మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తామని చంద్రబాబు, చెప్పారు.ఎరాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్షమని సీఎం స్పష్టం చేశారు. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయని వెల్లడించారు. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయననారు. భోగాపురం విమానశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నామన్నారు. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ 5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుందని వివరించారు. విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరా భూమిని కోటి 50 లక్షలకు కేటాయిస్తే 99 పైసలకే ఇచ్చామని వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలిపి తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వైఎస్సార్సీపీ నేతలు చేసినన్ని తప్పులు ఎవరూ చేయలేదని ధ్వజమెత్తారు. వైన్, మైన్, శాండ్, ల్యాండ్ ఇలా అన్నింటిలోనూ దోచుకున్నారని దుయ్యబట్టారు. అమరావతిలో అభివృద్ధి మొదలైంది, ఇక అమరావతి అన్‌స్టాపబుల్‌గా ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతితో పాటు ఏపీ అభివృద్ధిపైనా దృష్టి సారించామన్నారు. విశాఖలో ఆర్సెలర్ స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందని స్పష్టం చేశారు. విశాఖ అత్యధిక ఉక్కు తయారు కేంద్రంగా మారుతుందన్నారు. తిరుపతిని కూడా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతపురం, కర్నూలు జిల్లాలను కలిపి నాలెడ్జ్ హబ్‌గా మారుస్తామన్నారు. మేకిన్ ఇండియా ద్వారా 500 బిలియన్ డాలర్ల తయారీ పరిశ్రమలు రానున్నాయని వెల్లడించారు. డ్రోన్ రంగం ప్రాధాన్యత గుర్తించి ఓర్వకల్లులో డ్రోన్ సిటి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఓర్వకల్లులో శాటిలైట్ లాంచింగ్ కోసం ఏర్పాట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు.

# మన సైనికుల ధైర్యాన్ని దెబ్బతీస్తారా?

## ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలుచేసినపిటిషనర్‌పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై న్యాయ విచారణ జరపాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది. సైనికుల మనోధైర్యాన్ని దెబ్బ తీయకండంటూ పిటిషనర్‌ను కోరింది. గురువారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ ఈ పిటిషన్ విచారణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పిటీషన్ దాఖలు చేసే ముందు ఈఅంశంలోని సున్నితత్వాన్ని చూడాలని పిటీషనర్‌కు సూచించారు. ఈ తరహా ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసేందుకు బాధ్యతతో వ్యవహరించాలంటూ హితవు పలికింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు చేతులు కలిపి పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అందులో మీ కర్తవ్యాన్ని సైతం నిర్వహించాలని పిటీషనర్‌తో పేర్కొన్నారు. అంతేకాదు న్యాయమూర్తుల పని వివాదాలపై నిర్ణయం తీసుకోవడమే తప్ప విచారణలు నిర్వహించడం కాదని జస్టిస్ సూర్యకాంత్ ఈసందర్భంగా స్పష్టంచేశారు. పహల్గాంలో ఉగ్రదాడి జరగడం వల్ల 26 మంది మృతిపై న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి రిటైర్డ్ న్యాయమూర్తి చేత విచారణ జరపాలంటూ పిటీషనర్ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో న్యాయ మూర్తి పైవిధంగా స్పందించారు. మనం ఎప్పటినుండి దర్యాప్తులో నైపుణ్యాన్ని సంపాదించాం మీరు రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తిని దర్యాప్తు చేయమని అడుగుతున్నారు. వారు తీర్పు మాత్రమే చెప్పగలరు. మమ్మల్ని ఆదేశాలు జారీ చేయమని అడగకండని పిటిషనర్‌ను న్యాయమూర్తి మందలించారు. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కాకుండా బయట చదువుతోన్న విద్యార్థులపై జరుగుతోన్న దాడులను సైతం ఈ పిటీషన్‌లో స్పష్టం చేయడం పట్ల న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ దాడిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) విచారణ జరుపుతోన్న సంగతి తెలిసిందే. సాయుధ దళాల దెబ్బతీసే చర్యలు మానుకోవాలని హెచ్చరించింది. ఈదేశంలోని ప్రతిపౌరుడు ఉగ్రవాదంపై పోరాడటానికి చేతులు కలిపిన కీలకమైన సమయం ఇది" అని జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. బాధ్యత వహించండి. మీరు దేశం పట్ల కొంత బాధ్యతతో మెలగాలి. ఇదేనా మార్గం దయచేసి ఇలా చేయకండి. పదవీ విరమణ చేసిన హైకోర్టు లేదా సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎప్పటినుండి ఇటువంటిఅంశాలను (ఉగ్రవాదం) దర్యాప్తు చేయడానికి నిపుణుడిగా మారారు మేము దేనినీ అంగీకరించడం లేదు. దయచేసి మీరు ఎక్కడికివెళ్లాలనుకుంటున్నారో అక్కడికి వెళ్లండి అని ధర్మా సనం వ్యాఖ్యానించింది. పిటిషనర్ ఫతేష్‌కుమార్‌సాహు వ్యక్తిగతంగా పిటి షన్‌ను ఉపసంహరించుకోవడానికి అనుమతించింది. పహల్గాం ఘటనకు సంబం ధించి రిటైర్డ్ జడ్జి చేత విచారణ జరిపించాలంటూ పిటిషనర్లు దాఖలు చేసిన పిల్‌పై సుప్రీంపై ఘాటుగా స్పందించింది. ఇలాఉండగా, జమ్మూ కశ్మీర్‌కు చెందిన ముగ్గురు నివాసితులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఉగ్రవాద దాడిపై జవాబుదారీతనం నిర్ధారించేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయా ల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని సుప్రీంకోర్టును అభ్యర్థించారు. పిటిషనర్లు ఫతేష్ కుమార్ షాహు, మొహమ్మద్‌జునైద్, విక్కీ కుమార్ ఈ పిటిషన్ దాఖలుచేశారు. కేంద్రపాలిత ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాలలో పౌరుల భద్రతను నిర్ధారించడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని కేంద్రం, జమ్మూకాశ్మీర్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్, జాతీయ దర్యాప్తు సంస్థలను ఆదేశించాలని వారు తమ పిటిషన్లో కోరారు. అయితే, సుప్రీం కోర్టు దీనిని కొట్టిపారేయడమే కాకుండా పిటిషనర్లకు, వాళ్ల తరపు న్యాయవాదికి చురకలంటించింది.



మేడే సందర్భంగా ఢిల్లీలో మహిళా కార్మికులతో కలిసి నినాదాలు చేస్తున్న ఢిల్లీ సిఎం రేఖా గుప్తా, బిజెపి ఎంపి బాన్సురీ స్వరాజ్ తదితరులు

# ఓటర్ల జాబితా లింకు

>> వెల్లడించింది. దీని వల్ల మరణించిన వ్యక్తుల పేర్లను వెంటనే తొలగించడం ద్వారా ఓటర్ల జాబితా యొక్క సమగ్రతను గణనీయంగా పెంచుతుందని భావిస్తున్నారు. ఎన్నికల నింబధనలు 1960, జనన, మరణాల నమోదు చట్టం 1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారాన్ని తీసుకునే అధికారం ఉంది.

**ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా..!**

ఇది మాత్రమే కాకుండా ఓటింగ్ అనుభవాన్ని మెరుగు పరచడానికి, కమిషన్ ఓటరు సమాచార చీటీని మరింత ఫ్రెండ్లీగా మార్చడానికి పునఃరూపకల్పన చేసింది. ముఖ్యంగా ఓటరు సమాచార చీటీ మరింత స్పష్టంగా కనిపించేందుకు వీలుగా దాని డిజైన్ ను మార్చాలని కూడా ఎన్నికల సంఘం నిర్ణయించింది. సీరియల్ నంబర్, పార్టు నంబర్ల సైజును పెంచనున్నట్లు కూడా తెలిపింది. తద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలికగా గుర్తించడంతో పాటు అటు పోలింగ్ అధికారులకు కూడా జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే వీలు ఉంటుంది. దీంతోపాటు బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది.

# పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

>> క్షలు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం ఎనిమిదిన్నర గంటలకే చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్ తో కలుపుకొని 9:45 నిమిషాలవరకు మాత్రమే అనుమతి ఇస్తారని అన్నారు. వారికి సంబంధించిన గుర్తింపు కార్డులతో హాజరు కావాలన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. విద్యుత్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు.

# ఆదాయం

>> 56కోట్ల రూపా యలు మార్కును అధిగమించింది. ఏకంగా వడ్డీకాసుల వెంకన్నకు రానున్న మూడు నాలుగు నెలలు వేసవిసెలవుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుందనేది కూడా కీలకమే. వేసవిసెలవులు ఆరంభంతో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీంతో స్వామివారి హుండీ ఆదాయం మరింత రెట్టింపయ్యే సూచనలు ఉంటుందనేది టిటిడి వర్గాల అభిప్రాయం. గత నెలలో తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20.43లక్షల మంది వరకు చేరింది. ఏప్రిల్ నెల 20న 82,746మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. 19న 78,821మందికి, 13న 79,100మందికి, ఏప్రిల్ 5న 78,496మంది, 6న 72,960మంది, 26న 82,811మంది భక్తులకు ఇలా సరాసరి రోజువారీగా 70వేలమంది వరకు భక్తులు మహాలఘులో గోవిందుడ్ని దర్శనం చేసుకున్నారు. గతంకంటే ఆలయంలో క్యూలైన్ల నిర్వహణ సాఫీగా ఉండటం, తోపులాట లేకుండా సామాన్యభక్తులకు జయవిజయుల వరకే ప్రశాంతంగా వెంకన్నను దర్శించుకునేలా ఆలయ అధికారులు చూస్తుండటం ప్రత్యేకత. కాగా గత ఏడాది ఏప్రిల్‌లో 101కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

# రామ్‌లల్లాను దర్శించుకున్న హనుమాన్‌గఢీ ప్రధాన పూజారి

**అయోధ్య,మే 1:** పురాతన సంప్రదాయాన్ని పక్కనపెట్టి అయోధ్యలో కొలువైన రాముడిని దర్శించుకున్నారు హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్. బుధవారం అక్షయ తృతీయ సందర్భంగా రాంలల్లాను దర్శించుకోవడానికి ఆయన ఊరేగింపుగా రామాలయానికి వెళ్లారు. ఈ వేడుకలో ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు భాగమయ్యాయి. ప్రధాన అర్చకుడి వెంట నాగ సాధువులు, వారి శిష్యులు, భక్తులు ఉన్నారు. బుధవారం ఉదయం 7.30 గంటలకు సరయూ నది తీరానికి చేరుకుని, అక్కడ పుణ్యస్నానాలు ఆచరించిన మహంత్ ప్రేమ్ దాస్ నదిలో క్షీరాభిషేకం చేసి, 11 మీటర్ల పొడవైన వస్త్రాన్ని అందులో విడిచిపెట్టారు. అనంతరం అయోధ్యకు ఊరేగింపుగా చేరుకున్నారు. మహంత్ ప్రేమ్ దాస్ శోభా యాత్ర రామ్ పథ్ మీదుగా రామాలయ ప్రాంగణానికి చేరుకుని పూజలు చేశారు.
బాలరాముడికి 56 రకాల వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. అంతకుముందు సరయూ నదిలో పుణ్య స్నానమాచరించిన తర్వాత నాగ సాధువులతో కలిసి ఇటీవలే పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన పర్యటకుల మృతికి నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అదే సమయంలో బాబ్రీ మసీదుకు చెందిన ఇక్బాల్ అన్సారీ రామమందిరం గేటు నంబర్ 3 వద్ద మహంత్ ప్రేమ్ దాస్‌కు స్వాగతం పలికారు. చరిత్రలో తొలిసారిగా హనుమాన్ గఢీ ఆలయ మహంత్ అయోధ్య రామయ్య దర్శనానికి వస్తున్నారని తెలిపారు. అయోధ్యలో సంప్రదాయం ప్రకారం ఆయన్ను స్వాగతించామని వెల్లడించారు. హనుమాన్ గఢీ ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ అయోధ్య పర్యటన నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు.
జిల్లా మేజిస్ట్రేట్ నిఖిల్ కుమార్, ఎస్ ఎస్పీ రాజ్కరణ్ నయ్యర్, ఇతర అధికారులు బందోబస్తును పర్యవేక్షించారు. సరయూ నదిలో మహంత్ పుణ్యస్నానమాచరించిన తర్వాత రామాలయానికి ఊరేగింపుగా వెళ్లారని, భక్తులను మరొక మార్గం గుండా తరలించామని ఎస్ఎస్పీ రాజ్ కరణ్ తెలిపారు. ఊరేగింపు కారణంగా ఎవరికీ ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. అయోధ్యలో ఉన్న హనుమాన్ గఢీ దేవాలయం దాదాపు 32 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉంది. శతాబ్దాలుగా వస్తున్న ఆచారాల ప్రకారం ఆలయ అధిపతి (గద్దీ నషీన్) జీవితాంతం మందిర ప్రాంగణం నుంచి బయటకు వెళ్లరు. 18వ శతాబ్దంలో ఆలయ స్థాపనతో మొదలైన ఈ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. అయితే ఆలయ ప్రధాన అర్చకుడు మహంత్ ప్రేమ్ దాస్ ఇటీవల రామాలయాన్ని దర్శించాలనే కోరికను వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నిర్వాణి అఖాడా దృష్టికి తీసుకెళ్లగా అక్కడి సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు. ఈ క్రమంలో మహంత్ ప్రేమ్ దాస్ 288 ఏళ్ల ఆచారాన్ని పక్కన పెట్టి అయోధ్య రామయ్యను దర్శించుకున్నారు

## వారం - వర్జ్యం

తేది : 02-05-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
పంచమి ఉ.9.18
ఆరుద్ర మ.1.09
వర్జ్యం రా.12.54-2.28
దు.ఉ.8.16-9.07, 2) మ.12.31-1.22
శుభసమయం : ఉ.6.10-6.55
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఆత్మీయులతో ఉత్సాహంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. వస్తులాభం.

**వృషభం:** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ఉద్యోగాలలో పదోన్నతులు, హోదాలు పొందుతారు.

**మిథునం:** శుభకార్యాల రీత్యా ఖర్చులు పెరుగుతాయి. కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందిస్తారు.

**కర్కాటకం :** వనులలో విజయం సాధిస్తారు. జీవితభాగస్వామి నుండి ధన లాభం పొందుతారు. విందు, వినోదాలు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగాలలో కొత్త ఆశలు పెరుగుతాయి. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కన్య :** సన్నిహితులతో ఏర్పడిన మాటపట్టింపులు పరిష్కరించు కుంటారు. పనుల్లో ప్రతిబంధకాలు ఏర్పడతాయి.

**తుల :** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. ప్రయాణాలలో లాభాలు.

**వృశ్చికం:** కుటుంబంలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి.

**ధనుస్సు:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణదాతల ఒత్తిడులు ఎక్కువైతాయి.

**మకరం:** పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో తొందరపాటు తగదు.

**కుంభం:** అనుకోని అతిథుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఇంటా బయిటా ప్రోత్సాహం.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సిట్ అదుపులో రాజ్ కసిరెడ్డి పిఎ

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణంలోకేసులో మరో కీలక నిందితుడు రాజ్ కేసిరెడ్డి పిఎ పైలా దిలీప్‌ని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు చెన్నై నుంచి విదేశాలకు పరారయ్యేందుకు ప్రయత్నించారు. దుబాయ్ పారిపోయేందుకు చెన్నై ఎయిర్ పోర్టుకు చేరుకున్న దిలీప్‌ను ముందస్తు సమాచారంతో సిట్ అధికారులు పట్టుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఎదుట హాజరుకావాలని పైలా దిలీప్‌కు ఇప్పటికే సిట్ బృందం నోటీసులు జారీ చేసింది. పైలా దిలీప్ పోలీసుల ముందు హాజరుకాకుండానే దేశం విడిచి వెళ్లేందుకు సిద్ధమయ్యాడు. డిజిటల్, ఫోన్ లోకేషన్ ద్వారా పీఏ కదలికలపై సిట్ బృందం నిఘా పెట్టింది. ఈ క్రమంలో దిలీప్‌ను చైన్నై ఎయిర్‌పోర్టులో ఉన్నట్లు గుర్తించారు. వెంటనే విజయవాడ నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిట్ అధికారులు దిలీప్‌ను అదుపులోకి తీసుకున్నారు. విజయవాడ నుంచి చెన్నై వెళ్లిన సిట్ బృందం.. పిఎ దిలీప్‌ను అదుపులోకి తీసుకుని ఈరోజు రాత్రికి విజయవాడకు తీసుకువస్తున్నట్లు సమాచారం. మద్యం కుంభకోణానికి సంబంధించి రాజ్ కేసిరెడ్డి పిఎ వద్ద కీలక సమాచారం ఉన్నట్లు సిట్ బృందాలు భావిస్తున్నాయి.

# 'జిప్‌మెర్'కు ప్రభుత్వ సాయం

>> భత్యాల్ని పుదుచ్చేరి ప్రభుత్వం చెల్లిస్తుందని ఆయన తెలిపారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద యానాం కేంద్రాన్ని నెట్‌వర్క్ ఆసుపత్రిగా గుర్తించాలని డాక్టర్ నేగి కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సాయానికి బదులుగా ప్రభుత్వ వైద్యుల్ని లెప్రోస్కోపీ, అయవ మార్పిడి చికిత్సలు, రోబోటిక్ సర్జరీల వంటి విభాగాల్లో పుదుచ్చేరిలోని యానాంలోని జిప్‌మెర్ లో శిక్షణ ఇస్తామని డాక్టర్ నేగి మంత్రికి వివరించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన జిప్‌మెర్ శిక్షణ వల్ల ఆంధ్రప్రదేశ్ వైద్యులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన వివరించారు. జిప్‌మెర్ యానాం కేంద్రం ద్వారా చుట్టుపక్కల ఉన్న తెలుగు ప్రజలకు కలిగే ప్రయోజనాలతో పాటు ప్రఖ్యాత జిప్‌మెర్ లో రాష్ట్ర ప్రభుత్వ వైద్యులకు లభించే ఆధునిక శిక్షణ మరియు సీనియర్ రెసిడెన్సీ, డిఆర్‌పి ప్రోగ్రాంల కింద రాష్ట్ర వైద్య విద్యార్థులకు జిప్‌మెర్ సర్టిఫికెట్ ద్వారా ఒనగూరే ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని జిప్మెర్‌కోరికమేరకు వివిధఅంశాలపై తగుసాయాన్ని అందించడానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. ఈ మేరకు నిర్దిష్ట ప్రతిపాదనల్ని అందజేయాలని మంత్రి సూచించారు.

# సింహగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

>> ఈ నిర్మాణం ప్రసాద్ స్కీం పరిధిలో ఉన్నదా? లేదా? అన్న అంశం కీలక పాత్ర కానుంది. ఈ నిర్మాణం అధికారికంగా చేసిందేనా ? అలా అయితే ఇందుకు సంబంధించి లిఖితపూర్వకంగా ఆదేశాలు ఏమైనా ఉన్నాయా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. అదేవిధంగా నాణ్యత అంశం కూడా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టనున్నారు. త్రిసభ్య కమిషన్ చైర్మన్ సురేష్ కుమార్ మాట్లాడుతూ సింహాచలం దేవస్థానంలో ప్రమాదం రాష్ట్ర ప్రజలను కలిసి వేసిందని అన్నారు. ఈరోజు దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులు, చందనోత్సవం కు ఏర్పాట్లు చేసిన అధికారులను, కాంట్రాక్టర్ ను విచారించామని, ప్రమాద స్థలాన్ని పరిశీలించి శాంపుల్స్‌ను సహకరించాము. నాసిరకంగా గోడ నిర్మించడం వలనే ప్రమాదం జరిగినట్టు కనిపించింది. వారం పది రోజుల వ్యవధిలోనే గోడ నిర్మాణం జరిగింది. చందనోత్సవం కోసం తాత్కాలికంగా గోడ నిర్మాణం చేసినట్లు చెబుతున్నారు. టెంపులు మాస్టర్ ప్లాన్ నిబంధనలకు అనుకూలంగా జరిగిందా లేదా అనేది నిర్ధారిస్తాం అని, కాంట్రాక్టర్‌తో పాటు అనుమతి ఇచ్చిన అధికారులు ఎవరు.. వాళ్ళ ప్రమేయం పైన విచారణ జరుగుతుందని అన్నారు. విచారణ పూర్తి చేసి మూడు రోజులలో ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందిస్తాము. వైఫల్యాలు, లోపాలు, సూచనలతో నెలరోజుల్లో సమగ్ర నివేదిక అందజేస్తామని అన్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

2-5-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 90 పేజీలు: 12 వెల: 6.50

బంగ్లా బోర్డర్ వెంబడి నిరంతర పహారా

ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు ఉక్రెయిన్-రష్యా సంతకం
10లో

# ప్రజలు గర్వపడేలా 'అమరావతి' నిర్మాణం



## కృష్ణా నదిపై నాలుగు వంతెనలు, ఇన్నర్‌రింగ్ రోడ్లు

### రాష్ట్ర సమగ్రాభివృద్ధి కూటమి సర్కార్ లక్ష్యం: సిఎం చంద్రబాబు

**విజయవాడ.మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రజలు ఇది మా రాజధాని అని గర్వంగా చెప్పుకునే రీతిలో అమరావతి నిర్మాణం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.స్వయం సంపద సృష్టితోనే అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. రాజధానితో పాటు అన్ని ప్రాంతాల సతమతుల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఉండవల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి తెలుగుదేశం ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్ స్థాయి కార్యకర్తలతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాజధానిని నిర్వీర్యం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఫలితం లభించిందన్నారు. గత ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు చెప్పామని గుర్తు చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నందున ఆర్థిక కష్టాలున్నా ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభించటంతో పాటు పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తిచేస్తామని పునరు ద్ఘాటించారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, యువత ఆకాంక్ష తీరే విధంగా రాజధాని నిర్మాణం ఉంటుందని సిఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణంద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరిన్ని చేపట్టవచ్చున్నారు. రాజధాని >>2



## జననమరణాలతో ఓటర్ల జాబితా లింకు

### ఎన్నికల సంఘం తాజా నిర్ణయం

**న్యూఢిల్లీ,మే 1 :** ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడానికి కేంద్ర ఎన్నికల సంఘం మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. ముఖ్యంగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపింది. ఇందుకోసం రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి మరణాల సమాచారాన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని వెల్లడించింది. కేంద్ర ఎన్నికల సంఘం తాజాగా జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా లింక్ చేస్తున్నట్లుప్రకటించింది. ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితాను అనుసంధానం చేయనున్నట్లు ప్రకటించింది. అయితే ఇందుకోసం జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) నుంచి మరణాల సమాచారన్ని ఎలక్ట్రానిక్ రూపంలో ఎప్పటికప్పుడు తీసుకుంటామని పేర్కొంది. దీని ద్వారా అత్యంత కచ్చితత్వంతో ఓటరు జాబితాను నవీకరించే వీలు ఉంటుందని వెల్లడించింది.

ఓటర్ల జాబితా కచ్చితత్వాన్ని మెరుగు పరచడానికి, ఓటర్ల సేవలను క్రమబద్ధీకరించడానికి భారత ఎన్నికల కమిషన్ మూడు ప్రధాన కార్యక్రమాలను ప్రారంభించింది. మార్చిలో జరిగిన ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశం తర్వాత.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నాయకత్వంలో ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్ బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమక్షంలో ఈ సంస్కరణలను ప్రకటించారు. ముఖ్యంగా పత్రికా ప్రకటన ద్వారా గురువారం రోజు ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు.

నమోదిత మరణాలకు సంబంధించి సమాచారాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ) సకాలంలో పొందే వీలు ఉంటుంది. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంత వరకు వేచి చూడకుండా.. ఆర్జీఐ నుంచి సమాచారం వచ్చిన వెంటనే బూత్ స్థాయి అధికారులు వారి గ్రామాల్లోకి వెళ్లి సమాచారాన్ని ధ్రువీకరించు కుంటారని ఎన్నికల సంఘం >>2

## వినోదరంగ హబ్‌గా భారత్

### వేవ్స్ సదస్సు ప్రారంభించిన మోడీ



**ముంబయి, మే 1:** అంతర్జాతీయ ప్రతిభ, సృజనాత్మకతల కోసం ప్రపంచ వేదిక నిర్మాణానికి వేవ్స్ పునాది వేస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. భారత్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్ర నిర్మాణం, డిజిటల్ కంటెంట్, గేమింగ్, ఫ్యాషన్, మ్యూజిక్, కాన్సర్ట్‌లకు భారతదేశం కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న వేళ ప్రపంచ ప్రతిభకు ఒక వేదికను అందించే సామర్థం వేవ్స్‌కు ఉంటుందని ప్రధాని తెలిపారు. ముంబయిలో తొలి గ్లోబల్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్మెంట్ >>2

## ప్రధాని మోడీ సభకు ఏర్పాట్లు పూర్తి

### మంత్రులు నారాయణ, పయ్యావుల, కొల్లు రవీంద్ర, నాదెండ్లలు సమీక్ష

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మోదీ అమరాతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేసారు.పటిష్టమైన వేదిక నిర్మాణం చేసారు. సభాస్థలంలో మంత్రులు,ప్రముఖులు,ప్రజలు కూర్చుని వీక్షించడానికి ప్రత్యేక ఏర్పాటు చేసారు.మంచినీరు ఇతర అంశాల్లో పూర్తి స్థాయిలోచర్యలు తీసుకున్నారు.ఏపీ సచివాలయ వెనుక ఈ సభ జరుగుతుంది.అక్కడికి చేరుకోవడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసారు.వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేసారు. అత్యవసర వైద్యసేవలు అందుబాటులో ఉంచారు. ఏర్పాట్లపై వేదిక వద్ద మంత్రుల కమిటీ సమావేశమైంది. సమావేశానికి మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర, నాదెండ్ల మనోహర్ తదితరులు హాజరయ్యారు. శుక్రవారం ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లు, భద్రత, సభకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యాలపై మంత్రులు సమీక్షించారు. సమావేశం అనంతరం మంత్రులు మాట్లాడుతూ రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరికీ వచ్చిందని అన్నారు. అమరావతి పునఃప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లు 95 శాతం పూర్తయ్యాయని అంతే కాకుండా సభ కోసం ఏర్పాట్లు కూడా అన్ని బాగా జరిగాయని తెలిపారు. జిల్లాల నుంచి వచ్చేవారికి ఇబ్బందిలేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

**రైతుల త్యాగం మరువలేనిది:**

జగన్ మూడు రాజధానుల పేరుతో పెట్టిన హింస అందరూ చూసామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంత్రులు, అధికారులు అందరూ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. శుక్రవారం మధాహ్నం 3.20 గంట లకు ప్రధాని వస్తారని తెలిపారు. 29 గ్రామాల ప్రజలను, రైతులను స్వయంగా సీఎం ఆహ్వానించారని అమరావతి నిర్మాణంలో రైతుల త్యాగం మరువలేనిదని కొనియాడారు. సభా ప్రాంగణం రెడీ అయ్యిందని పార్కింగ్‌కు సంబం ధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.

## యానాం 'జిప్‌మెర్'కు ప్రభుత్వ సాయం

### వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**విజయవాడ,మే1,ప్రభాతవార్త్రనిధి:** యానాంలోని జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ వైద్య కేంద్రం సేవల్ని అందించడానికి అవసరమైన సహకారాన్ని సమకూర్చటానికి రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అంగీకరించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరి (పాండిచ్చేరి)లో భాగమైన యానాంలో ప్రఖ్యాత జిప్‌మెర్ (జవహర్ లాల్ నెహ్రూ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్) నిర్మించిన 100 పడకల సూపర్ స్పెషాలిటీ సెంటర్ ద్వారా ప్రజలకు సేవలందించడానికి రాష్ట్ర ప్రభుత్వ సాయాన్ని కోరింది.

ఈ విషయంపై యానాం మాజీ శాసన సభ్యుడు, పుదుచ్చేరి మాజీ ఆరోగ్య శాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు, పుదుచ్చేరి లోని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ వి.యస్.నేగి ఉన్నతాధికారులు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎ.సిరి, డిఎంఇ డాక్టర్ నరసింహం ఇతర ఉన్నతాధికారులతో సచివాలయంలో చర్చించారు.యానాంలో జిప్‌మెర్ సెంటర్ నిర్మాణం పూర్తయిందని, వివిధ మల్టీ స్పెషాలిటీ విభాగాల్లో సేవలందించడానికి అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని కృష్ణారావు కోరారు. యానాం జనాభా 80 వేలు మాత్రమే అయినప్పటికీ ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ జిల్లాల నుంచి భారీ స్థాయిలో పలు అవసరాల కోసం ప్రతి రోజూ యానాంకు వస్తారని, జిప్ మెర్ కేంద్రం సేవలు తెలుగు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయని, కనుక తగు సాయాన్ని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రూ.91 కోట్ల ఖర్చుతో యానాంలో నెలకొల్పిన జిప్‌మెర్ సూపర్ స్పెషాలిటీ కేంద్రం అందించనున్న సేవలు, తద్వారా రాష్ట్ర ప్రజలకు ఒనగూరే మేలు, ఈ కేంద్రాన్ని నడపటానికి అవసర మైన డాక్టర్లు, నర్సులు, పారా టెక్నికల్ సిబ్బంది వివరాల్ని డైరెక్టర్ నేగి మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరించారు.


ఈ కేంద్రం ద్వారా అందించే సేవల్ని పొందే వారిలో 75 శాతం మంది చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వస్తారు కనుక ఈ కేంద్రాన్ని నడపడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రసూతి సేవలు, పిల్లల వైద్యం, మత్తు వైద్యం, శస్త్ర చికిత్స వంటి వివిధ సూపర్‌స్పెషాలిటీ విభాగాల్లో నిపుణులైన డాక్టర్లను, నర్సులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డెప్యుటేషన్ పై నియమించాలని జిప్‌మెర్ డైరెక్టర్ డాక్టర్ నేగి కోరారు. అవసరాల మేరకు సీనియర్ రెసిడెంట్ డాక్టర్లను, డిస్ట్రిక్ట్ రెసిడెన్సీ ప్రోగ్రాం (డిఆర్‌పి)కింద పీజీవిద్యార్థుల్ని యానాం కేంద్రంలో పోస్ట్ చేయాలని కూడా కోరారు. వారికి తగు వసతి సదుపాయాల్ని కల్పించడంతో పాటు, డెప్యుటేషన్ అలవెన్స్‌తో కూడిన జీత >>2

## సింహగిరిపై కమిటీ దర్యాప్తు షురూ

**సింహాచలం, మే 1, ప్రభాతవార్త :** శ్రీవరహాలక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో చందనోత్సవం సందర్భంగా జరిగిన దుర్ఘటనపై గురువారం దర్యాప్తు మొదలైంది. ప్రభుత్వ నియమించిన ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీ గురువారం సింహగిరి వచ్చి దర్యాప్తు ప్రారంభించారు. 72 గంటల్లో నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆనంద నిలయంలో విచారణ కొనసాగుతుంది. దేవాదాయశాఖ కమిషనర్, రామచంద్ర మోహన్, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, జాయింట్ కలెక్టర్, పలువురు అధికారులు సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణం జరిగిన తీరు అక్కడున్న శిథిలాలను పరిశీలించారు. అనంతరం విచారణ మొదలుపెట్టారు కేంద్ర ప్రభుత్వ ప్రసాద పథకంలో భాగంగా నిర్మాణ బాధ్యత తీసుకున్న పర్యాటక శాఖ ఇంజనీరింగ్ అధికారులు సింహాచలం దేవస్థానంఇంజనీరింగ్ అధికారులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. >>2


## భానుడి భగభగలు

### రాష్ట్రంలో పెరిగిన ఉష్ణోగ్రతలు



**విజయవాడ, మే1,ప్రభాత వార్తప్రతినిధి:** రాష్ట్రంలో గురువారం గరిష్ట ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నాయి. ఉత్తరాంధ్ర, రాయలసీమ, ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడతో సహా పలు పట్టణాలో సగటు ఉష్ణోగ్రతలు 24 డిగ్రీలు ఉన్నాయి,అక్కడ్కడ చిన్నపాటి వానలు పడ్డాయి.దాదాపు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో ఉక్కపోత కొనసాగుతుంది.వడగాలు అధికంగా ఉన్నాయి. వడగాల్పులకు ఎన్టీఆర్ జిల్లాలో ఇద్దరు మృతి చెందారు.ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలు మినహా రాష్ట్ర వ్యాప్తంగా మే నెలలో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణశాఖ తెలిపింది. వర్షాలు కూడా సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని అంచనా వేస్తోంది. ఉత్తర కోస్తా మీదుగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తాంధ్రలో ఆకాశం మేఘావృతమై, అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని ఐఎండీ తెలిపింది. శుక్రవారంలో కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. బుధవారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 42.7 ఉష్ణోగ్రత నమోదైంది. అనకాపల్లి, ప్రకాశం, నంద్యాల, కాకినాడ, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. ద్రోణి, ఉపరితల ఆవర్తనాల ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల్లో ఈ వారంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. భూమధ్య రేఖకు సమీపంలో పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉన్నాయి. రాబోయే నెల రోజుల్లో ఎల్‌నినో తటస్థంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. మే నెల మొదటి వారంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తేలికపాటి వానలకు అవకాశముందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో రాయలసీమలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేసింది. శని, ఆదివారాల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ కూర్మనాథ్ తెలిపారు. శుక్రవారం అంటే రేపు పార్వతీపురం మన్యంలో 8 మండలాలు, విజయనగరంలో 5, శ్రీకాకుళంలో 4 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 21 మండలాల్లో వడగాలులు వీయొచ్చన్నారు. గురువారం నంద్యాల జిల్లా దొర్నిపాడులో 43.8, పెద్దదోర్నాల (ప్రకాశం)లో 43.7, అట్లూరు (వైఎస్సార్)లో 43.6 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## రూ. 100 కోట్లు దాటిన వెంకన్న హుండీ ఆదాయం



**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నూతన ఏడాదిలో వరుసగా నాల్గవనెల ఏప్రిల్ లోనూ హుండీ ఆదాయం వందకోట్ల రూపాయలు పైగానే చేకూరింది. గత ఏప్రిల్‌నెలలో భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా 107.56కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. భక్తుల సంఖ్య తగ్గినా కానుకల రూపంలో ఆదాయం మాత్రం తగ్గలేదు. దేశవిదేశాల్లోని భక్తులు తమ ఇష్టదైవం శ్రీవేంకటేశ్వం స్వామి దర్శనానికి తిరుమలకు భారీగా తరలివస్తున్నారు. పైగా రానున్న మూడు నెలలు వేసవి సెలవుల నేపథ్యంలో మరింతగా భక్తుల రద్దీ పెరిగే అవకాశంఉంది. తమ మొక్కు బడుల్లో భాగంగా భక్తులు కానుకల రూపంలో హుండీకి నగదు, నగలు సమర్పించుకోవడం జరుగుతుంది. దీనికి నిదర్శనంగా ఏప్రిల్ నెలకు సంబంధించి హుండీ ఆదాయం గమనిస్తే ఏప్రిల్ 1న 5.09కోట్లు రూపాయలు, 21వతేదీ హుండీకి 4.79కోట్లు రూపాయలు, 29న 4.35 కోట్లు, 3వతేదీ 4.51కోట్లు రూపాయలు, 7వతేదీ 4.16కోట్లు రూపాయలు, ఏప్రిల్ 8న 3.93కోట్లు, 14న 3.58కోట్లు వరకు ఆదాయం లభించింది.

ఇక నెలలో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయలవరకు ఆదాయం చేకూరింది. సరాసరి 30 రోజులకు సంబంధించి 107. >>2

## రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిపోయిన మీ సేవలు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా మీ సేవ సేవలు నిలిచి పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కుల ధ్రువీకరణ పత్రం మొదలుకొని స్కాలర్ షిప్ వరకు ఇలా ప్రతి అవసరానికి దరఖాస్తు చేసుకోవాలంటే మీ సేవ కేంద్రానికి వెళ్లక తప్పదు. మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తరువాతే సంబంధిత కార్యాలయాల నుంచి ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతాయి. ఈ సర్టిఫికెట్లు కూడా మీ సేవ కార్యాలయాల నుంచే తీసుకోవాల్సి ఉంటుంది. ఈప్రక్రియ ప్రస్తుతం నిలిచి పోయింది. ధ్రువీకరణ పత్రాలకోసం ప్రజలు చెప్పు >>2



## లిక్కర్ స్కాం కేసు

### సిఐడి కస్టడీకి రాజ్ కసిరెడ్డి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డికి బిగ్ షాక్ తగిలింది. రాజ్ కసిరెడ్డిని సిఐడి కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం నుంచి ఏడు రోజుల పాటు విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఆరుగంటల వరకు రాజ్ కసిరెడ్డి విచారణకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. ఈ విచారణ ద్వారా రాజ్ కసిరెడ్డి వెనుక ఉన్న సూత్రధారుల వివరాలను రాబట్టాలని సిఐడి అధికారులు చూస్తున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డిని ఇటీవలే పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి కసిరెడ్డికి అనేక మార్లు సిఐడి అధికారులు నోటీసులు జారీ చేశారు. విచారణకు హాజరుకాకుండా >>2

## ఎపిపిఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్సీ) గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలకు చేయవలసిన ఏర్పాట్లపై గురువారం డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం నగరంలోని కలెక్టరేట్ ఆయన చాంబర్లో కళాశాలల ప్రిన్సిపాల్స్, ఎపిపిఎస్సీ అధికారులు, లైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ లైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్వో యం. లక్ష్మీ నరసింహం మాట్లాడుతూ ఎపిపిఎస్సీ మెయిన్స్ పరీక్షలకు నగరంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. కేఎస్ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల, పడమటలంక, బెంజ్ సర్కిల్. బిఎస్ఆర్కే మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, బిఎస్ఆర్‌కే కాంప్లెక్స్,జమ్మి చెట్టు సెంటర్ మొగల్రాజపురం.గాంధీజీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ పార్క్ రోడ్ ఎదురుగా వన్ టౌన్. సివిఆర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, గవర్నర్ పేట,బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల, రెడ్ సర్కిల్.కెవిఆర్ జూనియర్ కళాశాల, మసీద్ స్ట్రీట్, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్ భవానిపురంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈపరీక్షలకు 1801 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. పరీ >>2


ఏ పని అయినా తరచూ చేస్తుంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.

-ఎడ్వర్డ్స్

# ప్రజారోగ్యానికి పొగబెడుతున్నదెవరు?


జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను సంపూర్ణ ఆరోగ్యవంతులను చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్రప్రభుత్వం కానీ,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. కానీ ఇప్పటికీ అందరికి సంపూర్ణ ఆరోగ్యం సంగతి దేవుడెరుగు. కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారని చెప్పొచ్చు. మొన్న కరోనా సమయంలో మన వైద్యరంగం ఎంతటి దారుణ పరిస్థితుల్లో ఉందో బయటపడింది. కనీసం మనిషి బతకడానికి అవసరమైన ప్రాణవాయువు అందించలేకపోవడంతో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇప్పటికీ ఆ పరిస్థితి నుంచి మన బయటపడినట్టు కన్పించడం లేదు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులు కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడుల పరంపర కొనసాగిస్తున్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో అధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అనే తేడా లేకుండా బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు, చికిత్సలు అధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. క్షయ, మలేరియా లాంటి వ్యాధులతోపాటు గుండెజబ్బులు, క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధులు కూడా పెరిగిపోతున్నాయి. వాస్తవంగా మలేరియాను రూపుమాపుతామని ఏనాడో ప్రకటించారు. కానీ నేటికీ దాని నుంచి విముక్తి కలగలేదు. అతి ప్రధానమైన ప్రజారోగ్య సమస్యల్లో మలేరియా ఒకటిగా చెప్పొచ్చు. 1947లో దాదాపు ఏడున్నర కోట్ల మంది దీని బారిన పడగా వారిలో ఎనిమిది లక్షలమంది మరణించారు. వైద్యనిపుణులు చేసిన కృషి కారణంగా రెండువేల నాటికి సగానికి పైగా తగ్గించగలిగారు. గత యేడాది దేశవ్యాప్తంగా రెండు లక్షల ఇరవైఏడువేల మంది ఈవ్యాధిబారిన పడితే ఎనభై మూడు మంది మరణించారు. పట్టణ ప్రాంతాల్లో కొంత మేరకు దీనిని నియంత్రించగలిగినా ఏజెన్సీ ప్రాంతాల్లో పెద్దఎత్తున ఈవ్యాధి ప్రాణాలను కబళిస్తున్నది. మైదాన లో వ్యాపించే పాల్సీఫారం మలేరియా మృతుల్లో దెబ్బైశాతం గిరిజనులవే ఉన్నారు. కొండప్రాంతాల్లో అడవుల్లో తేమ,వాతావరణం దోమల వ్యాప్తికి కారణమవుతున్నది. మలేరియానే కాదు, దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. స్వైన్‌ఫ్లూ,ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విజృంభిస్తున్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధకశక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు, ఆయుర్వేదం,హోమియో తదితర వైద్యవిభాగాల డాక్టర్లు, వైద్యనిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెబుతున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధకశక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు?తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్క రోజుల్లో, వారంలోనో, నెల రోజుల్లో పెరిగేది కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన పౌష్టికాహారాన్ని అందించాలి. ఏమేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడ నుండి వస్తుంది? మరొకవైపు కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటు వేస్తున్నది? కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. ప్రధానంగా వాయు, నీటికాలుష్యాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారతదేశంలో రాజధాని ఢిల్లీతోపాటు దాదాపు వంద నగరాలకుపైగా వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నాయి. మరొకవైపు వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది.ఇంకొకవైపు ధూమపానంకూడా ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నట్లు చెబుతున్నారు. భారత్‌లో ఇరవైకోట్ల మంది దీనిపైనా పొగాకును అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. సిగరెట్టు, బీడీలు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా ఈబీడీలకు అలవాటుపడుతున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకు పైగా విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి.మద్యపానం కూడా ప్రజారోగ్యానికి హాని కలిగిస్తున్న విషయం తెలియందికాదు. ఇవే కాదు కల్తీ కూడా ప్రజారోగ్యాన్ని కాటేస్తున్నది. ఇలాంటి ఎన్నో ప్రజల ఆరోగ్యాన్ని కారణాలవుతున్నాయి. వీటిని కట్టడి చేయకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజారోగ్యాన్ని కాపాడడం సాధ్యమయ్యే పనికాదు.

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

ఉపన్యాసకుడైనా, రచయిత అయినా తన భావాల్ని సంక్షిప్తీకరించడం నేర్చుకోగలిగేంతవరకూ విజయం సాధించలేడు.



ఎమర్సన్

# ప్రజావాక్కు



## ఎస్జీటీ టీచర్లను కేటాయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని స్కూళ్లలో రీస్ట్రక్చర్‌లో భాగంగా విద్యార్థి,ఉపాధ్యాయుల నిష్పత్తిలో ఫౌండేషన్ పాఠశాలలకు బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు తీవ్ర అన్యాయం జరిగింది. ఫౌండేషన్ స్కూల్‌లకు 30లోపు విద్యార్థులకు ఒక ఎస్జీటీ టీచర్, బేసిక్ ప్రైమరీ స్కూళ్లకు 20 లోపు విద్యార్థులకు ఒక ఎస్జిటి టీచర్ కేటాయిస్తుండగా హైస్కూల్లోని బేసిక్ ప్రైమరీస్కూళ్లలో మాత్రమే10మంది విద్యార్థులకు ఇద్దరు ఎస్జీటీలను, 11నుంచి 30 మంది విద్యార్థులకు ముగ్గురు ఎస్జీటీ కేటాయించడం ఎంతవరకు సమంజసం. వివిధ రకాల ప్రైమరీ స్కూళ్లకు ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తిలో వ్యత్యాసాలు ఉండటం సరికాదు. దీనివల్ల బేసిక్ ప్రైమరీ స్కూళ్లలో, ఫౌండేషన్ స్కూల్‌లలో అధిక శాతం స్కూళ్లు ఏకోపాధ్యాయపాఠశాలలుగా మారుతాయి.ఆయా స్కూళ్లలో మెరుగైన గుణాత్మక విద్య అందుబాటులో ఉండదు. ఆ ఆలోచనను వెనక్కుతీసుకుని మిగులుటీచర్లను స్కూళ్లకు కేటాయించాలి. ప్రతిబేసిక్ ప్రైమరీస్కూలు, ఫౌండేషన్ స్కూల్స్‌లోరెండోటీచరుగాఎస్జీటీటీచరును కేటాయించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్

## యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూమిని యూనివర్సిటీకే అప్పగించాలని కోరుతూ విద్యావ్యవస్థ బలోపేతంలో భాగంగా యూనివర్సిటీ భూములు యూనివర్సిటీ అభివృద్ధికే ఉపయోగించాలని తెలుపుతూభవిష్యత్తు తరాలకు సంపూర్ణ విద్యనుఅందించాలి అంటే యూనివర్సిటీలలో ఉన్న భూములను ఉద్యమ వనములు, క్రీడా మైదానాలకు గాను ల్యాబ్ లకు, నూతన కోర్సులు ప్రవేశపెట్టి భవన నిర్మాణాలు చెప్పట్టి ఉన్నత నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు అందే విధంగా చూడాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## నవ్వుతూ బతకాలి

పరిశోధకుల లాఫర్ స్టడీ ప్రకారం రక్తప్రసరణ బాగుండాల్నా, గుండె సమస్యల బారిన పడినా, మందుల కన్నా నవ్వటమే మేలు అని తేల్చి చెప్పారు. కాబట్టి నవ్వుకు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలి. నవ్వించే పుస్తకాలు చదవాలి. నవ్వించే సినిమాలు చూడాలి. అందరూ నవ్వుతూ బతకాలి. అందరిని నవ్విస్తూ ఉండాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పథకాలతో ప్రయోజనాలు

ఇటీవల తెలంగాణ ప్రభుత్వము తెస్తున్న రెండు పథకాలలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇది భూమిలేని నిరుపేదల పాలిట వరం. ఎందుకంటే రాజ్యాంగంలో ప్రస్తావించిన అధికరణ 41 ద్వారా పౌరులపనికి హక్కునుకల్పిస్తూ మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం ద్వారా పౌరులను కనీస సమయం పనిలో కచ్చితంగా భాగస్వాములను చేస్తూ మీవెంట మేమున్నాం అనే భరోసాను కల్పిస్తుంది. మరొకవైపు వడ్డీలేని రుణాలను మహిళలకు పెద్ద మొత్తంలో అందిస్తూ మహిళలలో నాయకత్వ బాధ్యతను సమిష్టితనాన్ని పెంచుతూ మహిళలను ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములను చేస్తూ బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఇలాగే ఈ పథకాలు కొనసాగాలి.

-భారత అవినాష్, జనగామ

## తల్లిదండ్రులను గౌరవించండి

తమ జీవితాంతం పిల్లలకోసం బతికిన తల్లిదండ్రులను చివరకు వృద్ధాశ్రమంలో,రోడ్లపైనావదిలేస్తున్నారు కొందరు.తల్లిగా ప్రేమను పంచిన అమ్మ, కష్టపడి సంపాదించి చదువు చెప్పించి బిడ్డల ఉన్నతికి కారణమైన తండ్రి,రోడ్డుపై , వృద్ధాశ్రమంలో జీవిత చరమాంకంలో ఒంటరిగా,అనాథలా కాలం గడపాల్సి వస్తుంది. అదెంత బాధాకరం అనే విషయాన్ని పిల్లలు తెలుసుకోవాలి. రేపు తమ బిడ్డలు కూడా అలాగే చేస్తే అని ఒక్కసారి ఊహించుకుంటే ఇంకెప్పుడు అలాంటి తప్పు చెయ్యరు. పిల్లలు వృద్ధ తల్లిదండ్రులకు అండగాఉంటే, సమాజం మరింత సంతోషకరంగా మారుతుంది. కాబట్టి తల్లిదండ్రులను గౌరవించండి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## పోస్టులను భర్తీ చేయాలి

తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీబీసీ మైనారిటీ గురుకులాలలో ఉపాధ్యాయులు మరియు లెక్చరర్స్ సాంక్షన్ పోస్టులు ఉండి ఆయా సబ్జెక్టులకు సంబంధించిన కోర్సులను కూడా ఆయా విద్యా సంస్థలలో 2025-2026 వచ్చే విద్యాసంవత్సరం 12 జూన్ 2025 నాటికి ఆయా సబ్జెక్టులను విద్యా సంస్థలలో ప్రారంభించాలి. సంబంధిత అధికారుల చేత ఆదేశాలు జారి చేసి ఎక్కడ సాంక్షన్ అయిన పోస్టులను అక్కడనే సంబంధిత కోర్సులను కూడా ప్రవేశపెట్టాలి. పేద విద్యార్థులు గ్రామీణ విద్యార్థులు చదువుకు దూరం కాకుండా విద్యార్థుల విద్య అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# పార్ట్‌టైం అధ్యాపకులు వెట్టిచాకిరి కూలీలేనా!

***1976లో భారత ప్రభుత్వం అమానవీయ వెట్టిచాకిరి నిర్మూలన కోసం చట్టం చేసినా అత్యున్నత విద్యాసంస్థ అయిన విశ్వవిద్యాలయాలలో వెట్టి చాకిరి ఆనవాళ్లు కనిపించటం ప్రజా ప్రభుత్వానికి మాయనిమచ్చగా మిగిలిపోతుంది. కాబట్టి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్ స్కేల్‌తో ఉద్యోగ భద్రతను కల్పిస్తూ సుదీర్ఘ బోధనా అనుభవం, విషయ నిపుణత కలిగి ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి అధ్యాపక నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి. విశ్వవిద్యాలయాలలో అత్యంత వివక్షతకి అన్యాయానికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పట్ల డిమాండ్ల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిద్దాం.***



డాక్టర్ తిరునహరి శేషు

విద్యా నిలయాలుగా విరాజిల్లిన విశ్వవిద్యాలయాలు పాలకుల పట్టింపు లేని వైఖరితో నేడు సమస్యలకు నిలయాలుగా మారి తమ ప్రతిష్టను కోల్పోతున్నాయి. అనేక సామాజిక సమస్యలకు చర్చా వేదికలుగా, నూతన ఆవిష్కరణలకు పరిశోధనలకి ప్రయోగశాలలుగా,ప్రభుత్వ విధాన నిర్ణయాలలో భాగస్వాములుగా తమ ప్రత్యేకతను నిలబెట్టుకున్న విశ్వవిద్యాలయాలు నేడు అనేక సమస్యలతో పూర్వవైభవాన్ని కోల్పోతున్నాయి.తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో అధ్యాపక నియామకాలు ఒకటి. విశ్వవిద్యాలయాల పరిపుష్టికి కొత్తగా నియామకాలు ఎలా చేపట్టాలి అనేది ఒక సమస్య అయితే, ఇప్పటికే దశాబ్దానికి పైగా విశ్వవిద్యాలయాలలో కాంట్రాక్ట్, పార్ట్ టైం ప్రాతిపదికన పనిచేస్తున్న వందలాదిమంది అధ్యాపకులను ఏమి చేయాలనేది ప్రభుత్వం ముందున్న ఒక సంక్లిష్ట సమస్య.విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్.21 ద్వారా మార్గదర్శకాలు విడుదల చేసిన నేపథ్యంలో మా ఉద్యోగ భద్రతకి ఎలాంటి హామీ ఇవ్వకుండా, మా సమస్యలకు పరిష్కారం చూపించకుండా జీవోని ఎలా విడుదల చేస్తారని కాంట్రాక్ట్, పార్ట్ టైం అధ్యాపకులుజీవోకి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన బాటపట్టారు. విశ్వవిద్యాలయాలలో బోధన కోసం రెగ్యులర్, కాంట్రాక్ట్ పార్ట్ టైం ప్రాతిపదికన అధ్యాపక నియామకాలు చేపడతారు. ముగ్గురుకి ఒకే పని భారం కానీ వేతనాల చెల్లింపులో మాత్రం భారీ వ్యత్యాసం ఉంటుంది. ఉన్నత విద్యార్హతలు, అత్యున్నత డిగ్రీలు, జాతీయ, రాష్ట్ర స్థాయి అర్హత పరీక్షలలో ఉత్తీర్ణులై అన్నిఅర్హతలు ఉన్నవారిని రోస్టర్ పాయింట్‌తో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ పర్యవేక్షణలో వైస్ ఛాన్సలర్ నామినీ చేత ఇంటర్వ్యూలను నిర్వహించి యుజిసి మార్గదర్శకాలతో పార్ట్‌టైం అధ్యాపకులను నియమించుకొని బోధనతో పాటు పరీక్షల,ల్యాబ్‌లనిర్వహణ, మూల్యాంకనం లాంటి అన్ని రకాలైన సేవలకి వారిని ఉపయోగించుకుంటూ సంవత్సరంలో ఆరు నెలలకు మాత్రమే వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరీ చేసే ఒక బాండెడ్ లేబర్‌గా పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు మారినా అటు విశ్వవిద్యాలయ అధికారులు కానీ ఇటు ప్రభుత్వంకానీ పట్టించుకోవడం లేదు. తెలంగాణరాష్ట్ర ఏర్పాటుకు ముందు విశ్వ విద్యాలయాలలో ఫుల్‌వర్క్ లోడ్‌తో పనిచేసే పార్ట్ టైం అధ్యాపకులను ఆటోమేటిక్‌గా కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్ గ్రేడ్ చేయటం వలన కొంత ఉద్యోగ భద్రతతో పాటు ప్రతినెలా ఒక నిర్దిష్ట పరిమాణంలో వేతనం లభించేది కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత నాటి టిఆర్ఎస్ ప్రభుత్వం 2014లో విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి కొత్త నియామకాలు చేపట్టరాదని ఒక సర్క్యులర్ విడుదలచేసింది. ప్రభుత్వం విడుదల చేసిన ఆ సర్క్యులర్‌ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వఅధికారులు, విశ్వవిద్యాలయ అధికారులు పార్ట్‌టైం అధ్యాపకులకి న్యాయంగా రావలసిన కాంట్రాక్ట్ అప్ గ్రేడేషన్‌ని నిలిపివేయడం వలన విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకులకి మరింత అన్యాయం జరిగింది. అతి తక్కువ వేతనాలతో విశ్వవిద్యాలయాలలో గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న పార్ట్ టైమ్ అధ్యాపకులు నాలుగు పదుల వయసు దాటిన వారే, చేస్తున్న ఉద్యోగంతో వస్తున్న వేతనంతో కుటుంబాలను పోషించలేక పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వలేక పోతున్నామనే ఆందోళన భవిష్యత్తుపై బెంగతో వస్తున్న కన్నీళ్లను కనురెప్పల మాటునే అదిమి తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూ వేలాదిమంది విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యాబోధన అందిస్తున్నారు. భద్రత లేని ఉద్యోగం, సంవత్సరంలో 6 నెలలు అది కూడా నెలనెలా రాని చాలీచాలని జీతం వచ్చినా తీరని అవసరాలతో పార్ట్‌టైం అధ్యాపకుల జీవితాలను కదిలిస్తే కన్నీటి గాథలే కనిపిస్తున్నాయి. ఒక పార్ట్ టైం అధ్యాపకుడి పసిబిడ్డ అనారోగ్యం పాలైతే లక్షల రూపాయలు పెట్టి బిడ్డను బ్రతికించుకోలేక అతను పడిన బాధ వర్ణనాతీతం. మరొక పార్ట్‌టైం అధ్యాపకురాలు భర్త చనిపోతే వస్తున్న జీతంతో తన బిడ్డలను పోషించలేక పని చేస్తున్న విద్యాసంస్థకే ఫినాయిల్ అమ్ముతూ బ్రతుకునీడుస్తున్న ఉదంతం, కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒక పేద పార్ట్ టైం అధ్యాపకుడు విధులు నిర్వహించి ఇంటికి వచ్చి మరణిస్తే విశ్వవిద్యాలయం కానీ ప్రభుత్వం కానీ ఎలాంటి సహాయం ఆ కుటుంబానికి చేయకపోవటం చూస్తుంటే పార్ట్‌టైం అధ్యాపకుల జీవితాలు వ్యవస్థ మిగిల్చిన ఒక విషాదంగానే కనిపిస్తున్నాయి. పనిచేయటానికి (విద్యాబోధన) పనికివస్తున్న మేము అవకాశాలకు పనికిరామా అనే ఆవేదన పార్ట్ టైం అధ్యాపకుల మనసుని కలిచివేస్తుంది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో అధ్యాపక నియామకాల కోసం విడుదల చేసిన జీవో నెంబర్. 21 మార్గదర్శకాలలో పార్ట్‌టైం అధ్యాపకుల సర్వీసెస్ కూడా పరిగణలోకి తీసుకోకపోవడం పార్ట్ టైం అధ్యాపకులను మరింత ఆవేదనకి,ఆందోళనకి గురిచేస్తుంది. విశ్వవిద్యాలయాలలో వివక్షతకి అత్యంత శ్రమ దోపిడికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల పట్ల విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఉదాసీన వైఖరి భారత రాజ్యాంగ స్ఫూర్తికి, సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తుంది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హార్వర్డ్ విశ్వవిద్యాలయ స్వయం ప్రతిపత్తిని తన చేతులలోకి తీసుకోవాలని ప్రయత్నించినప్పుడు హార్వర్డ్ విశ్వవిద్యాలయ అధ్యక్షులు అలెన్‌గార్బర్ వ్యవహరించిన స్ఫూర్తితో తమ స్వయం ప్రతిపత్తి కలిగిన అధికారాలతో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌లు పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించే చొరవ తీసుకోవాలి. విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయటమంటే ఉద్యోగాల భర్తీ మాత్రమే కాదు విద్యాబోధన చేస్తున్నఅధ్యాపకులకి జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దటం కూడా అని ప్రభుత్వాలు గుర్తించకపోవడం శోచనీయం. రెగ్యులర్ అధ్యాపకుల రిటైర్మెంట్ వయోపరిమితిని 60నుండి 65 సంవత్సరాలకు పెంచిన ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో శ్రమ దోపిడీకి గురవుతున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యల పట్ల స్పందించకపోవడం ప్రజాపాలన అనిపించుకుంటుందా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన నష్టపోయిన పార్ట్‌టైం అధ్యాపకులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే. 1976లో భారత ప్రభుత్వం ఆమానవీయ వెట్టిచాకిరి నిర్మూలన కోసం చట్టం చేసినా అత్యున్నత విద్యాసంస్థ అయిన విశ్వవిద్యాలయాలలో వెట్టి చాకిరి ఆనవాళ్లు కనిపించటం ప్రజా ప్రభుత్వానికి మాయని మచ్చగా మిగిలిపోతుంది. కాబట్టి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలి. రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో ప్రస్తుతం పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకి మినిమం టైమ్ స్కేల్‌తో ఉద్యోగ భద్రతను కల్పిస్తూ సుదీర్ఘ బోధనా అనుభవం, విషయ నిపుణత కలిగి ఉన్న పార్ట్ టైం అధ్యాపకులకి అధ్యాపక నియామకాలలో ప్రథమ ప్రాధాన్యత కల్పించాలి. విశ్వవిద్యాలయాలలో అత్యంత వివక్షతకి అన్యాయానికి గురవుతున్న పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యల పట్ల డిమాండ్ల పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆశిద్దాం. •



# అడవితల్లి బాటతో ఆదివాసీల డోలీ మోతలకు ముగింపు

ఎస్.సీతారామయ్య

కష్టుబాట్లతో జీవనం, విలక్షణమైన ఆహారం, గొప్ప ఐక్యత, అడవితల్లి ఒడిలో నిత్యం ఒదిగిసాగే పయనం. ఇలా ప్రత్యేక జీవనశైలి ఆది వాసీల సొంతం, వాళ్లే దేశానికి మూలవాసులు పచ్చని ప్రకృతి ఒడిలోఅడవి తల్లినే నమ్ముకొని, తరతరాలుగా జీవనం సాగిస్తున్న అడవి బిడ్డలే ఆదివాసీలు, ప్రపంచ వ్యాప్తంగా 90దేశాల్లో 37కోట్ల మంది ఆదివాసీలు నివసిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయి. మన దేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 8.6 శాతం ఆదివాసీలు న్నారు. ఆంధ్రప్రదేశ్లో అటు శ్రీకాకుళం నుంచి ఇటు చిత్తూరు వరకూ విస్తరించిన తూర్పు కనుమల్లోనూ, వాటి సాణువుల్లోనూ ఆదివాసీలు జీవిస్తున్నారు. అల్లూరిసీతారామ రాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో వీరి సంఖ్య ఎక్కువ. గత జనాభా లెక్కల ప్రకారం వీరు 27.39 లక్షలుగా ఉన్నారు. పాలకుల తీరుతో ఆదివాసీలు నేటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారు. చాలా గ్రామాలకు నేటికీ సరైన రోడ్డు సదుపాయం లేదు. వైద్య సదుపాయాలు మృగ్యం. ఏదైనా రోగమొస్తే డోలీ మోతలే దిక్కవుతున్నాయి. మార్గం మధ్య లోనే తనువు చాలిస్తున్న ఘటనలు కోకొల్లలు. చిన్నారులు చదువుకునేందుకు కిలోమీటర్ల దూరం పొలాల గట్లపైనా, కొండకోనల వెంబడి నడిచి వెళ్లాల్సిన దుస్థితి. ఇటువంటి దుస్థితి నుంచి అదివాసిలను భవ్య ప్రపంచం వైపు నడిపించడానికి ఆదాయం, రాజకీయ ప్రయోజనాలు వంటివి ఆశించకుండా గిరిజన బిడ్డలకు మేలుచేయాలనే లక్ష్యంతోనే కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది వారి బాధలు తీర్చడానికి పెట్టిన గొప్ప కార్యక్రమం 'అడవితల్లి బాట'. ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం క్రింద 206 రహదారులు, 612.72 కిలోమీటర్ల మేరరోడ్లు, 239అనుసంధాన గ్రామాలు, రూ.555.61కోట్ల నిధులు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం 343 రోడ్లు,367 అనుసంధాన గ్రామాలు, 471.63 కిలోమీటర్ల రోడ్లు, రూ.399.66 కోట్ల నిధులు.రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ నిధులు 9 రోడ్లు, 19 అనుసంధాన పంచాయతీలు, 48.85 కిలోమీటర్లమేర రోడ్లు, రూ.49.73 కోట్ల నిధులను సమకూర్చుకుని ఈ కార్యక్రమం ద్వారా ఆదివాసి గ్రామాల్లో ఎన్నాడు లేనివిధంగా అభివృద్ధిని పరుగులు పెట్టించాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఉంది. అడవితల్లి బాట కార్యక్రమం గిరిజన గ్రామాల రూపురేఖలు మార్చే వరకు నిరంతరం కొనసాగించే విధంగా కార్యాచరణ చేయడం చూస్తే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధి కనిపిస్తుంది. గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన రోడ్లు ఉండాలి. గిరిజన గ్రామాలు మారుమూల ప్రాంతాల్లో తక్కువ మంది జనాభాతో ఉంటాయి. వాటిని అనుసంధించాలనే గొప్ప సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్‌మన్ కార్యక్రమం తీసుకు వచ్చింది. 500 జనాభాలోపు ఉన్న గ్రామాలకు కూడా అనుసంధాన రహదారులు వేయాలంటే ప్రధాన మంత్రి జన్‌మన్ ఎంతగానో ఉపయోగపడుతున్నది. ప్రభుత్వంలో నిధులు లేని సమయంలో కూడా గత ప్రభుత్వం ఉన్న నిధులను అడ్డగోలుగా వాడేశారు. లెక్కా పత్రం లేకుండా నిధులను పక్కదోవ పట్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చూస్తే నిధులు లేకపోయినా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనుల గ్రామాల అభి వృద్ధికి రోడ్లు వేయాడానికి రూ.49 కోట్లు కేటాయించడం చూస్తే అతనికి గిరిజన గ్రామాలంటే ఎంత అభిమానమో అర్థం అవుతున్నది. అడివితల్లికి ఏదో చేయాలన్న ఆలోచన నుంచి పుట్టిన కార్యక్రమమే అడవితల్లి బాట కార్యక్రమం. గిరిజన ప్రాంతం ఒక అద్భుతం. టూరిజం పూర్తి స్థాయిలో ఇక్కడ అభివృద్ధి చెందితే, దేశం మొత్తం గిరిజన ప్రాంతాల వైపుచూస్తాయి. ప్రభుత్వలెక్కల ప్రకారం నేడు మన రాష్ట్రం లో 2,605 గిరిజన ఆవాసాలు ఉంటే వాటిలో 1,177 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటిలేదు. ప్రస్తుతం మొదటి విడత అడవితల్లిబాట కార్యక్రమంలో 1,069 ఆవాసాలకు రోడ్డు కనెక్టివిటీ చేస్తున్నారు. మిగిలిన గ్రామాలకు కూడా సమీప కాలంలో పూర్తిచేస్తాం అని, ఆదివాసిల బిడ్డల బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వానికి అవసరం. ఆదివాసి ప్రజల మనసులు గెలుచుకోవాలంటే వారికి వారి అవసరాలు, సౌక ర్యాలు, వసతులు తీర్చేప్రభుత్వం కావాలి. అలాంటి ప్రభు త్వమే కూటమి ప్రభుత్వం అన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం అడవితల్లి బాట కార్యక్రమం ద్వారా రోడ్లు వేసి ఆదివాసిలకు డోలీ మోతల కష్టలు,మరణాలు నుంచి విముక్తికి ఆదివాసీ ప్రాంతంలో పట్టిపీడిస్తున్న అనేక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఈ ప్రభుత్వ కృషికి ఆదివాసి సమాజం ఎప్పుడు రుణపడి ఉంటుంది. •

# కులగణన సామాజిక న్యాయానికి తొలి అడుగా?

డి జె మోహన రావు

స్వాతంత్య్రం అనంతరం సమగ్ర కులగణన జరుగుతుంది. భారతదేశంలో కులగణన ఒక సంక్లిష్టమైన సామాజిక రాజకీయ చర్చాంశం. స్వాతంత్య్రం అనంతరం ఇతరకులాల సమగ్ర గణన జరగకపోయినా, 2025లో జరగనున్న జనాభా లెక్కల్లో కులగణన ఉంటుందని ప్రభుత్వం ప్రకటించడం ఈ అంశానికి మళ్లీ ప్రాధాన్యం సంతరించుకుంది. కులగణన ఆవశ్యకత, దాని అమలులో ఎదురయ్యే సవాళ్లు ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లోతైన విశ్లేషణ అవసరం. కులగణన ప్రాముఖ్యతను ఎవరూ కాదనలేరు. ఇది ముఖ్యంగా సామాజిక న్యాయం సమానత్వం సాధించే దిశలో ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విద్యా ఉద్యోగరంగాల్లో అమలవుతున్న రిజర్వేషన్ల విధానం పాత జనాభా అంచనాలపై ఆధారపడి ఉంది. కులగణన ద్వారా ప్రతి కులం ఖచ్చితమైన జనాభా సంఖ్యతెలుస్తుంది. ఈ సమాచారం ఆధారంగా రిజర్వేషన్ల విధానాన్ని మరింత సమర్థవంతంగా న్యాయంగా పునఃపరిశీలించే అవకాశం ఉంటుంది. ఏయే కులాలకు ఎంత ప్రాతినిధ్యం అవసరమో గుర్తించి ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అసమానతలను తగ్గించవచ్చు. అంతే కాకుండా కులగణన వివిధ కులాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులపై సమగ్రమైన సమాచారాన్ని అందిస్తుంది. ఈ డేటా ఆధారంగా ప్రభుత్వం ప్రతి కులం ప్రత్యేక అవసరాలను గుర్తించి వారికి లక్షిత అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాలు రూపొందించవచ్చు. విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక రంగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన కులాలను గుర్తించడం సులభమవుతుంది. ఇది వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మరింత దోహదపడుతుంది. కులగణన వెనుకబడిన కులాల వాస్తవ పరిస్థితిని సమాజానికి తెలియజేస్తుంది. ఇది సమాజంలో వారి స్థానాన్ని మెరుగుపరచడానికి వారు ఎదుర్కొంటున్న వివక్షను రూపుమాపడానికి వారి సాధికారతను పెంపొందించడానికి అవసరమైన చర్యలు అడుగుగా పరిగణించవచ్చు. వనరుల కేటాయింపులో కూడా కులగణన కీలక పాత్ర పోషిస్తుంది. వివిధ కులాల జనాభా నిష్పత్తి వారి అవసరాలపై ఖచ్చితమైన సమాచారం ఉంటే ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటిరంగాలకు నిధులను మరింత సమర్థవంతంగా కేటాయించగలదు.ఇది ప్రాంతీయంగా కులాల వారీగా ఉన్న అభివృద్ధి అంతరాలను తగ్గించడంలో సహాయపడుతుంది. చివరగా కులగణన డేటా సామాజిక శాస్త్రవేత్తలు ఆర్థికవేత్తలు ఇతర పరిశోధకులకు



కుల వ్యవస్థ డైనమిక్స్‌ను అధ్యయనం చేయడానికి వివక్ష మూలాలను గుర్తించడానికి సమర్థవంతమైన పరిష్కారాలను సూచించడానికి ఒక విలువైన వనరుగాఉపయోగపడుతుంది. ఇది విధాన రూపకర్తలకు ఆధారిత నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడుతుంది.భారతదేశంలో విశాలజనాభా భౌగోళిక వైవిధ్యం కారణంగా సమగ్రమైన కులగణన నిర్వహించడం ఒక పెద్దసవాలు. దేశంలో వేలసంఖ్యలో కులాలు ఉపకులాలు ఉన్నాయి. వాటిని కచ్చితంగా వర్గీకరించడం ఒక పెద్ద సమస్య. ఒకే పేరుతో వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు సామాజిక స్థానాలు కలిగిన కులాలు ఉండవచ్చు. కాలక్రమేణా వ్యక్తులు సమూహాలు తమ కులగుర్తింపును మార్చుకునే అవకాశం ఉంది. డేటా సేకరణలో పక్షపాతం సామాజిక రాజకీయ ఒత్తిడులు లాజిస్టికల్ సమస్యలు ప్రజల్లో అవగాహన లేమి సేకరించిన డేటా గోప్యత భద్రత వంటి అనేక సవాళ్లు ఈ ప్రక్రియలో ఎదురవుతాయి. సాంకేతికత సమగ్ర ప్రణాళిక ఈ సవాళ్లను అధిగమించడానికి సమగ్రమైన వ్యూహాలు అవసరం. కులాల వర్గీకరణ కోసం స్పష్టమైన మార్గదర్శకాలు సాంకేతికత వినియోగం కీలకం. ప్రజల స్వీయ గుర్తింపును ప్రామాణికంగా తీసుకోవడం గణన సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వడం పక్షపాతాన్ని తగ్గించగలదు. పారదర్శక ప్రక్రియలు స్వతంత్ర పర్యవేక్షణ రాజకీయ జోక్యాన్ని నివారిస్తాయి. ఆధునిక సాంకేతికత డేటా సేకరణ నిర్వహణను సమర్థవంతం చేస్తుంది. విస్తృత అవగాహన కార్యక్రమాలు ప్రజల సహకారాన్ని పెంచుతాయి. కఠినమైన భద్రతా ప్రోటోకాల్‌లు డేటా గోప్యతను కాపాడతాయి. కులగణన విజయవంతం కావాలంటే ప్రభుత్వం అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. స్పష్టమైన లక్ష్యాలు పరిధిని నిర్దేశించడం సమగ్రమైన ప్రణాళికవ్యూహం రూపొందించడం కచ్చితమైన వర్గీకరణ వ్యవస్థను అభివృద్ధి చేయడం, సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం, పారదర్శకత పాటించడం, డేటా గోప్యతను నిర్ధారించడం ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, రాజకీయ జోక్యాన్ని నివారించడం నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం క్రమానుగత పర్యవేక్షణ చేయడం వంటి చర్యలు తీసుకోవాలి. కులగణన భారతదేశ సామాజిక రాజకీయ చరిత్రలో ఒక ముఖ్యమైన మలుపు. ఇది కేవలం సంఖ్యల లెక్కకాదు సమానత్వం సామాజిక న్యాయంవైపు ఒక చారిత్రాత్మక అడుగు. ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా అధిగమించి సరైన జాగ్రత్తలు తీసుకుంటే కులగణన వెనుకబడినవర్గాల సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనంగా మారగలదు. ఇది లక్షిత విధానాల రూపకల్పనకు వనరుల సరైన కేటాయింపునకు అంతిమంగా ఒక సమగ్రమైన న్యాయమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. ఈ చారిత్రాత్మక ప్రక్రియను విజయవంతం చేయడం మనందరి బాధ్యత. •

# గుంటూరు వార్త

## లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల,మే01,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లబ్ధిదారులకు అందిస్తున్న పెన్షన్ల పంపిణీ సక్రంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. గురువారం



స్థానిక బాపట్ల మున్సిపాలిటీ భీమావారి పాలెం సచివాలయం పరిధిలో పెన్షన్లను జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2లక్షల78,వేల5 2మందికి వివిధ రకాల పెన్షన్లు పంపిణీ చేయవలసి ఉందని ఉదయం10 గంటలకు 1లక్ష 54వేల155మందికి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని అని ఆయన చెప్పారు. జిల్లాలో ఉదయం 5 గంటల నుండి అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం ప్రారంభించారని ఇప్పటి వరకు 70 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు. బాపట్ల మున్సిపాలిటీ భీమావారిపాలెం కాకి సుబ్బులు అనే వృద్ధు రాలకు 4వేల రూపాయలు వృద్ధాప్య పెన్షన్ ను కలెక్టర్ అందజేశారు. పెన్షన్ డబ్బుతో ఏమి చేస్తారని లబ్ధిదారున్ని కలెక్టర్ అడగగా తాను అనారోగ్యానికి గురయ్యానని మందులు వాడు కోవడానికి పెన్షన్ డబ్బులు సరి పోతున్నాయని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులకు మందులు వాడుకునేవారు జనరిక్ మందుల షాపుల్లో మందులు కొనుగోలు చేస్తే చాలా తక్కువ రేట్ కి వస్తాయని కలెక్టర్ చెప్పారు. బహిరంగ మార్కెట్ లో మందుల షాపుల్లో ఉండే మాదిరి గానే జనరిక్ మందుల షాపుల్లో మెడిసిన్స్ ఉంటాయని ఎలాంటి అపోహాలు పడ నవసరం లేదని ఆయన చెప్పారు. భీమవారిపాలెంలో పఠాన్ జానీ భాష అనే వికలాంగుడుకు 6వేల రూపాయల పెన్షన్ ను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. వికలాంగుల పెన్షన్ పొందుతున్న జానీ భాష తాను అద్దె గృహంలో ఉంటున్నా నని సహాయం చేయ వలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా గృహాన్ని మంజూరు చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా వెలుగుబడిన తర గతులసంక్షేమ శాఖ అధికారి శివలీల, మున్సిపాలిటీ డిఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాలను ప్రారంభించిన పల్నాడుజిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే

**నరసరావుపేట, మే 1 ప్రభాతవార్త :** వేసవి ఉచిత శిక్షణా శిబిరాలను జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు లు గురువారం ప్రారంభించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి పి.నరసింహారెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శిబిరంలో బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, జూడో, క్రికెట్, వాలీబాల్ విభాగాలలో యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని



కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే అరవింద్‌బాబులు తెలిపారు. 8-14 సంవత్సరాల వయస్సు ఉన్న బాల బాలికలకు వేసవి సెలవుల్లో 30 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వారిలో ఉన్న ప్రతిభకు మెరుగులుదిద్ది మంచి క్రీడాకారులుగా తయారు చేయడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి శాప్ క్రీడా యాప్ నందు శిక్షణ పొందిన వారి పేర్లు నమోదు చేసి ప్రత్యేకంగా సర్టిఫికెట్ సైతం అందిస్తామని కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాప్ పిఈటిలు, పీడిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గుంటూరులో మేయర్ మార్క్ అభివృద్ధి కనపడాలి

### మేయర్ కోవెలమూడి రవీంద్రతో పెమ్మసాని

**గుంటూరుతూర్పు,మే1,ప్రభాతవార్త:** "నగరాభి వృద్ధిలో రాబోయే 10 నెలలు చాలా ముఖ్యమైన కాలం. ఈ 10 నెలల్లో మేయర్ మార్కు



అభివృద్ధితో గుంటూరు నగరం సర్వాంగ సుందరంగా మారాలి." అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని గారిని మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని) పెమ్మసాని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, పలు అభివృద్ధి పనుల పై ఇరువురూ చర్చించారు. బొంగరాల బీడు, నార్ల ఆడిటోరియం, నల్లపాడు చెరువు, పీ.వీ.కే నాయుడు కూరగాయల మార్కెట్ అభివృద్ధి, గుంటూరులోని రైల్వే వంతెనల నిర్మాణాలలో జి.ఎం.సి సంబంధిత పనులు పూర్తయ్యేలా చూడాలని ఈ సందర్భంగా మేయర్ నానికి పెమ్మసాని చెప్పారు.అలాగే గోరంట్ల మంచినీటి సరఫరా పనులు, మానస సరోవరం పి. పి. పి. మోడ్ లో అభివృద్ధి, ఇప్పటివరకు జరిగిన రోడ్ల నిర్మాణాలలో నాణ్యతా ప్రమాణాలు వంటి అనేక అంశాలపై మేయర్ మార్క్ అభివృద్ధి రాబోయే 10 నెలల్లో కనపడాలని సూచించారు. నగరాభివృద్ధిపై దృష్టి పెట్టి అద్భుత ఫలితాలు సాధించేలా మేయర్ పదవికి బ్రాండ్ ఇమేజ్ ను పెంచేలా పనులు జరగాలని అన్నారు. అనంతరం రవీంద్ర బాబు మాట్లాడుతూ నగరాభివృద్ధి నిమిత్తం కార్పొరేషన్ లో పెండింగ్ ఉన్న సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వ సహకారాన్ని కూడా తీసుకుంటామని చెప్పారు.

## డాక్టర్ సరోజకు సన్మానం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 01,ప్రభాతవార్త : వర్సిటీలో సైకాలజిస్టుగా విధులు నిర్వహించిన డాక్టర్ సరోజ ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఆమెకు విద్యా విభాగం ఆధ్వర్యంలో ఘనసన్మానం జరిగింది. కార్యక్రమానికి విద్యా విభాగం విభాగాధిపతి డాక్టర్ పి.బ్రహ్మాజీరావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆర్ట్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య చల్లపల్లి స్వరూప రాణి విద్యార్థులకు సరోజచేసిన సేవలు గుర్తుచేశారు. విద్యార్థులను పరీక్షల సమయంలో ఎన్నోఒత్తిడిల నుంచి అవగాహన కలి ్పంచారన్నారు.వారిలో ఆత్మస్థైర్యం నింపేలా పలుఅవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు కొనియాడారు.అలాగే విద్యార్థులకు విభాగంలో ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చి సానుకూల దృక్పదాన్ని అలవర్చుకునే విధంగా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యావిభాగం డీన్ స్వరూపరాణి విభాగం అధ్యాపకులు డాక్టర్ ఎం.వసంతరావు,డాక్టర్ టి.సందీప్,డాక ్టర్ రామిరెడ్డి,డాక్టర్ టి.డి.విమల,అధ్యాపకులు కె.కృష్ణమోహన్,శ్రీలత ఉద్యోగులు,పరిశోధకులు పాల్గొన్నారు.

## ఇంటింటికి పెన్షన్ అందించిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మే 1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు పట్టణంలోని 18వ వార్డులో గురువారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పింఛన్‌దారులతో మాట్లాడి పింఛన్ అందే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకుంటూ



ముందుకు సాగారు. కన్నా వెంట టిడిపి నాయకులు ఉన్నారు.

## ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంను అభివృద్ధి చేస్తాం : మేయర్

**గుంటూరు కార్పొరేషన్,మే1,ప్రభాతవార్త:** జిఎంసి ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంను రానున్న కాలంలో అత్యాధునిక వసతులతో కూడిన క్రీడా కేంద్రంగ అభివృద్ధి చేస్తామని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం స్థానిక యన్.టి.ఆర్ మునిసిపల్ స్టేడియం లో నెల రోజుల పాటు జరగనున్న సమ్మర్ క్యాంపు ను నగర్ కమిషనర్ పులి శ్రీనివాసులు ఐ.ఎ.యస్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా స్టేడియం లో సమ్మర్ క్యాంపు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని, క్యాంపులో శిక్షణ పొందినవారు భవిష్యత్ లో ఉత్తమ క్రీడాకారులుగా తయారయ్యారన్నారు. శిక్షణలో ప్రతి ఒక్కరు అంకిత భావంతో నేర్చుకోవాలని, త్వరలో స్టేడియం సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ ఆధ్వర్యంలో మే 1వ తేదీ నుండి 31 వ తేదీ వరకు సమ్మర్ కోచింగ్ క్యాంప్ జరుగుతుందని, ముగింపు ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తామన్నారు. ప్రతి రోజు ఉదయం 6 నుండి 8 గంటల వరకు, సాయంత్రం 5:30 నుండి 7 గంటల వరకు క్యాంప్ జరుగుతుందని, క్యాంప్ లో అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, స్కేటింగ్, టెన్నిస్, షటిల్ బ్యాట్మింటన్, చెస్, యోగా ధ్యానం, టేబుల్ టెన్నిస్, స్విమ్మింగ్ అంశాల్లో శిక్షణ ఇస్తారన్నారు. నెల రోజుల శిక్షణ అనంతరం జరిగే క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు, బహుమతులు అందిస్తామని తెలిపారు. స్టేడియం లో త్వరలో అధునాతన జిమ్ వాకింగ్ ట్రాక్ వంటి సౌకర్యాలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమ్మర్ క్యాంపు కు అతి తక్కువ సమయంలో 427 మంది నమోదు చేసుకున్నారని, చిన్నారులు వేసవి సెలవుల్లో జరిగే క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ

**వినుకొండ,మే1,ప్రభాతవార్త:** కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం ఆరి ్టసి బస్టాండ్ వద్ద టిఎన్‌టియుసి కార్యాలయంలో జరిగిన మేడే వేడుకలకు జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ కార్మిక జెండాను ఆవిష్కరించి కార్మికులకు



మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. జీ.వీ మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలన కార్మికుల పొట్టకొట్టారన్నారు. జీతాలు పెంచకుండా అదనపు పనిభారంతో తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబునాయుడు కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు నాగశ్రీనురాయల్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణ సభను విజయవంతం చేయాలి

### -ఐయినవోలు రచ్చబండ సభలో మంత్రి నాదెండ్ల పిలుపు

**గుంటూరు,మే1, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రపంచంలో ఎక్కడ జరిగిన విధంగా 34000 ఎకరాలను 50 రోజుల్లోపు నమ్మకంతో రైతులు రాజధాని నిర్మాణానికి అందించారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఐయినవోలు గ్రామం రామాలయం సెంటర్ వద్ద రచ్చబండ కార్యక్రమం జరిగింది. రచ్చబండలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈనెల రెండవ తేదీ అమరావతిలో జరుగబోయే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు, చైతన్యం కలిగిన ప్రజలు.... ప్రధాని సభను విజయవంతం చేయాలన్నారు..



ప్రజలకు మంచి పరిపాలన అందించాలనే సంకల్పంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం పరిపాలన అనుభవం లేని ప్రభుత్వం గా, ప్రజల నమ్మకాన్ని కోల్పోయినదిగా పేర్కొన్నారు. కావాలనే విధ్వంసానికి పాల్పడి, అభివృద్ధికి ఆటంకాలు కలిగించిందని విమర్శించారు. అప్పటి పాలకులు ప్రాజెక్టులను నిలిపివేసి, రోడ్లను తవ్వించి, కేబుల్‌లను ఎత్తుకుపోయారన్నారు. ఇప్పటివరకు దేశంలో ఎక్కడా జరగని విధంగా, భారత ప్రధాని రెండవసారి రాజధాని శంకుస్థాపన కార్యక్రమానికి రావడం గొప్ప ఘట్టంగా అభివర్ణించారు. ఇది రాష్ట్ర అభివృద్ధికి మరో కీలకమైన మైలురాయిగా పేర్కొన్నారు. అమరావతి రైతులు త్యాగాలు ఫలితమే కూటమి ప్రభుత్వ ఏర్పడడానికి కారణం అన్నారు.. రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన 29 గ్రామాలను అభివృద్ధికి భరోసా ఇచ్చారు.. ఒక నగరం అభివృద్ధి జరగాలంటే ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్, ఎయిర్పోర్ట్ రావాలన్నారు. మంచి పరిపాలన అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, టిడిపి జనసేన బిజెపి నాయకులు, ఎర్రబాలెం, బేతపూడి, అయినవోలు గ్రామాల ప్రజలు, కూటమి నాయకులు, జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు జరగాల్సిన ఏఎన్యూ పరీక్షలు వాయిదా

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 1,ప్రభాతవార్త :** వర్సిటీ పరిధిలో నేడు మే2న జరిగే పరీక్షలను వాయిదా వేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఏ.శివప్రసాదరావు తెలిపారు.ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ట్రాఫిక్ మళ్లింపు ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో పరీక్షలు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.కాగా పరీక్షలు వాయిదా వేసిన తర్వాత రీ-షెడ్యూల్ కూడా ఆయన ప్రకటించారు.

**బిఈడి 4వ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ విడుదల**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో బిఈడి రెగ్యూలర్ కోర్సు 4వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 28వ తేది నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు సీఈ ప్రకటించారు.పరీక్షలు షెడ్యూల్ యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో నుంచి పొందవచ్చని పేర్కొన్నారు.అలాగే బిఈడి స్పెషల్ ఎడ్యుకేషన్ 4వ సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్ కూడా ఆయన విడుదల

## పెమ్మసానితో డిఆర్‌ఎం మర్యాదపూర్వక భేటీ

**గుంటూరుతూర్పు,మే1,ప్రభాతవార్త:** "గతి శక్తి పథకం కింద జరుగుతున్న ఆర్.ఓ.బి పనులు, అమృత్ భారత్ కింద జరుగుతున్న రైల్వే స్టేషన్ పనులు పూర్తిస్థాయి నాణ్యతతో ప్రజలకు అందించాలి." అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు.గుంటూరు రీజినల్ డిఆర్‌ఎం సుదేశ్న సేన్ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని తో ఆయన క్యాంపు కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంటు పరిధిలో జరుగుతున్న రైల్వే అభివృద్ధి పనులపై పెమ్మసాని వివరాలు అడిగారు. గతి శక్తి పథకం కింద జరుగుతున్న ఇన్నర్ రింగ్ రోడ్, పెదపలకలూరు, అలాగే అసంపూర్తిగా ఆగిన నందివెలుగు ఆర్ఓబి పనులు తదితర వంతెనల పనులన్నీ త్వరగా ప్రారంభమయ్యేలా



చూడాలని అన్నారు. అలాగే అమృత్ భారత్ కింద గుంటూరులో జరిగే రైల్వే స్టేషన్ పనులను గతంలో తాను పరిశీలించారని, నాసిరకంగా నిర్వహిస్తున్న ఆ పనులతో పూర్తి అసంతృప్తి చెందామని ఈ సందర్భంగా డిఆర్‌ఎం కి పెమ్మసాని వివరించారు. నాసిరకం పనులను జరగనివ్వకుండా పూర్తిస్థాయి నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం మాట్లాడుతూ ఉత్తర భారత దేశంలో పలు ఆర్యుబీలపై షెడ్లు (రూఫ్ టాప్) ఏర్పాటు చేయడం వల్ల వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. గత నెల రోజులుగా గుంటూరులో తాను కూడా ఇదే సమస్యను గుర్తించానని, తక్షణమే పలు వంతెనలపై ఇలాంటి రూఫ్ టాప్ ఏర్పాటు చేయడం మంచిదని ఆమె ఈ సందర్భంగా కోరారు. అలాగే రైల్వే క్రాసింగ్ వద్ద బైక్ యాక్సిడెంట్లు పశువుల రాకపోకలు నివారించి ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారం అందించాలని కోరారు. ఆయా అంశాలను పూర్తిగా విన్న పెమ్మసాని సానుకూలంగా స్పందించారు. రైల్వే అధికారులకు ఎలాంటి సహకారం కావాలన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తామని అన్నారు.

## వైభవంగా శ్రీవారి కళ్యాణం

గుంటూరు కల్చరల్, మే 01 ,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శ్రీనివాస కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. మూలవిరాట్‌కు విశేషాభిషేకాలు, అర్చనలు, అలంకరణ జరిగాయి.మర్రెడ్డి రామకృష్ణారెడ్డి, మృదుల దంపతులచే వేదపండితులు నారాయణ ప్రసాధాచార్య స్వామి,పరుచూరి



మాధవస్వామి, పరాశరం కృష్ణకిషోర్ ,ముత్తేవి చిన్మయానంద శ్రీనివాసస్వామి,నల్లూరి సతీష్‌స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఆలంకరించిన వేదికపై ఉభయదేవేరి సమేతుడైన స్వామి ఉత్సవ మూర్తులకు కళ్యాణం నిర్వహించారు.ఏవికె సుజాత కళ్యాణోత్సవానికి వ్యాఖ్యతగా వ్యవహరించారు.ప్రముఖ సంగీత విద్వాంసులు తిన్నలూరు శ్రీహరిబాబు బృందం నిర్వహించిన భక్తి సంగీత విభావరి,తాళంభజన,కోలాటాలు శ్రీ సాయి మంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమి నిర్వాహకులు నాటా ్యచార్య డాక్టర్ కాజ వేంకట సుబ్రహ్మణ్యం శిష్యబృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.అధికసంఖ్యలో భక్తులు కళాణోత్సవంలో పాల్గొన్నారు.కళ్యాణోత్సవం పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

## ఆంధ్ర రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి

### -సభకు వేలాది మందితో తరలి వెళ్లబోతున్నాము. ఎమ్మెల్యే గళ్ళా మాధవి.

**గుంటూరు కార్పొరేషన్,మే1,ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర ప్రజల కలల రాజధాని అమరావతి సభకి గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి వేలాది మందితో తరలి వెళ్లబోతున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ధీమా వ్యక్తం చేశారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో ఎమ్మెల్యేలు గళ్ళా



మాధవి, అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవి చంద్ర యాదవ్ సన్నాహక సమావేశం నిర్వహించి, జనసమీకరణ, సదుపాయల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... దేశంలోని అన్ని రాజధానుల కంటే మిన్నగా అమరావతి నిర్మితం కాబోతుందని, ఈ బృహత్ కార్యక్రమంకు భారీ ఎత్తున 5 లక్షల మంది ప్రజలు తరలిరాబోతున్నారని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుండి 30 వేల మందితో అమరావతి కార్యక్రమంకు తరలి వెళ్లబోతున్నామని, ఈ పునః ప్రారంభ కార్యక్రమమును విజయవంతం చేయటానికీ ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వం, కూటమి పార్టీలు సమన్వయంతో విజయవంతం చేయబోతున్నామని, సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా బస్సులు అన్న పానీయాలు వంటి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గత వైసిపి ప్రభుత్వం వారు చేసిన కేసులు మాఫీ కోసం ఢిల్లీ చుట్టు ప్రదక్షణాలు చేసేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి విమర్శించారు. కానీ ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుండి రాష్ట్రానికి వేలాది కోట్ల రూపాయలు నిధులు తీసుకొచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందని, చంద్రబాబు కృషి, నరేంద్ర మోడీ సహకారంతో రాబోయే 10 ఏళ్ల తర్వాత భారతదేశం లోనే అమరావతి నెంబర్ వన్ రాజధానిగా నిలబడుతున్న అందులో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు.ఎమ్మెల్యే అమర్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవి చంద్ర యాదవ్ మాట్లాడుతూ....గుంటూరు నగరం నుండి సుమారు 60 వేలకు మందికి పైగా ప్రజలు తరలివస్తారని అంచనా వేస్తున్నాము. వేసవి దృష్ట్యా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తున్నామని,గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటిదని,గుంటూరు నగరానికి ఆనుకొని బాహుబలి లాంటి అమరావతి నగరం నిర్మితం కాబోతుందన్నారు. జగన్ రెడ్డి కుట్రల తర్వాత చంద్రబాబు నాయుడు ద్వారా ఈ మహానగరాన్ని నిర్మించబోతున్నారన్నారు.ఆంధ్రప్రదేశ్ కు కేంద్రము సహాయ సహకారాలు అందిస్తుందని, అమరావతి ప్రజా రాజధాని కాబట్టి ప్రజలు స్వచ్ఛందంగా తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము ప్రతి ఇంటి నుండి కూడా ఇద్దరు చొప్పున వచ్చి మన ఆకాంక్షను బలంగా ప్రపంచానికి చాటి చెప్పాలన్నారు. రాజధాని లేని రాష్ట్రం వలన గడిచిన ఐదేళ్లలో ప్రజలు ఎన్నో అవమానాలకు గురయ్యారని, తిరిగి ఈ రోజు అమరావతి పనులు ప్రారంభము కావటంతో గర్వంగా భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి, ముత్తినేని రాజేష్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఫైనాన్స్ ఆఫీసర్‌తో వికాస కార్యవర్గం భేటీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే 1,ప్రభాతవార్త :** వర్సిటీకి నూతన ఫైనాన్స్ ఆఫీసర్‌గా నియిమితులైన సత్యనారాయణ ను వికాస కార్యవర్గం



మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయా భివృద్ధిలో పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో వికాస ప్రధాన కార్యదర్శి జవాజి శ్రీనివాసరావు,కోశాధికారి యేసయ్య,సంయుక్త కార్యదర్శి వెంకటేష్, నాగేశ్వరరావు,ఇతర కార్యవర్గ సభ్యులు ఆనంద్,శ్రీనివాస్, నాగరాజు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణ

**గుంటూరుకార్పొరేషన్,మే1,ప్రభాతవార్త:** గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతి పర్యటనకు సంబంధించి గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు కేటాయించిన పార్కింగ్, మెయిన్ డయాస్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను



ప్రణాళికాబద్దంగా చేస్తున్నారని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ తెలిపారు. గురువారం అమరావతిలో విధులు నిర్వహిస్తున్న నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందితో మాట్లాడి తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా సభా ప్రాంగణంలో ప్రధాన వేదిక, వివిఐపి వేదిక మరియు కల్చరల్ వేదికల వద్ద ప్రధాని పర్యటన ముగిసే వరకు ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టేలా కార్యదర్శులను, కార్మికులను కేటాయించామన్నారు. చెత్త సేకరణకు డస్ట్ బిన్లు, డంపర్ బిన్లు, కాంపాక్టర్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే పార్కింగ్, ఇతర ప్రాంతాల్లో షుమారు 6 వందల మొబైల్ టాయ్ లెట్స్ ని ఏర్పాటు చేసి, వాటికి అవసరమైన నీటి వసతి కల్పనకు ఇంజినీరింగ్ అధికారులను కేటాయించామని తెలిపారు. ప్రధాని పర్యటన విజయవంతంలో జిఎంసి సిబ్బంది తమకు కేటాయించిన విధులను శ్రద్ధగా నిర్వహించాలని, పనులనుం డిప్యూటీ కమిషనర్లు, విభాగాధిపతులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విధుల్లో ఉండే కార్మికులు, సిబ్బందికి ఆహారం, త్రాగునీటిని అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

**విజయపురిసౌత్, మే 1 ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి చెందిన ఘటన మాచర్ల మండలం తాళ్లపల్లి శివారు లోని కుడి కాలువ వద్ద గురువారం జరిగింది. కొత్తూరుకు చెందిన శ్రీకాంత్ (24) మాచర్ల నుంచి కొత్తూరుకు బైక్‌పై వెళుతుండగా వాహనం అదుపుతప్పి పడిపోయింది.



ప్రమాదంలో శ్రీకాంత్ సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. విజయపురిసౌత్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

**కారంపూడి, మే 1 ప్రభాతవార్త:** కారంపూడిలోని గిరిజన గురుకుల (బాలురు) పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ వేణుగోపాలరావు తెలిపారు. పాఠశాలలో 5వ తరగతిలో 40 సీట్లు, 6 నుంచి 9వ తరగతుల్లో మిగిలిన సీట్లు (ఎస్టీలకు మాత్రమే) ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తు పూర్తి చేసి ఈ నెల 20వ తేదీలోపు పాఠశాలలో అందజేయాలని ఆయన కోరారు.




## బహిరంగ ప్రకటన

**బ్రాండ్ లీజు ఖరారు:** నాగవినాయక లైమ్ కెమికల్స్ పిడుగురాళ్లవారి తాలూకు 'KV RUJALA PLUSTERIOR' (కెవి రుజాలా ప్లస్టీరియర్) అను బ్రాండ్‌ను శంకర్ లైమ్ కెమికల్స్‌పిడుగురాళ్ల తరపున లీజుకు కావలెనని కోరినందున షరతులకు అంగీకరించి మూడు సంవత్సరాల కాలమునకు ది.14 ఏప్రిల్ 2025న లీజు ఖరారునామా వ్రాయించు కోవటం జరిగింది. కావున తెలియజేయటమైనది.

ఇట్లు: కొప్పురావూరి శ్రీనివాసరావు, బ్రాండ్ అద్దెదారు

**NATIONAL SEEDS CORPORATION LIMITED**
(A Government of India Undertaking)
REGIONAL OFFICE, 17-11, Tukaram Gate, Lalaguda, Secunderabad-500017 (TG) PH: 040 -27731152, 27730635
E-Mail ID- rm.secunderabad@indiaseeds.com

**NOTICE INVITING E-TENDER**

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Green Gram IPM 2-14, Paddy BPT 5204 & RNR 15048 and Black Gram PU 31, VBN 8 & T-9 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from website **https://indiaseeds.enivida.com from 02.05.2025, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website **www.indiaseeds.com.** Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is **26.05.2025 till 14.00 hrs.** and the date of opening technical bid is **26.05.2025 at 14.30 hrs.** If opening date happens to be holiday, the tender will be opened on next working day.
If any changes will be placed only on NSC web-site.

Regional Manager
National Seeds Corporation
Secunderabad

No.1(23)/Mktg/NSC-HYD/2025-26/
Date: 01.05.2025

## పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట, మే 1 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం ఎన్టీఆర్ సామాజిక పెన్షన్‌లను గురువారం పంపిణీ చేశారు. పలు వార్డుల్లో లబ్దిదారులను కలిసి నేరుగా మాట్లాడారు. పెన్షన్‌దారులకు సంబంధించి ఆరోగ్య సమస్యలను, కుటుంబ ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను వివరించారు. నరసరావుపేట నియోజకవర్గంలో ఏడాది కాలంలో అందించిన అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు. అదే విధంగా అమరావతి రాజధాని నిర్మాణం కొరకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అమరావతి నిర్మాణంతో పాటు వివిధ రంగాలలో కేంద్ర ప్రభుత్వ సహకారం మోడీ ఈ పర్యటన ద్వారా మెరుగ్గా అందిస్తారని తెలిపారు. తెలుగు ప్రజల రాజధాని అమరావతి అందరి స్వప్నంగా పేర్కొన్నారు. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అమరావతి రాజధాని నిర్మాణం ఆగదని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## మహాత్మాగాంధీ వైద్యశాలలో పూర్తిస్థాయిలో న్యూరో సేవలు : డా.కారసాని



నరసరావుపేట, మే1 ప్రభాతవార్త : పట్టణంలోని మహాత్మాగాంధీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో పూర్తి స్థాయిలో న్యూరాలజిస్ట్ సేవలుఅందుబాటులోకి వచ్చిన్నట్లు ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలిపారు. న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎం సౌమ్యకు వారు గురువారం ఘనంగా స్వాగతం పలికారు. కొన్ని రోజుల నుండి న్యూరాలజి విభాగంలో వైద్య సేవలకు అంత రాయం కల్గిందన్నారు. మే 1వ తేది నుండి ఆవిభాగం పూర్తిస్థాయిలో రోగులకు అందుబాటులోకి రావటం జరిగిందన్నారు. డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ గత 20సంవత్సరాల నుండిపల్నాడు జిల్లాకు సూపర్‌స్పెషాలటీ వైద్య సేవలందిస్తున్న వైద్యశాలకు రావటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్‌ప్రసాద్, డాక్టర్ అశ్విని , డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రవీణ్, విజయ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కులగణనకు కేంద్రం ఆమోదం పట్ల హర్షం

**నరసరావుపేట, మే 1 ప్రభాతవార్త :** కేంద్రం కులగణనకు ఆమోదం తెలపడం పట్ల బిసి



సంక్షేమ సంఘం నాయకులు గురువారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శ్రీను నాయకత్వంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1931 తర్వాత దేశంలో కులగణన జరగలేదన్నారు. బిసి సంక్షేమ సంఘం అనేక దశాబ్దాలుగా సంపూర్ణ కులగణన జరగాలని రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణనకు సహకారం అందించకపోయినా కేంద్రం ఇందుకు ఆమోదడం తెలపడం సంతోషమన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో కులగణనతో బిసిలకు న్యాయం జరుగుతుందని నాయకులు బాదుగున్నల శ్రీను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లిపర బాలాజీ, ఎన్.గురు ఆంజనేయులు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలపై అవగాహన

**నరసరావుపేట, మే 1 ప్రభాతవార్త :** కార్మిక చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సును గురువారం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద స్థానిక మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అసంఘటితరంగ కార్మిక సంక్షేమ పథకాలపై, కార్మిక చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెండవ అదనపు జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎం.గాయత్రి మాట్లాడారు. కార్మికులు చట్ట ప్రకారం తమ హక్కులను పొందవచ్చన్నారు.



ఉచితంగా న్యాయ సహాయం పొందే విధి విధానాలను తెలియజేశారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టం పై వివిధ అంశాలను తెలియజేశారు. కార్మికులకు ప్రభుత్వాలు అందజేస్తున్న వివిధ పథకాలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కార్మికశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## కాసు వెంగళరెడ్డి సేవలు మరువలేనివి : మాజీ ఎమ్మెల్యేలు

**నరసరావుపేట, మే 1 ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు రాష్ట్రానికి కాసు వెంగళరెడ్డి అందించిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, డాక్టర్



గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు అన్నారు. గురువారం వెంగళరెడ్డి 45వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సుధీర్‌భార్గవ్‌రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో వేల సంఖ్యలో ఉద్యోగాలు, వందల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసిన ఘనత వెంగళరెడ్డికే దక్కుతుందన్నారు. జిడిసిసి బ్యాంక్ ఛైర్మన్‌గా, జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా, శాసనమండలి సభ్యునిగా పదవులు అలంకరించి ఆయన ఎంతో పేరు ప్రతిష్ఠలు తీసుకువచ్చారని తెలిపారు. కాసు బ్రహ్మానందరెడ్డిని ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా నిలిపి తమ కుటుంబం ద్వారా ఎన్నో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపారని గుర్తు చేశారు. వెంగళరెడ్డి ఆశయాలను కాసు కుటుంబంతో పాటు వైఎస్సార్‌సీపీ ముందుకు తీసుకెళ్తుందని మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు అన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కన్నా

**రాజుపాలెం, మే 1 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెంలో గురువారం జరిగిన చౌక్కా శ్రీనివాసరావు – లక్ష్మి ల కుమార్తె వివాహ వేడుకకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలను తెలియజేశారు. ఎమ్మెల్యే కన్నా వెంట తెదేపా మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, దరువూరి నాగేశ్వరరావు, గంగిరెడ్డిపాలెం సర్పంచ్ ఆసుల జగన్, వసంతరావు, తిరుపతిరావు, పులిబండ్ల సాంబశివరావు, చౌక్కా గాలయ్య, చౌక్కా రాంబాబు, చౌక్కా వెంకటప్పయ్య, కేదారి రమేష్, తోట సుబ్బారావు, ఆవుల వెంకటరామయ్య, జలపాటి సోమయ్య తదితరులు ఉన్నారు.

## వినుకొండ పట్టణంలో ఘనంగా మే డే వేడుకలు

**వినుకొండ,మే1,ప్రభాతవార్త:** మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా పట్టణంలో మున్సిపల్ కార్యాలయం, ఆర్టిసి బస్టాండ్ సెంటర్, స్తూపం సెంటర్ తదితర ప్రాంతాల్లో సీపీఐ, సీపీఎం,ఏఐటియుసి, సిఐటియుసి తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన వేడుకల్లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ సంద్రపాటి సైదా పాల్గొని కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. జెండా ఆవిష్కరించి కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాటాలు చేయాలని



పిలుపునిచ్చారు. సీపీఐ, సీపీఎం నాయకులు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి అసువులు బాసిన ఆనాటి వీరులు నేటి కార్మిక లోకానికి ఆదర్శమూర్తిగా మిగిలిపోయారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా చేస్తున్న చట్టాలపై కార్మిక లోకం పోరాటం చేయాలని హక్కులను సాధించుకోవాలని చెప్పారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్, ముఠాకార్మికులు, ఆటోవర్కర్లు, భవన నిర్మాణ కార్మికులు తదితర కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమంకు వెళ్తున్న ప్రజలకు అసౌకర్యాలు లేకుండా చూడాలి

**బాపట్ల,మే01,ప్రభాతవార్త:** అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం కు జిల్లా నుంచి తరలి వెళ్తున్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలుతీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో, కలెక్టరేట్ సిబ్బందితో వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి హాజరైనందుకు బాపట్ల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు సిద్ధమవుతున్నారన్నారు. ప్రతి మండలానికి అధిక సంఖ్యలో బస్సులు ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. మండలానికి కేటాయించిన బస్సులలో 50 శాతం ప్రజాప్రతినిధులకు కేటాయించాలని ఎంపీడీవోలకు ఆయన సూచించారు. కేటాయించిన బస్సుల్లో పూర్తి శాతం ప్రజలతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ఖాళీ బస్సులతో బయలుదేరకూడదని, బస్సుల్లో ప్రజలను ఎక్కించేటప్పుడు ప్రజాప్రతినిధుల సహకారం తీసుకోవాలని ఆయన ఎంపీడీవోలకు సూచించారు. ప్రతి బస్సులో ఒక మహిళా పోలీస్, ఆశ వర్కర్,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సహాయకులుగా ఉంటారని ఆయన తెలిపారు. మహిళా పోలీసులు లేని బస్సులో పోలీసులను ఏర్పాటు చేయాలని ఆయన పోలీస్ శాఖకు తెలిపారు. బస్సులో ఉండే సిబ్బంది బస్సులో ప్రయాణికుల, ఫోన్ నెంబర్లతో సహా పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. బస్సులో వచ్చిన ప్రజలు తిరిగి వారి గ్రామమునకు చేరుకునే వరకు పూర్తి బాధ్యత వారిదేనని జిల్లా కలెక్టర్ తెలిపారు. బస్సులోని ప్రయాణికులకు ఒక్కొక్కరికి 4 చొప్పున ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కి ఆయన సూచించారు. ప్రజల కొరకు ఏర్పాటు చేసిన బస్సులు 1వ తేది రాత్రి 7:00 నుండి 9 గంటల లోపు కేటాయించిన ప్రాంతాలకు చేరుకునే



విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. బస్సులో వచ్చిన డ్రైవర్, సహాయకులకు ఆ రాత్రికి భోజన,బస ఏర్పాట్లు చేయాలని ఆయన ఎంపీడీవోలకు తెలిపారు. 2వ తేదీ ఉదయం అల్పాహారాలు ముగించుకొని 9 గంటల లోపు బస్సులు బయలుదేరాలని వాటికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. బాపట్ల జిల్లా నుంచి తరలి వెళ్లే ప్రజలకు మధ్యాహ్నం మరియు రాత్రికి భోజన సౌకర్యాలు, త్రాగునీటి సౌకర్యాలు మండలాల వారీగా నాలుగు ప్రాంతాలలో స్టాల్స్ ఏర్పాటు చేయడమైనది ఆయన తెలిపారు. మార్టూరు, యద్దనపూడి, అద్దంకి,బల్లెకురవ, సంతమాగులూరు, జె.పంగులూరు, కొరిశపాడు మండలాల నుంచి వచ్చే ప్రజలకు మార్టూరు దాటిన తర్వాత తాడిపూడి గ్రామం వద్ద, పర్చూరు, చినగంజాం, కారంచేడు, చీరాల, వేటపాలెం, ఇంకొల్లు మండలాల నుండి వచ్చే ప్రజలకు ప్రతిపాడు లో పెట్రోల్ బంకు దగ్గర, బాపట్ల, కర్లపాలెం, నగరం, చెరుకుపల్లి, మండలాల నుండి వచ్చే ప్రజలకు పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ లో, రేపల్లె,వేమూరు, నిజాంపట్నం, అమర్తలూరు, భట్టిప్రోలు, కొల్లూరు, చుండూరు, పిట్లవాని పాలెం మండలానికి చెందిన ప్రజలకు నందివెలుగు సర్కిల్ దగ్గర భోజన స్టాల్స్ ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు. ఆ స్టాల్స్ వద్ద భోజన సౌకర్యాల ఏర్పాటు కొరకు అధికారులకు విధులు కేటాయించడమైనదని ఆయన తెలిపారు. ఆ స్టాల్స్ కు వచ్చే బస్సులు వాటి నెంబర్లు, బస్సుల్లో ప్రయాణికుల యొక్క సంఖ్య వివరాలు అధికారులకు అందజేయడమైనదని, దాని ప్రకారంగా బస్సులో ప్రయాణించే వారికి భోజనము, పండ్లు, వాటర్ బాటిల్లను ఆసంఖ్య ప్రకారం ముందుగా బాక్స్ లను ఏర్పాటు చేసుకొని బస్సులలో అందించాలని, ఎక్కడా కూడా జాప్యం జరగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. పి 11 అని కాగితం అంటించిన బస్సులకు మాత్రమే భోజనం అందించాలని ఆయన అధికారులకు తెలిపారు. భోజన స్టాల్స్ వద్ద ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖకు ఆయన తెలిపారు. భోజన ప్యాకెట్లను ఎండలో ఉంచకుండా నీడ ప్రాంతంలో ఉంచాలని, అదేవిధంగా రాత్రి భోజనంనకు కూడా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. భోజన స్టాల్స్ వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. బస్సులోని ప్రయాణికులు అనారోగ్యమునకు గురైనచో వారిని దగ్గరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు తరలించేందుకు ఆరోగ్య కేంద్రాల సమాచారాన్ని తెలుసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, ప్రజలను వారి గ్రామాలకు సురక్షతంగా చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విఠలేశ్వర్, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులు మరియు 25 మండలాలకి కేటాయించిన కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి నూతన గర్భలయానికి తమిళనాడు నుండి వచ్చిన మెటీరియల్

**బాపట్ల,మే01,ప్రభాతవార్త:** బాపట్ల పట్టణంలో సూర్యలంక రోడ్డులో ఉన్న ఆంజనేయ స్వామి నూతన గర్భలయానికి సంబంధించిన సంపూర్ణంగా చెక్కబడిన తమిళనాడు నమ్మక్కల్ నుండి లారిలో వచ్చిన మెటీరియల్ ను బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ వద్ద నుంచి భారీ ర్యాలీ తో జై శ్రీ రామ్ నినాదాలతో శ్రీనివాస మహల్ సెంటర్, పోలేరమ్మ గుడి, గడియారస్థంభం స్టేట్ బ్యాంకు అమ్మవారి వద్ద పూజలు నిర్వహిస్తూ ఆంజనేయ స్వామి గుడి కమిటీ వారి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడి వరకు భక్తులందరూ ర్యాలీగా తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు విఖనస



మూర్తి నెమలికంటి హనుమంతరావు, పూసపాటి శ్రీకాంత్, కొలను మోహన్ మంచికంటి సాయి, వక్కలగడ్డ శ్రీనివాస్, కోట బ్రమ్మయ్య,మోదడుగు నరేష్ దుద్దుకూరి హనుమంతరావు, నాగదేవి ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు

## తెదేపాలో చేరిన చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన టిడిపి రాష్ట్ర నాయకులు

**చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాతాని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య సమక్షంలో గురువారం చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీలో చేరారు. కాగా చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావును టిడిపి రాష్ట్ర నాయకులు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.



## ప్రధాని నరేంద్ర మోడీ సభను జయప్రదం చేయండి : బిజెపి నియోజకవర్గ ఇన్‌చార్జి టి జయరామిరెడ్డి

**చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ నేడు అమరావతి పునర్నిర్మాణాన్ని ప్రారంభించేందుకు విచ్చేస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతి పరులు, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు



అందరూ సభలో పాల్గొని సభను జయప్రదం చేయవలసినదిగా బిజెపి నియోజకవర్గ సమన్వయకర్త టి జయరామిరెడ్డి గురువారం పార్టీకార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం రాష్ట్ర చరిత్రలోనే ఒక సువర్ణ లిఖితమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీనాయకులు ఉప్పాల భాస్కరరావు, ఆదిమూలం గురుస్వామి,కస్తూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అసిస్ట్ ఆధ్వర్యంలో 200మంది ఒంటరి మహిళలకు రూ3లక్షల విలువైన నిత్యావసర సరుకులు పంపిణీ

**చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ అసిస్ట్ మరియు హైదరాబాద్‌లోని కెఎన్ఎ సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని 200 మంది ఒంటరి మహిళలకు రూ 3లక్షలు విలువకలిగిన నిత్యావసర వస్తువులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసిస్ట్ అధినేత జాష్టి రంగారావు మాట్లాడుతూ మహిళలకు బియ్యం,కందిపప్పు,



నూనే, గోధుమపిండి ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ప్రతి నెలా కూడా క్రమం తప్పకుండా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెఎన్ఎ సంస్థ సభ్యులు ఆస్మా, అసిస్ట్ సంస్థ అసోసియేట్ డైరక్టర్ యం విష్ణుప్రియ, అసిస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం

**చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త:** కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం



తీసుకోవడం హర్షదాయకమని బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ జనగణనతోపాటు కులగణన కూడా చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంతకాలం కులగణన పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. 1931 తరువాత జనగణన చేయడం ఇదే మొదటిసారి అని అన్నారు. కులగణన చేయడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఏ కులాలు వారీగా లెక్కలు తెలిసిపోతాయని అన్నారు. దీనివలన ఓబిసి వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి నాయకులు కుప్పం కళ్యాణదుర్గారావు, అన్నపరెడ్డి లక్ష్మణ్, ముద్దపాటి సుబ్బారావు, గుమ్మా బాలకృష్ణ, మాచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి కళా పరిషత్ ఆధ్వర్యంలో నాటకోత్సవాలు

**వినుకొండ,మే1,ప్రభాతవార్త:** నందమూరి కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19,20,21 తేదిల్లో నాటకోత్సవాలు ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు ముత్తినేని గిరిబాబు, బొల్లా వెంకట కోటయ్య, నలబోతుల రామకోటేశ్వరరావులు గురువారం ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. 19వ తేది సోమవారం రెండు నాటికలు, 20 మంగళవారం మూడు నాటికలు, 21 బుధవారం మూడు నాటికలు ప్రదర్శించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం

**బాపట్ల,మే01,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను బాపట్లలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ సీపీఐ జెండాలను సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పలు ప్రదేశాల్లో ఆవిష్కరించారు. పలు చోట్ల రిక్షా యూనియన్‌లు, ఆటో యూనియన్‌ల ఆధ్వర్యంలో తప్పెట్లతో డీజే పాటలతో ఉత్సాహంగా ఉరకలెత్తి కార్యికుల ఐక్యత చాటారు. ఈ సందర్భంగా సింగరకొండ మాట్లాడుతూ ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు, కార్మికుల చారిత్రాత్మక పోరాటాలు,మహానేతల త్యాగాలు, కార్మికులు చెమట చుక్కలతో రక్తార్పణంతో సాధించుకున్న కార్మిక చట్టాలను రక్షించుకుందాం అని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల



అవలంభిస్తున్న వ్యతిరేఖ విధానాలపై మండిపడ్డారు. కార్మికులు కన్నెర్ర చేస్తే కాలిపోతారని హెచ్చరించారు. ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో కార్మికులు చేసిన పోరాటం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్మికుల్లో స్పూర్తి నింపిందన్నారు. కానీ నేటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రపంచ కార్మికుల దినోత్సవ స్పూర్తితో కార్మిక చట్టాల రక్షించుకునేందుకు సమరశీల పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజకవర్గం కార్యదర్శి సన్నమూరి శ్రీనివాసరావు, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి బక్క వెంకట రామకృష్ణారెడ్డి, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, ముత్తిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త కుల జనగణన అమలు సామాజిక న్యాయ ప్రక్రియలో శుభ పరిణామము

**బాపట్ల,మే01,ప్రభాతవార్త:** దేశవ్యాప్త కుల జనగణన అమలు సామాజిక న్యాయ ప్రక్రియలో శుభ పరిణామము అని సమాజ వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేథ శ్రీనివాసరావు అన్నారు. గురువారం సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయం నందు నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వము వచ్చే జనాభా లెక్కలలో కుల జనగణన కూడ లెక్కిస్తామని దానికి సంబంధించిన ఆమోదం తెలుపుట పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమాజ వాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఇతర పెద్దలతో కలిసి కేకు కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. మేథ శ్రీనివాసరావు



మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వము హామీ ఇచ్చిన విధంగా కుల జనగణన ప్రక్రియ సకాలంలో ఎటువంటి లోపాలు లేకుండా న్యాయస్థానాలలో రాజ్యాంగబద్ధంగా నిలబడే విధంగా, చారిత్రాత్మకంగా, రిజర్వేషన్లు అమలులోకి తీసుకువచ్చే విధంగా, అదే చిత్తశుద్ధితో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విలియం బూత్ కాలేజీ ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్ బీసీ బహుజన బదుగు బలహీన వర్గాల నాయకులు గండికోట వెంకట్రావు కాండ్రు శరత్ కుమార్ బోయిన సూరిబాబు కొమ్మన బోయిన ఫణి కుమార్ ఎర్రాకుల వాసు దర్శి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ కళాశాలలో మేడే ఉత్సవాలు

**బాపట్ల,మే01,ప్రభాతవార్త:** ఐకమత్యమే కార్మికుల బలమని కార్మికులు సంఘటితంగా పోరాడితే వారి హక్కుల సాధన సాధ్యమని బాపట్ల వ్యవసాయ కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్.ఆర్. కోటేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక వ్యవసాయ కళాశాలలో టైం స్కేల్ వర్కర్స్ యూనియన్ చే నిర్వహించబడిన ప్రపంచ కార్మిక దినోత్సవ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎనలేనిదని వారి సేవలను కొనియాడారు. మే డే స్ఫూర్తితో విశ్వవిద్యాలయ కార్మికులు అకుంఠిత దీక్షతో తమ సేవలను అందిస్తూ ఉన్నత



శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తొలుత మే డే పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఉద్యోగ విరమణ పొందిన 14 మంది కార్మిక సోదరులకు ఈ సందర్భంగా ఘన సన్మానాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ టైం స్కేల్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ సిహెచ్.బాబు ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి బి. అరవింద్, లైబ్రేరియన్ డాక్టర్ టి. శ్రీనివాసరావు, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జి సిఐటియు బాపట్ల యూనియన్ సభ్యులు కె. గంగయ్య, కె. రవి కిరణ్ పలువురు టైం స్కేల్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బాపట్ల డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**బాపట్ల,మే01,ప్రభాతవార్త:** సమస్యలు ఉన్నంతకాలం ప్రజలు పోరాడుతూనే ఉంటారని సి.పి.ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి మేకల.ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ,మాదాల నారాయణస్వామికాలనీ, డ్రైవర్స్ కాలనీ, పాండురంగాపురం రోడ్డులలో సుత్తి కొడవలి ఎర్రజెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుండి ఉద్యోగ కల్పనలో విఫలం అయ్యారన్నారు. స్కిల్ ఇండియా, స్టార్ట్ ఆఫ్ ఇండియా, స్టాండ్ ఆఫ్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా పేరుతో ప్రజలను ఆకర్షించే ఎన్ని నినాదాలు




ఇచ్చిన దేశంలో ప్రజలకు ఒరిగినది ఏమీ లేదని అన్నారు. భారతదేశంలో బడాపారిశ్రామిక వేత్తలు జాతీయ బ్యాంకుల నుండి తీసుకున్న 22 లక్షల కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేసిన ఘనత దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మరియు ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దే అని అన్నారు. అలాగే దేశంలో శ్రమజీవులకు, వివిధ చేతి వృత్తుల వారికి, చిరు వ్యాపారులకు, మినీ కిరాణా వ్యాపారులకు, ఇతర చిన్న వ్యాపారులకు, వ్యాపారాల నిమిత్తం మరియు జీవనోపాధి నిమిత్తం జాతీయ బ్యాంకులు, ప్రైవేట్, వివిధ ఫైనాన్స్ సంస్థలు ఇచ్చిన అప్పులను బడా పారిశ్రామికవేత్తలకు రద్దు చేసిన విధంగానే వీరి అప్పులను కూడా రద్దు చేసి వీరిని ఆదుకోవాలనీ వీరిని ఆత్మహత్యల వైపు పురిగొల్పవద్దని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు. జాతీయ బ్యాంకు ఖాతాల్లో మినిమం బాలన్స్ పేరిట 8500 కోట్ల రూపాయలు పేదల డబ్బులు ఉన్నాయని నివేదికలు వెల్లడిస్తున్నా ఆ నిధులను నిరుపేదల సంక్షేమానికి ఉపయోగించకపోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బాపట్ల నాయకులు పి. పోలమ్మ, బాపట్ల మండల అధ్యక్షులు కొండ.అన్నమ్మ, బాపట్ల డివిజన్ కార్యదర్శి ముప్పల.పల్లవి, ఎఐకెఎంఎస్ అధ్యక్ష కార్యదర్శులు బి.లాజరు,ఎమ్.విల్సన్ సహాయ కార్యదర్శి ఎస్‌కె అజిత, పివోడబ్ల్యు నాయకులు పి. లక్ష్మీ,పి.వెంకటేశ్వరమ్మ, ఎస్‌కె.నిల్ఫర్, బాపట్ల డివిజన్ ఐఎఫ్‌టియు అధ్యక్షులు సయ్యద్.హఫీజుల్లా, కార్యదర్శి భరత్ ,సహాయ కార్యదర్శి విజయ్, ప్రగతిశీల యువజన సంఘం నాయకులు నాగూర్ బీ, ఇంటి పని, వంట పని కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆబిద నూర్బాషా. బీబిజాన్, బాపట్ల డివిజన్ అరుణోదయ అధ్యక్ష కార్యదర్శులు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన పాఠశాలలను సమగ్రాభివృద్ధి చేయాలి: గిరిజన సంఘాల నాయకులు

**వినుకొండ,మే1,ప్రభాతవార్త:** గిరిజన గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి మెరుగైన విద్యను అందించాలని కోరుతూ గిరిజన సంఘాలకు చెందిన నాయకులు విష్ణు నాయక్, కోడావత్ మస్తాన నాయక్, దేవసోత్ వెంకటేశ్వర్లునాయక్, వాంకుడావత్ బాబునాయక్ తదితర నాయకులు ఏపీటిడబ్ల్యూ ఆర్ఈఐఎస్ గిరిజన గురుకుల సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎం. గౌతమి ఐఏఎస్‌ని కలిసి కోరారు. బొకేలు అందజేసి పూల మాలలు, శాలువాలతో సత్కరించి సన్మానించారు. గిరిజన విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు.



## సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన మున్సిపల్ కమీషనర్

**వినుకొండ,మే1,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ సుభాష్ చంద్రబోస్ తెలియజేశారు. పట్టణంలోని 27వ వార్డు కట్టకింద బజారు సచివాలయ పరిధిలోని డబ్బాసెంటర్ నందు సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకి నేరుగా వెళ్లి పెన్షన్లు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




## జన గణనతో పాటే సమగ్ర కులగణన
### కేంద్రమంత్రి మండలి నిర్ణయం పై హర్షం

**మంగళగిరి, మే1, ప్రభాతవార్త:** కుల గణన జరిపించడం ద్వారా సామాజిక న్యాయాన్ని గెలిపించేందుకు,ధర్మ యుద్ధం చేసిన ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ఎట్టకేలకు నేటితో విజయం సాధించారని గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ కొనియాడారు. స్థానిక మంగళగిరిలోని జిల్లా కార్యాలయంలో ఈసారి జరిపే జన గణనతో పాటే సమగ్ర కుల గణన జరుపుతామంటూ కేంద్రమంత్రి మండలి నిర్ణయించడాన్ని హర్షిస్తూ విజయోత్సవ సభ జరిగింది. ఈ సభలో పారేపల్లి మాట్లాడుతూ 1931 తర్వాత ఈ దేశంలో కుల గణన జరగలేదని,బీసీల సంక్షేమం అభివృద్ధి కోసం,అనేక దశాబ్దాలుగా "జన గణనతో పాటే సమగ్ర కులగణన" జరపాలని సంఘం అధ్యక్షులు కేసన నేతృత్వంలో అనేకసార్లు అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు, చట్టసభల సభ్యులకు, ప్రభుత్వ అధినేతలకు విజ్ఞాపన పత్రాలను ఇవ్వడం జరిగిందన్నారు. బీసీల సాధికారితకు కులగణన చేయడం అత్యంత కీలకంగా భావించి, శంకరరావు నేతృత్వంలో గల్లీ నుండి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఇటీవల ఏప్రియల్ 27న,ఇదే అంశంపై విజయవాడలో జరిగిన మహా ర్యాలీని పోలీసులు భగ్నం చేసి,మా అధినేత కేసన శంకరరావును,వృద్ధుడనే కనికరం కూడా లేకుండా, బలవంతాన లాక్కెళ్ళి,రోడ్డుపై ఈడ్చుకుంటూ, అడ్డదిడ్డంగా పోలీసు వ్యాన్ లో విసిరేసి,పోలీసు స్టేషన్ లో నిర్బంధించి,మా అధినేతల్ని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఇంత కర్కశంగా వ్యవహరించిన ఆంధ్ర పోలీసుల చర్యకు "కుక్క కాటుకు చెప్పు దెబ్బ"గా కేంద్ర ప్రభుత్వం మా ప్రధాన డిమాండును ఆమోదించడం సంతోషదాయకమన్నారు. అంతేగాక కాంగ్రెస్ కంటే మెరుగ్గాకులగణనను నిష్పాక్షికంగా జరిపించి, ఓబీసీలకు సామాజిక న్యాయాన్ని అందిస్తామంటున్న కేంద్ర మంత్రులకు ధన్యవాదాలన్నారు. మా అధినేత కేసన శంకరరావు నేతృత్వంలో సాగించిన నిరంతర పోరాటాల ఫలితంగా కేంద్రం దిగివచ్చి,కుల గణనకు సిద్ధపడడం యావత్ భారతీయ బీసీ సమాజం హర్షా మోదాలు తెలియజేస్తుం దన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వం ప్రతి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుల నేతృత్వంలో,కేసన శంకరరావు ప్రధాని నరేంద్ర మోడీ ల 23 సైజు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచుకుంటూ, మేళ తాళాలతోయువత నృత్యాలు కేరింతలతో సంబురాలు జరుపుకోవాలని పిలుపునిచ్చిందన్నారు. అందుకే ఈరోజు కుల గణనకు కేంద్రం సిద్ధపడిన శుభవేళ,కేసనకు మోడీకి పాలాభిషేకం చేసి,మా ఆనందహేళను పంచుకునేలా సంబురాలు జరుపుకుంటున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు ఉడత శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి తిరువీధుల కిరణ్,యువజన అధ్యక్షులు ఆలా శివాజీ, జిల్లా ఉపాధ్యక్షులు జంజనం వరప్రసాద్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జి జయలక్ష్మి ,దానా గౌడ్ పలువురు బీసీ నేతలు పాల్గొని తమ హర్షాతిరేకాలను తెలియజేశారు.



## ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో మేడే వేడుకలు

**గుంటూరుకార్పొరేషన్,మే1,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యాలయంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మికులు ఎమ్మెల్యేకు ఖాకీ చొక్కాను బహుకరించగా, దానిని ఎమ్మెల్యే ధరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, అమర్ నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవి చంద్ర యాదవ్, సింహాద్రి కనకాచారిలు కార్మికులకు స్వీట్లు తినిపించి, శాలువాలు కప్పి "మే డే శుభాకాంక్షలు" తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ... తమ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ, పరోక్షంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములౌతున్న భాగస్వాములౌతున్నా ప్రతి ఒక్క కష్టజీవికి శుభాకాంక్షలు. తరతరాలుగా కష్టజీవి శ్రమతోనే ఈ ప్రపంచంలో సంపద సృష్టి జరుగుతున్నదని, మహోన్నతమైన విశ్వమానవ సౌధానికి శ్రమజీవుల త్యాగాలే పునాది రాళ్లని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. కార్మిక కర్షక సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదాని గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆటో స్టాండ్ గౌరవ అధ్యక్షులు షేక్ మీరావలి (బుడే) అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో టి. యన్. టి . యూసి నేతలు గుంటుపల్లి శేష గిరి రావు, మదమంచి శ్రీనివాస్, ప్రభు దాస్ తదితరులు పాల్గొన్నారు.





## కార్మిక చట్టాలు మరింత సమర్థవంతంగా అమలు జరగాలి

**గుంటూరు విద్య,మే 1,ప్రభాతవార్త :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికచట్టాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స ్వరాా ్ణంధ్ర ఎమ్మారి ్పఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ కోరారు.మే డే సందర్భంగా స ్వరాా ్ణంధ్ర ఎమ్మార్పిఎస్ కార్యాలయంలో మే డే వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా ఏసుబాబు మాదిగ మాట్లాడుతూ ప్రపంచంలో ఏ మూలనైనా తమ రెక్కల కష్టంతో పనిచేసే వారందరూ కూడా కార్మికులనేని పేర్కొన్నారు.అలాంటి కార్మికులకు పనికి తగ్గట్టుగా వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.మే డే ఒక చారిత్రాత్మక దినమని గుర్తుచేశారు.చికాగోలోఉన్న కొంతమంది కార్మికులు రక్తతర్పణం చేసి కేవలం వారి దేశంలో ఉండే కార్మిక వర్గానికే కాకుండా,ప్రపంచమంతటికి కొత్త వెలుగులు అందించారన్నారు.1923లో మొదటిసారి భారతదేశంలో మే డే ను పాటించడం జరిగిందన్నారు.ట్రేడ్ యూనియన్ లు ఏర్పాటు వలన కార్మికవర్గంలో చైతన్యం పెరిగిందన్నారు.1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్,లిబరలైజేషన్,గ్లోబలైజేషన్ పరిణామల వలన అసంఘటిత కార్మిక వర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడం లేదని ఏసుబాబు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు మక్కెన ప్రభాకర్ మాదిగ,నగర అధ్యక్షులు సుబ్బయ్య మాదిగ,నగర ఉపాధ్యక్షులు గూడూరు విజయ మాదిగ,వన్‌టౌన్ అధ్యక్షులు బల్లారపు శ్యామ్ మాదిగ,ఉపాధ్యక్షులు ఆరుమళ్ళ చెంచు మాదిగ,టూ టౌన్ అధ్యక్షులు ఏసుబాబు మాదిగ మహిళా అధ్యక్షురాలు శివమ్మ ఉపాధ్యక్షులు కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షమే కూటమి ప్రభుత్వం : ఎమ్మెల్యే జూలకంటి

**మాచర్ల, మే 1 ప్రభాతవార్త:** కార్మికుల పక్షమే కూటమి లక్ష్యమని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా అన్ని రంగాల కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కార్మిక వ్యతిరేక విధానాలను రద్దు చేసి వారికి వెన్నుదన్నుగా నిలబడేలా కొత్తరకం పాలనకు శ్రీకారం చుట్టారని ఆయన పేర్కొన్నారు. నాలా చట్టం రద్దు చేసి, ఉచిత ఇసుక విధానాన్ని తీసుకురావడం ద్వారా భవన రంగ కార్మికులతోపాటు ఆధారిత రంగాల కర్మికులను సైతం ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని స్పష్టం చేశారు. 175 నియోజక వర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు తీసుకొచ్చి అన్ని ప్రాంతాల్లో పారిశ్రామిక తోడ్పాటునిచ్చి పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని వెల్లడించారు.



## క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు
### -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్

**గుంటూరుతూర్పు.మే1,ప్రభాతవార్త :** క్రీడలు వ్యాయామానికే కాదని కెరీర్ కు మార్గదర్శకంగా కూడా నిలుస్తాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గత ప్రభుత్వంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులకు పే అండ్ ప్లే విధానాన్ని అమలు చేశారని, ప్రస్తుతం 20 రకాల ఈవెంట్లకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. గుంటూరులోని బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంపును ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమ్మర్ కోచింగ్ క్యాంపు ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు క్రీడా నైపుణ్యం పెరుగుతుందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో క్రీడా పాలసీ తీసుకొచ్చారని తెలిపారు. క్రీడా రంగలో నైపుణ్యం సాధించిన వారికి 3 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారని చెప్పారు. అమరావతి రాజధానిలో అంతర్జాతీయ క్రీడా మైదానం నిర్మాణంతోపాటు గుంటూరులోని బ్రహ్మానంద రెడ్డి స్టేడియం అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులతో అభివృద్ధికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. సమ్మర్ క్యాంపు ద్వారా 20 రకాల క్రీడల్లో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. తద్వారా శిక్షణ అనంతరం కూడా ఆయా క్రీడల్లో యువత ఆసక్తి కనబరుస్తారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 3 శాతం రిజర్వేషన్ ద్వారా క్రీడా రంగానికి ఉజ్వల భవిష్యత్తు రానుందని చెప్పారు. బీఆర్ స్టేడియంలో సమ్మర్ క్యాంపు చేపట్టిన నిర్వాహకులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అభినందనలు చెప్పారు. తల్లిదండ్రులు విద్యార్థులు ఏ రంగంలో ఆసక్తిగా ఉన్నారో గుర్తించాలని సూచించారు. అప్పుడు వాటిలో శిక్షణ అందిస్తే.. వారు ఉన్నతంగా రాణిస్తారని సూచించారు. సమ్మర్ క్యాంపుల ద్వారా విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి సంవత్సరం ఈ సమ్మర్ క్యాంపులు ద్వారా ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని, ఇప్పుడు కూడా విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం క్రీడలకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. ఇది దేశ చరిత్రలోనే ఒక గొప్ప అధ్యాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ డి ఓ నరసింహారెడ్డి, గుంటూరు డిస్టిక్ ఒలంపిక్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వర రెడ్డి, వేణుగోపాల్ రావు, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, మీరావలి, ఇర్రి సాయి, అఫ్రోజ్ ఖాన్, వెంకటేశ్వరరావు, యాజ్ తదితరులు పాల్గొన్నారు.



## నవోదయం-2.0పై మండలస్థాయి సమీక్ష

**మాచర్లటౌన్, మే 1 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నాటుసారా నిర్మూలనకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి కమిటీ సమీక్ష సమావేశం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో జరిగింది. కమిటీ సభ్యులు తహశీల్దారు కిరణ్, ఫారెస్టు ఆఫీసర్ విజయలక్ష్మి, మాచర్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణలు సమీక్షలో పాల్గొన్నారు. నాటుసారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కమిటీలుగా ఏర్పడి గ్రామాల్లో నాటుసారా నిర్మూలనకు కృషి చేయాలన్నారు. మాచర్ల మండలాన్ని నాటుసారా రహిత మండలంగా ప్రకటించుకోవవాలని, అందుకోసం పాత ముద్దాయిలపై నిఘా ఏర్పాటు చేశామన్నారు. నాటుసారా తయారీకి ముడి సరకు బెల్లం కొనుగోలు, అమ్మకాలు క్రమబద్ధీకరిస్తూ నిరంతర నిఘా ఏర్పాటు చేయాలన్నారు. అటవీ భూముల్లో నాటుసారా కాస్తే ఎక్సైజ్ చట్టాలతోపాటు అటవీ చట్టాలు కూడా అమలు పరుస్తామన్నారు. నవోదయం-2.0 కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రజలు సహకరించాలని, నాటుసారాకు సంబంధించి సమాచారం ఉన్నట్లయితే 8555966363 ఫోన్‌నంబరులో తెలియజేయాలని తెలిపారు.



## ఘనంగా మేడే వేడుకలు
### ఖాకీ దుస్తుల్లో ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, మే 1 ప్రభాతవార్త:** ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను పిడుగురాళ్ల పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ కార్యాలయం నుంచి షాదీఖానా వరకు భారీ ర్యాలీ జరిపారు. ఈర్యాలీని గురజాల శాసన సభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం పిల్లుట్ల రహదారిలోని షాదీఖానా ఎదురుగా ఏర్పాటు చేసిన టీఎన్‌టీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఖాకీ దుస్తులు ధరించి కార్మికుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం కార్మికులకు ఖాకీ దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నేతలు, కూటమి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



## పింఛన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, మే 1 ప్రభాతవార్త:** పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. పట్టణంలోని 11వ వార్డుకు చెందిన పెన్షన్‌దారులకు పింఛన్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, పింఛన్‌దారులు, కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## కొల్లూరులో ఘనంగా మేడే వేడుకలు

**కొల్లూరు, మే 1 (ప్రభాతవార్త) :** మండల కేంద్రమైన కొల్లూరు బస్టాండ్ సెంటర్లో గురువారం మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జెండాలను ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని పోతార్లంక, తోకలవానిపాలెం, అనంతవరం గ్రామాలలో మేడు వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి వేములపల్లి వెంకట్రామయ్య, పంతగాని నాగమల్లేశ్వరరావు, బొనిగల సుబ్బారావు, తోడేటి సురేష్, పిల్లి మరియరావు, రిక్షా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కాలంరాజు, రాజేష్, పంచాయితీ వర్కర్స్ శ్రీను, జ్యోతి, అంగన్‌వాడీ హెల్పర్స్ నళిణీ, యుటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతవరంలో రాంబాబు, పోతార్లంకలో పంతగాని నాగమల్లేశ్వరరావు, గహతోకలవానిపాలెం సర్పంచ్ టి.కృష్ణమోహన్, సిపిఎం పార్టీ జెండాలు ఎగురవేశారు.



## సాహితీ జగత్తులో శ్రీశ్రీ రచనలు అజరామరం

**గుంటూరు కల్చరల్, మే 01,ప్రభాతవార్త :** ఆధునికాంధ్ర సాహిత్యంలో అభ్యుదయ యుగానికి నాంది ప్రస్థావన చేసిన మహాకవి శ్రీశ్రీ అని సాహితీ జగత్తులో ఆయన రచనలు అజరామరంగా నిలిచి పోతాయని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మహాకవి శ్రీశ్రీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కవులు,సాహితీవేత్తలు నివాళులర్పించారు.సాహితీవేత్త ముప్పాళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ధనిక స్వామ్య దురాశ పశాచికి బలై అలా ్లడుతున్న పేదల వాణిని వినిపింపచేసిన విప్లవకవి శ్రీశ్రీ అన్నారు.కవి జమదగ్ని మాట్లాడుతూ మహాప్రస్థానం మరోప్రపంచం,చరమరాత్రి,ఖడ్గసృష్టి,అనంతం లాంటి రచనలు శ్రీశ్రీ ప్రతిభకు పాండిత్యానికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు.రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అభ్యుదయ రచయితల సంఘం స్థాపనలో విప్లవ రచయిత ల సంఘం లో శ్రీశ్రీ చురుకైన పాత్ర పోషించాడన్నారు.సభలో రాజశేఖర్,సాయిబాబు,రామకృష్ణారెడ్డిలు శ్రీశ్రీ కవితలను సినీగేయాలను ఆలాపించారు

## క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు విశేష స్పందన

**గుంటూరు విద్య,మే 1,ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో డి వైన్ హెల్త్ కేర్ నెల్లూరు,ఓమేగా హెల్త్‌కేర్ సంయుక్తంగా నిర్వహించిన వర్చ్యువల్ కా ్యంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ -2క25 ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుండి 67మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు.కార్యక్రమానికి డి వైన్ హెల్త్‌కేర్ నెల్లూరు కోఫౌండర్ విజయన్ శేఖర్ విద్యార్థులకు ట్రైనీ మెడికల్ కోడర్ ఉద్యోగాల కొరకు ఆన్‌లైన్ ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించారు.ఎంపికైన వారికి 15రోజుల్లో జాబు ఆఫర్ పంపనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు,కార్యదర్శి డాక్టర్ ఎస్ మధుసూధనరావు లు పాల్గొని డి వైన్ హెల్ ్తకేర్ నెల్లూరు కోఫౌండర్ విజయన్ శేఖర్ ని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.సీతారామయ్య,డాక్టర్ ఎ.ప్రత్యూష,ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మశ్రీనివాసరావు,సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర కులగణనను స్వాగతించిన జ్యోతి చైతన్య సేవా సంఘం నాయకులు

**చిలకలూరిపేటటౌన్,మే1,ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సమగ్ర కులగణన చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని, ఎంతో కాలంగా ఎదురుచూస్తూన్న సమగ్ర కులగణన, జనగణన నిర్ణయం తీసుకోవడంతో బీసి సంఘాల ఎదురుచూపులు పూర్తయ్యాయని నాయకులు ఉప్పాల భాస్కరరావు అన్నారు. గురువారం కళామందిర్ సెంటర్‌లో గల సేవా సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన వలన బీసి కులాలకు వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు రావడానికి అవకాశం ఉందని ఎప్పుడో బ్రిటీష్ కాలంలో 1931లో జనగణన జరిపారని నేటికి 94 సంవత్సరాల కాలంగా బీసి కులాలు ఇందుకోసం ఎదురుచూస్తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో బీసి ఐక్యవేదిక అధ్యక్షుడు మద్దుల వెంకటకోటయ్య,కస్తూరి వెంకటేశ్వర్లు,తెప్పలి కాసులు, పోలూరి ఆంజనేయులు, ఉప్పాల మునీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించిన ఏఐటియుసి నాయకులు

**చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏఐటియుసి అనుబంధ సంస్థ టిడ్కో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మేడే జెండాను పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది రావిపాటి వెంకటేశ్వరరావు (ఆర్వి) ఆవిష్కరించారు. అదేవిధంగా కెబి రోడ్‌లో భవననిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో అరుణ పతాకాన్ని నాయకులు ఎగురవేసి మేడే శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమాలలో ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు పేలూరి రామారావు, నియోజకవర్గ మాజీ సిపిఐ ఇన్‌చార్జి నాగభైరు రామసుబ్బాయమ్మ, సిపిఐ నాయకులు కామ్రేడ్ నాయుడు శివకుమార్, బొంతా భగత్‌సింగ్, తూబాటి సుభాని మేస్త్రి, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు క్రిష్ణ మరియు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



## అరుణ పతాకాలను ఆవిష్కరించిన సిపిఐ నాయకులు

**చిలకలూరిపేట,మే1,ప్రభాతవార్త:** ప్రపంచ కార్మికుల దినోత్సోవాన్ని పురస్కరించుకొని సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాలలో గురువారం నాయకులు ఆరుణ పతాకాలను ఆవిష్కరించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, గాంధీపార్క్ ఎదుట పలు ప్రాంతాలలో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ ఇన్‌చార్జి కార్యదర్శి తాళ్లూరి బాబూరావు మాట్లాడుతూ 8గంటల పనికావాలని, బానిసత్వం నుండి విముక్తి, పెట్టుబడిదారీ ఆర్థిక దోపిడి కి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడి హక్కులు సాధించుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని,ఏఐటియుసి ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, యం వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున్, కాసా సాంబయ్య, తూబాటి సుభాని మేస్త్రి, తాడిబోయిన సాంబయ్య, కొమరగిరి చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి భీమాయోజన పథకాను సద్వినియోగం చేసుకోవాలి : యంపిడిఓ స్వరూపరాణి

**నాదెండ్ల,మే1,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి భీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాదెండ్ల యంపిడిఓ స్వరూపరాణి కోరారు. గురువారం ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను ఆమె కలసి ప్రధానమంత్రి భీమా యోజన పథకం ప్రయోజనాలు వారికి వివరించారు. పనులు చేసే ప్రదేశాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్సకు అవసరమయ్యే మందులు, మంచినీటి సదుపాయం గురించి వారికి వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ కార్యలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజధాని పున:నిర్మాణ కార్యక్రమానికి తరలిరండి: యాగంటి

**మాచర్ల, మే 1 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి దేశ ప్రధాని నరేంద్రవమోదీ, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించనున్న నేపథ్యంలో లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని తెదేపా సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా అభివృద్ధిలో రైతులను భాగస్వాములు చేస్తూ ప్రపంచస్థాయి రాజధాని అమరావతి మేటి విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో పునర్నిర్మాణం కానుందన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువకులు, మాచర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి, మండలాల నుంచి, పట్టణం నుంచి వేలాదిగా తరలివచ్చి రాజధానికి మద్ధతుగా నిలబడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యాగంటి మల్లికార్జునరావు పిలుపునిచ్చారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చెస్ పోటీలు

**మాచర్ల, మే 1 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా చెస్ డెవలప్‌మెంట్ అసోసియేషన్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా అండర్-9 చెస్ జట్ల ఎంపిక పోటీలను మాచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన మాగ్నస్, నీల్ ప్రజ్వాన్, బాలికల విభాగంలో రుత్వికరెడ్డి, శ్రీవిహారిక ఈ నెల 3, 4 తేదీల్లో విజయవాడలో జరిగే అండర్-9 రాష్ట్రస్థాయి పోటీల్లో పల్నాడు జిల్లాకు ప్రాతినిథ్యం వహిస్తారని పల్నాడు చెస్ అకాడమీ కోచ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ యన్.హరీష్ చంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ చిన్నతనం నుంచే చదరంగం నేర్చుకోవడం వల్ల ప్రతి పని మీద ఏకాగ్రత అనేది ఉంటుందని, తద్వారా చదువు కూడా సులభతరంగా అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు వారికి నచ్చిన విభాగాల్లో ఆటలు, పాటలు, క్రీడల్లో పాల్గొనడం ద్వారా అనుకున్న గోల్ సాధించగలరని తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ కోచ్ కిరణ్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ యన్.హరీష్‌చంద్ర, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమం,అభివృద్ధి ఫలాలు

## -గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్



**గుంటూరుతూర్పు,మే1,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పేదల సంక్షేమ ప్రభుత్వం కొనసాగుతున్నట్లు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 13వ డివిజన్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. నిరుపేదల లబ్ధిదారులకు స్థానిక నేతలతో కలిసి పెన్షన్లు ఎమ్మెల్యే నసీర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పెన్షన్ ఒకేసారి నాలుగు వేలకు పెంచి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. అంతేకాక ఇంటి వద్దకే ఒకటో తేదీ తెల్లవారుజాము నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సమర్థవంతం గా అందిస్తున్నా మని తెలి పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా అనేక వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని ముఖ్యంగా వృద్ధులకు వికలాం గులకు నిరుపేదలకు ప్రభుత్వ సహాయంతో మరింత ఆత్మ స్థైర్యంగా జీవించగలుగు తున్నారని ఎమ్మెల్యే నసీర్ తెలిపారు. అంతేగాక ఈనెల ఒకటో తేదీ నుండి డిసెంబర్ 2023 నుండి 2024 అక్టోబర్ మధ్యన పెన్షన్ పొందుతూ చనిపోయిన భర్తల స్థానంలో భార్యలకు పెన్షన్ అందించే విధంగా చర్యలు తీసుకున్నామని ఈరోజు సుమారు రాష్ట్రవ్యాప్తంగా 89 వేల మందికి స్పౌజ్ పెన్షన్లు అందించనున్నామని తెలిపారు. రోజు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సుమారు 98 పెన్షన్ పంపిణీ జరిగిందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సంకురి శీను, చిన్న బుజ్జి, చల్ల ఆంజనేయ ప్రసాద్, చైతన్య, మీరా, బాజీ, నజీర్, సత్యం, చౌదరి శీను, తదితరులు పాల్గొన్నారు.

# 4న నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్టు

## --180 ప్రశ్నలు 720మార్కులు -3 గంటల వ్యవధి

గుంటూరు విద్య,మే 1,ప్రభాతవార్త : నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్ స్ టెస్ట్ (నీట్ యూజి 2025) మే 4వ తేదిన గుంటూరు జిల్లాలోని 16పరీక్షా కేంద్రాల్లో జరగనుంది.అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశారు.ఈ పరీక్షకు 4250మంది హాజరు కానున్నారు.గురువారం నుంచి ఆయా అభ్యర్థులకు అడ్మిట్‌కార్డులు విడుదలయ్యాయి.4వ తేదిన మధ్యాహ్నం 2నుంచి 5గంటల వరకు పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో జరగనుంది.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఈ పరీక్ష నిర్వహిస్తుంది.గుంటూరు జిల్లా నీట్ పరీక్షల కోఆర్డినేటర్‌గా గుంటూరు నల్లపాడు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ వ్యవహరిస్తున్నారు.ఎంబిబిఎస్,బిడిఎస్ కోర్సుల్లో చేరి వైద్య విద్యను అభ్యసించడానికి ఈ పరీక్ష కొలమానం.దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కళాశాలల్లో సీట్లను ఈ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు పొందిన మార్కుల స్కోరును బట్టి భర్తీ చేస్తారు.జిల్లాలో ఇప్పటికే అధికారులు చురుగ్గా ఏర్పాట్లు పూర్తి చేశారు. భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం,బోటనీ జువాలజీలలో ఒక్కొక్క సబ్జెక్టు నుండి 45ప్రశ్నలు చొప్పున 180ప్రశ్నలు మల్టిపుల్ చాయిస్ విధానంలో ప్రశ్నాపత్రంగా ఉంటాయి.ఒక్కొక్క జవాబుకు 4మార్కులు కేటాయిస్తారు.తప్పుగా గుర్తించిన జవాబుకు ఒకమార్కు తగ్గిస్తారు.దేశవ్యాప్తంగా లక్ష వరకు ఎంబిబిఎస్ సీట్లు,28వేల వరకు బిడిఎస్ సీట్లు ఈ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగానే భర్తీ చేయబడతాయి.గత ఏడాది నీట్ పరీక్షల దృష్ట్యా ఈసారి అధికారులు అత్యంత పకడ్బందీగా పరీక్ష నిర్వహణను చేపట్టారు.పరీక్షా కేంద్రాల ఎంపికలో కూడా ప్రైవేటు పాఠశాలలను కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా ఎంపికచేయలేదు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ 100శాతం అప్రమత్తతతో పరీక్ష నిర్వహణపై దృష్టి పెట్టింది.అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోనికి ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1.30వరకు అనుమతిస్తారు.అడ్మిట్‌కార్డు ఫోటో, ఐడి కార్డు ఆయా అభ్యర్థులు తీసుకొని వెళ్ళాలి. పరీక్షా కేంద్రంలోనే పెన్నులు ఇస్తారు.జీన్ ప్యాంట్ లాంటి వస్త్రాలు ధరించరాదు.సాధారణ దుస్తుల్లోనే పరీక్షకు హాజరు కావాలి.టోపీలు,సన్ గ్లాసులు నిషిద్ధం.ముఖ్యంగా విద్యార్థినులు ముక్కు పుడకలు ధరించడం,చెవి దిద్దులు ధరించడం చేతులకు గాజులు సహా ఎటువంటి ఆభరణాలు ధరించరాదు.స్మార్ట్ వాచీలు, సాధారణ వాచీలు ఎలక్ట్రానిక్ వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో పరీక్షా కేంద్రంలోనికి అనుమతించేది లేదని పరీక్ష నిర్వాహకులు పేర్కొన్నారు. అభ్యర్థులు ఒక్కరోజు ముందుగానే పరీక్షా కేంద్రాన్ని పరిశీలించుకొని నిర్దిష్ట సమయానికి పరీక్షా కేంద్రంలోనికి చేరుకోవడం ద్వారా ఆలస్యాన్ని నివారించుకోవచ్చని అధికారులు ఆయా అభ్యర్థులకు సూచించారు.

# కార్మిక వర్గం హక్కుల కోసం ఉద్యమించాలి

## - సీఐటీయూ నాయకులు ములకా శివసాంబిరెడ్డి



**కొల్లిపర,మే 1 ప్రభాతవార్త:** పుచ్చలపల్లి సుందరయ్య మేడే స్ఫూర్తితో కార్మిక వర్గం హక్కుల కోసం ఉద్యమించాలని సీఐటీయూ నాయకులు ములకా శివసాంబిరెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రం కొల్లిపర గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా జెండాను సీఐటీయూ మండల అధ్యక్షురాలు ముకిరి జయప్రద అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.మండల కార్యదర్శి కోటా చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీఐటీయూ జిల్లా నాయకులు శివసాంబిరెడ్డి మాట్లాడుతూ శ్రమజీవుల ఏకైక పండుగ మేడే అని,ఆ స్ఫూర్తే శ్రమ దోపిడికి విముక్తి మార్గమని తెలిపారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని..ఉద్యోగ భద్రత కల్పించాలని..పంచాయతీ కార్మికులకు టెండర్ విధానం రద్దు చేసి పర్మినెంట్ చేయాలని సీఐటీయూ పోరాడుతుందన్నారు.కార్మికవర్గ ఐక్యతతోనే హక్కులు సాధ్యపడుతుందని చెప్పారు.సిఐటియు మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మిక..కర్షక ఐక్యత కోసం సీఐటీయూ కృషి చేస్తుందన్నారు.ఎన్నో సంవత్సరాల నుండి ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించిన హక్కుల రక్షణకు కార్మికులందరూ అప్రమత్తమై పోరాడాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో సుందరరావు,షేక్ భాషా అజారుద్దీన్,మల్లో రమేష్,బత్తుల సుబ్బారావు,మల్లీశ్వరి,సంతోషకుమారి,తిరుపతమ్మ వనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనేక ప్రాంతాల్లో కార్మిక జండాలు ఎగరేసిన ఎమ్మెల్యే...

**గుంటూరుతూర్పు,మే1,ప్రభాతవార్త:** శ్రమకు గౌరవం ఇవ్వడం మన ప్రగతికి పునాది వేయడమేనని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మే డే సందర్భంగా గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో కార్మిక దినోత్సవ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ



కార్మికుల చెమట చుక్కల నుంచి ఆవిర్భవించిందని తెలిపారు. కార్మిక, కర్షకుల కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. అదే ఆశయాలతో సీఎం చంద్రబాబు నాయుడు కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని ఆటోనగర్ కార్మికుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. కార్మికులకు ఆకలి కష్టాలను తీర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి 5రూపాయలకే భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఆటోనగర్ లో ఉండే కార్మికుల కోసం ఆటోనగర్ లో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరామని త్వరలోనే ప్రభుత్వ సహకారంతో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జాగర్లమూడి శ్రీనివాస్, కోటా పిచ్చిరెడ్డి, మహాకాళి నరసింహారావు, రాఘవేంద్ర,జానీ, శీను నాయక్, హుస్సేన్, రబ్బాని, అన్వర్, కొడకల్లా సత్యం, మరియు వివిధ ఆటో స్టాండ్ కార్మికుల అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# సిహెచ్ మస్తానయ్యకు అభినంద సత్కారం

**గుంటూరు కల్చరల్,మే 01,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరసా ్వమి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆలయ కమిటీ అధ్యక్షులు,ఆధ్యాత్మికవేత్త ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళారత్న పురస్కారం అందుకున్న సిహెచ్ మస్తానయ్యకు అభినంద సత్కార సభ జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రముఖ వ్యాపారవేత్త మర్రెడ్డి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.అతిథులుగా విశ్వయోగి విశ్వంజీ మహారాజ్,ఆధ్యాత్మికవేత్త సముద్రాల రామానుజాచార్యులు,ఆధ్యాత్మిక వేత్త గుదిమెళ్ళ శ్రీకూర్మానాధస్వామి,ఆలయ ఉపాధ్యక్షులు లంకా విజయబాబు,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు,విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య తదితరులు పాల్గొని సిహెచ్ మస్తానయ్య ను ఘనంగా సత్కరించారు.

# నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు పూనూరి గౌతమ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ గజ్జల



**సత్తెనపల్లి, మే 1 ప్రభాతవార్త :** నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు పూనూరి గౌతమ్‌రెడ్డిని గురువారం సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ గజ్జల గౌతమ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. అలాగే కొద్దిసేపు వారు రాజకీయ పరిస్థితులపై ముచ్చటించారు. డాక్టర్ గజ్జల వెంట పలువురు వైకాపా నేతలు ఉన్నారు.

# కార్మికులకు అండ ఏఐటియుసి జెండా

**పెదకూరపాడు, మే 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లగడపాడు గ్రామంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ గురువారం నిర్వహించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి



ఏఐటియుసి గౌరవాధ్యక్షులు మునుగోటి శ్రీనివాసరావు పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు అండగా ఏఐటియుసి ఉంటుందన్నారు. ఈ కార ్యక్రమంలో లగడపాడు శాఖ సిపిఐ నాయకులు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మేడే వేడుకలు

**అమరావతి, మే 1 ప్రభాతవార్త :** ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అనే నినాదంతో ప్రపంచ కార్మికుల హక్కుల పరిరక్షణ దినంగా 12 గంటల నుండి 8 గంటలకు కుదించబడిన కార్మికుల సమైక్య ఉద్యమ మేడే పర్వదినాన్ని గురువారం నిర్వహించారు. దేశ



వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటూ పండుగ వాతావరణంలో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర ్వహించుకుంటున్న కార్మికులందరికీ సిపిఐ తరపున పల్నాడు జిల్లా కార్యవర్గసభ్యులు బైరాపట్నం రామకృష్ణ విప్లవ అభినందనలు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన అమరావతిలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ జెండా ఆవిష్కరణ అనంతరం అమరావతిలోని సత్తెనపల్లి క్రాస్‌రోడ్డు వద్ద అమరావతి ఆటో వర్కర్స్ యూనియన్ మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదదేశంలోనే చికాగో నగరంలో 8 గంటల పని దినాన్ని సాధించుకునేందుకు కార్మికుల హక్కుల పరిరక్షణ దినంగా పాటించేందుకు సాగిన సుదీర్ఘ ఉద్యమంలో అమరులైన కార్మికుల రక్తంతో తడిసిన ఎర్రని జెండా మేడే జెండాగా ఆవిష్కరించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నందిగం సుధాకర్, పి.శ్రీనివాసులు, మేడే జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బెజ్జ వేదాంతం, ప్రభుదాస్, లూథియా యు.గోపి, శ్రీను, కె.మంత్రాలు, పి.నాగేశ్వరరావు, పి.నాగరాజు, నూకలరావు, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, మే 1 ప్రభాతవార్త :** మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వరస్వామి వారి ప్రతిష్ఠ మహోత్సవ



కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. రాష్ట్ర ప్రజలకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నా వెంట వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో చంద్రన్న వెలుగులు నింపారు

## -చీఫ్‌విప్ జీ.వీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన

వినుకొండ,మే1,ప్రభాతవార్త: సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాజిక పింఛన్లు రూ. 4వేలుకు పెంచి ఇవ్వడం దేశంలో ఒక చారిత్రక ఘట్టం అని చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. గురువారం బొల్లాపల్లి మండలం పేరూరుపాడు



గ్రామంలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చీఫ్‌విప్ జీ.వీ, మాజీ ఎమె ్మల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి స్వయంగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు నేరుగా ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. వారితో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలు బాగోగులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీ.వీ, మక్కెనలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల అభ్యున్నతికి నిరంతరం పని చేస్తుందన్నారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో సామాజిక పింఛనుదారులు, ప్రజలు దారుణంగా మోసపోయారన్నారు. జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు తమ ప్రభుత్వం పింఛన్లు పెంచి పేదల జీవితాల్లో చంద్రన్న వెలుగులు నింపారన్నారు. పేదలకు అండగా ఉండే ప్రభుత్వం తమదన్నారు. సంక్షేమం-అభివృద్ధి రెండు కళ్ళగా సీఎం చంద్రబాబు పాలన చేస్తున్నారన్నారు. అమరావతి రాజధాని పున:శంకస్థాపన కార ్యక్రమానికి ప్రజలు వేలాదిగా హాజరై పీఎం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టవల్స్ పంపిణీ

**గుంటూరు కార్పొరేషన్,మే1,ప్రభాతవార్త :** మే డే సందర్భంగా ప్రజారోగ్య కార్మికులకు మానవత స్వచ్ఛంద సంస్థ టవల్స్ అందించడం అభినందనీయమని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ అన్నారు.



గురువారం మే డేని పురస్కరించుకుని కమిషనర్ గారి క్యాంప్ కార్యాలయంలో మానవత స్వచ్ఛంద సంస్థ టవల్స్ అందించింది.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నిరంతరం ప్రజారోగ్య రక్షణకు పాటుపడే కార్మికులను గుర్తించి వారికి టవల్స్ ఇవ్వడం అభినందనీయమన్నారు. మే డే కార్మికుల హక్కుల దినోత్సవమని, గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి నెల 3వ గురువారం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా, ఇతర అలవెన్స్ లను వేగంగా అందించడానికి ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ చైర్మన్ పి.రమేష్, అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, సతీష్, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి, బిఎస్పీ నాయకులు వాసు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సత్తెనపల్లి శ్రీవారి 55వ వార్షిక కళ్యాణ మహోత్సవం

**సత్తెనపల్లి, మే 1 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గల అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి దేవాలయంలో గురువారం 55వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శ్రీవారిని శోభాయమానంగా అలంకరించి



పాంచరాత్ర ఆగమోక్తం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ శ్రీ చిత్రకవి శ్యాము ఆచార్య రామానుజ స్వామి తీరు కళ్యాణం, పుష్పయాగం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీవారి అనుగ్రహ ప్రాప్తిని పొందారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఆలయ ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనం మేడే

**రెంటచింతల, మే 1 ప్రభాతవార్త:** కార్మికుడు తన చెమట చుక్కలను రక్తమాంసాలను కరిగించి పనిచేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతోందని, వారి శ్రమకు గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగ కార్మిక దినోత్సవం మేడే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుందని సీపీఐ పార్టీ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు అన్నారు.



ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు, కార్మికులు జెండాలను ఆవిష్కరించి వేడుకలు జరుపుకున్నారు. రెంటచింతలలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల కార్యదర్శి కేతావత్ రంగనాయకులు జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సగానికి సగం తొలగిస్తూ 8 గంటల పనిదినాన్ని 12 గంటలుగా అమలుపరిచే కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని విమర్శించారు. అలాగే కూటమి ప్రభుత్వం 60 సంవత్సరాలు నిండిన వారి కుటుంబ పోషణకు ఎలాంటి ఆధారం చూపకుండా, కనీసం ఆరు నెలల సమయమైనా ఇవ్వకుండా వట్టి చేతులతో ఉపాధి కార్మికులను తొలగిస్తూ నిర్ణయం చేయడం దురదృష్టకరమన్నారు. ఐక్యంగా ఉంటేనే కార్మిక సంఘాలు బలోపేతం అవుతాయని తద్వారా కేంద్ర, రాష్ట్రంలో కార్మిక హక్కులను సాధించగలమని తెలిపారు. అలాగే శ్రీచైతన్య నాపరాయి లోడింగ్ అన్ లోడింగ్ క్వారీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షుడు మామిడి పెద్ద సామ్యేల్ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మిక శక్తి లేనితే సమాజం ముందుకెళ్లదన్నారు. స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్లో జరిగిన కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ సిబ్బంది జెండా ఆవిష్కరించారు. కాగా మండలంలో సత్రశాల విద్యుత్తు టెయిల్‌పాండ్ ప్రాజెక్టులో పరాశక్తి సిమెంటు కర్మాగారంలో కార్మికులు ఘనంగా మేడే వేడుకలు నిర్వహించారు.

# కారంపూడిలో ఘనంగా మేడే వేడుకలు




**కారంపూడి, మే 1 ప్రభాతవార్త:** కారంపూడిలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాచర్ల నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, మండల సహాయ కార్యదర్శి పోకపోతు చిన్నకోటిరెడ్డి మహిళా సమైక్య పల్నాడు జిల్లా కార్యదర్శి ఏకే నాగమణి, ఏఐవైఎఫ్ నాయకులు జింకల కోటేశ్వరరావు, లింగేశ్వరరావు, నూర్ హర్షద్, సీపీఐ నాయకులు నూనె వెంకటేశ్వర్లు, చల్లా చెన్నయ్య, జింకల వెంకటరమణ, సైదాబీ, గాలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి తరలిరండి

కారంపూడి, మే 1 ప్రభాతవార్త: ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమరావతి రాజధాని పర్యటనలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్‌యాదవ్ కోరారు. గత పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి లేని రాష్ట్రంగా మార్చిన ఘనత వైకాపా పాలకులదేనన్నారు. గత పాలకుల విధ్వంస పాలనను మట్టికరిపించిన ప్రజల ఆకాంక్షల మేరకు అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించడానికి మోడీ వస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉందన్నారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలో కారంపూడి మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సమస్యల పరిష్కారానికి కార్మికులంతా ఏకతాటిపై నిలవాలి

**పెదనందిపాడు మే 1 (ప్రభాతవార్త) :** కార్మికులంతా ఐక్యంగా ఉండి తమ సమస్యల పరిష్కారం కొరకు పోరాడాలని సి.ఐ.టి.యు.మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు పిలుపునిచ్చారు.



గురువారం మేడే సందర్భంగా పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్ లో భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో సి.ఐ.టి.యు జండాని ఆవిష్కరించారు. రమేష్ బాబు మాట్లాడుతూ 1910 లో అమెరికా లోని చికాగో నగరంలో కార్మికుల రక్తం నుండి ఎర్రజండా పుట్టిందని అన్నారు. కార్మికుల పోరాటాల ద్వారా సాధించుకున్న 8 గం.ల పని దినాన్ని తిరిగి 12 గం.లకు పెంచాలని నేటి కేంద్ర ప్రభుత్వ పాలకులు ఆలోచన చేస్తున్నారని , వారి ఆలోచనలను తిప్పికొట్టి 8 గం.ల పని దినాన్ని కొనసాగించుకునేందుకు కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు.కార్మికులకున్న హక్కులను కాదని నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కొని కార్మికుల హక్కులను సాధించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ నెల 20 వ తేదీ న జరిగే కార్మికుల దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక హామీని నిలబెట్టుకుని కార్మికులకు పని లభించేలా చూడాలన్నారు.భవన నిర్మాణ కార్మికులు పని లేక పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బిల్లుల, వేతన బకాయిలు వెంటనే విడుదల చేసి ఆకార్మికులనుఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.పంచాయితీ కార్మికులకు ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కార్మికులందరికీ 26 వేల రూపాయల కనీస వేతనం అమలు చేయాలని కోరారు.అంగన్ వాడీలకు సమ్మె కాలంలో ఇచ్చిన హామీని అమలు పరచి వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. పెదనందిపాడు మండలం లోని పాలపర్రు, పెదనందిపాడు, వరగాని గ్రామాలలో సి.పి.ఎం.పార్టీ మరియు సి.ఐ.టి.యు.జండాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో సి.పి.ఎం.మరియు సి.ఐ.టి.యు నాయకులు జంపని రామారావు, కాపు వెంకట సుబ్బారావు, ముద్దన వెంకటేశ్వర్లు, ఫణిదపు భువనేశ్వరి, మర్రి లక్ష్మి, పఠాన్ సలీం, అన్నలదాసు ఆశీర్వాదం, దేవరకొండ శ్రీనివాసరావు, నల్లమోతు రాజేంద్ర, రాము మే

# ఆదర్శ మూర్తి పుచ్చల పల్లి. దొప్పలపూడి రమేష్ బాబు

పెదనందిపాడు మే 1 (ప్రభాతవార్త). పేదల పాలిట పెన్నిధి పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగాతీసుకోవాలనిసి. పి.ఎం. పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి



రమేష్ బాబు కోరారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు,కమ్యూనిస్టు నాయకులు,స్వాతంత్ర్య పోరాట యోధుడు అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా గురువారం పెదనందిపాడు తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం లో సి.పి.ఎం.పార్టీ ఆధ్వర్యంలో. పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి షేక్ షమి,మర్రి లక్ష్మి లు పూలమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దొప్పలపూడి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ పుచ్చలపల్లి సుందరయ్య.పిల్లలు పుడితే ప్రజలకోసం పని చేయడం కుదరదని ఆలోచించి తానే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న ఆదర్శమూర్తి అన్నారు. తన అసలు పేరు సుందరరామిరెడ్డి అయితే .తన పేరులో రెడ్డి అనే పదం కులాన్ని చూపిస్తుందని తన పేరులోని రెడ్డి పదాన్ని తొలగించుకున్న గొప్ప మహోన్నత వ్యక్తి సుందరయ్య అని అన్నారు.పేదల కోసం తన ఆస్తి మొత్తాన్ని పంచిపెట్టిన వ్యక్తి సుందరయ్య అని .అంటరాని తనాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన గొప్పవ్యక్తని అన్నారు.టౌన్ కి వెళ్ళి నిత్యావసర సరుకులు మోసుకువచ్చి పేదలకు అసలు ధరకు అందించిన వ్యక్తని తెలిపారు.తన భార్య కూడా కమ్యూనిస్టు పార్టీ సభ్యురాలిగా జీవితాంతం ప్రజలకోసం పనిచేసిన వ్యక్తి అన్నారు.పార్టీ లో అనేక పదవులు బాధ్యతలు చేపట్టి క్రమశిక్షణగా, నిజాయితీగా, ధైర్యంగా జీవితాంతం పని చేశారన్నారు.పార్లమెంటు కు సైకిల్ పైనే వెళ్ళేవారని అన్నారు.ప్రజల సమస్యల పై పూర్తి అవగాహనతో ఉండేవారని, ఆనాడు సుందరయ్య పార్లమెంటులో ఏ ప్రశ్న వేస్తారోనని మంత్రులు భయపడేవారు అన్నారు. పుచ్చలపల్లి చనిపోయిన ప్పుడు విజయవాడ నగరం ఎర్ర సముద్రం అయిందని. అదే ఆయనపై ప్రజలకు ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందన్నా రు. ప్రజా సేవ పట్ల ఆసక్తి కలిగిన వారు ఉచ్చలపల్లి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాపు వెంకట సుబ్బారావు .నల్లమోతు రాజేంద్ర .జంపని రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పురుగు మందు తాగి కౌలు రైతు మృతి



పెదనందిపాడు మే 1 (ప్రభాతవార్త) మండలంలోని పుసులూరు గ్రామానికి చెందిన కౌలు రైతు తమటం బసవయ్య(44) వ్యవసాయంలో అప్పులు పాలై అవి తీర్చే దారి కనపడక. పొలంలో పురుగుమందు తాగి మృతి చెందాడు.అతనికి భార్య ఇద్దరు కొడుకులు . అతని భార్య శివ పార్వతి గురువారం పెదనందిపాడు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెదనందిపాడు ఎస్ఐ . ఏ.మధు పవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

10 VJA .qxd:2-5Pg6exHMNWJQE.qxd 01/01/01 10:46 AM Page 1



# యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చు : ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

## - యోగా ఆసియన్ స్వర్ణపతక విజేత బాలశిరీషకు సన్మానం



**జగ్గయ్యపేట, మే 1, ప్రభాతవార్త :** నేడు ప్రపంచమంతా భారతీయ యోగాను అభ్యసిస్తూ, సాధనకు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో యోగా ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన విస్తరిస్తోందని, యోగసాధనతో అనారోగ్య సమస్యలను అధిగమించవచ్చునని జగ్గయ్యపేట ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని లయన్స్‌క్లబ్ సమావేశ మందిరంలో గాయత్రి మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన అభినందన, సన్మాన సభకు రాజగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇటీవల భారతదేశం తరపున ఢిల్లీలో జరిగిన రెండవ ఆసియన్ యోగ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకాన్ని సాధించిన విజయవాడకు చెందిన యోగసాధకురాలు బాలశిరీషను ఎంఎల్ఏ రాజగోపాల్ అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో యువత ఇలాంటి విజయాలను సాధించి మంచి భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్య క్రమంలో రాష్ట్ర సూర్య యోగ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు కరణం లుగేంద్ర పిళ్ళై, జగ్గయ్యపేట టిడిపి నేత మైనేని రాధాకృష్ణ, గాయత్రి మహిళా సంఘ అధ్యక్షురాలు సిరిపిరెడ్డి లీలావతి, సంఘ సభ్యులు, సాధకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# తిరుమల పాపవినాశనం అడవిలో మంటలు

**తిరుమల,మే 1 ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం అడవులు విస్తరించిన తిరుమలలోని పాపవినాశనం ప్రాంతంలో గురువారం రాత్రి మంటలు వ్యాపించాయి. రాత్రి 9గంటల ప్రాంతంలో మంటలు వ్యాపించగా డ్యామ్‌వైపునుండి అగ్నికీలలు అడవిని దహిస్తున్నాయి. సమాచారం అందుకున్న టిటిడి అటవీశాఖ, విజిలెన్స్, అగ్నిమాపక సిబ్బంది భారీసంఖ్యలో అక్కడకు చేరుకుని మంటలు అదుపుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. చీకటికావడం, దట్టమైన అడవికావడంతో వేసవిలో ఎండిన చెట్లు, ఆకులు మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి.

# ఇంద్రకీలాద్రిలో నేడు శంకరజయంతి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, మే 1, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి వేడుకలను సందర్భంగా మే 2న ఉదయం 8 గంటలనుండి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఇఒ కె రామచంద్రమోహన్ తెలిపారు. నూతనంగా నిర్మించిన పూజామండపంలో జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 5 గంటలకు మహామండపం నుండి నగరోత్సవం జరుగుతుందన్నారు. అర్జునవీధి, రథం సెంటర్, కెనాల్‌రోడ్, వినాయక ఆలయం మీదుగా ఈ నగరోత్సవం తిరిగి దేవస్థానం చేరుతుందన్నారు. కార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని ఆదిశంకరాచార్య స్వామి వారి కృపకు పాత్రులవ్వాలన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన జి నాగకుమారి రు.1లక్ష విరాళం, మరియు చెన్నైకు చెందిన డి ఫణీంద్రరావు రు.1లక్ష 116ల విరాళాలను గురువారం ఆలయాధికారులకు అందించారు. దాతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో, ప్రసాదాలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# రాష్ట్రంలో 50ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం



పైలాన్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**ఆత్మకూరు,(నెల్లూరు) మే1,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా మొదటిదశలో 50 ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలోని నెల్లూరుపాళెం గ్రామ ఎస్టీ కాలనీలో పేదల నివాసాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గురువారం ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈసందర్భంగా చలంచర్ల సుస్మితకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద వితంతువు పెన్షన్ నగదును ఆయన అందజేశారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖా ముఖి మాట్లాడారు. అనంతరం నారంపేట వద్ద ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంయు పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజా వేదికలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 50ఎంఎస్ఎంఇ పార్కులకు గాను అభివృద్ధిచేసిన 10 ఎంఎస్ఎం పార్కులకు ప్రారంభోత్సవాలు చేశారు. 40ఎంఎస్ఎంఇ పార్కులను నారంపేట నుంచి పర్చువల్‌గా ముఖ్యమంత్రి శంఖుస్థాపన గావించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 175నియోజకవర్గాల్లో ఎన్‌డిఎ ప్రభుత్వం 175 ఎంఎస్ఎంఇ పార్కులను ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్ధానాలకు కట్టు బడి ఉందన్నారు. నారంపేటలో ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు రైతాంగం సహకారం ఎంతో అవసరమన్నారు. మొత్తం 40నియోజకవర్గాల్లో మొదటి దశలో ఈ పార్కులు అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఎంఎస్ఎంఇ పార్కుతో మొత్తం 2వేల కోట్లుకు పైగా పెట్టుబడులు కార్యరూపం దాల్చనున్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 2027-28 ఆర్థిక సంవత్సరానికి 15వేల ఎంఎస్ఎంఇ యూనిట్లు నెలకొల్పడం ద్వారా 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రైతులు పారిశ్రామిక వేత్తలుగా కావచ్చన్నారు. 20లక్షల మందికి ఉపాది కల్పిస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామన్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. దీనివలన యువతకు ఉద్యోగాలు వస్తాయన్నారు. ఎమ్మెల్యేలు ఆయా నియోజకవర్గాల్లో యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. రైతులు పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని, రైతులు కూడా ఎంఎస్ఎంఇ పార్కులు పెట్టవచ్చని అందుకు అవసరమైన అనుమతులను ఇస్తామన్నారు. మనదేశంలో 80శాతం అసంఘటిత కార్మికులున్నారని ఇందులో 65శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారన్నారు. కేంద్రం ద్వారా పేదలకు 100రోజులు పనిచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భవన నిర్మాణ కార్మికుల కష్టాలను తాను స్వయంగా చూశానని, మండుటెండలో ఇనుపరాడ్లతో వారు పనిచేస్తున్నారన్నారు.

# రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు

**అనంతపురం, మే 1, (ప్రభాతవార్త బ్యూరో)** (ప్రభాతవార్త బ్యూరో) వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏప్రిల్ రెండో తేదీన రామగిరి మండల టూర్లో హెలికాప్టర్ దెబ్బతిన్న సంఘటన సంబంధించి వైసీపీ నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ప్రకాశ్ రెడ్డి కార్యకర్తలను రెచ్చగొట్టడం వల్లే ఈ సంఘటన చోటు చేసుకుందని పోలీసులు అనుమానిస్తూ ప్రకాష్ రెడ్డి పైన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసారు. ప్రకాష్ రెడ్డి రెచ్చగొట్టలేదు మా వద్ద వీడియోలే సాక్ష్యం ఉన్నాయని వైసిపి వారు చెబుతున్నప్పటికీ పోలీసులు మాత్రం తమదైన శైలి లో ప్రకాశ్ రెడ్డి పై కేసు నమోదు చేసి పోలీసు బృందాలు విచారణకు రంగంలో దిగాయి. అయితే తనపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసినప్పటి నుంచి మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సెల్లు స్విచ్ ఆఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు తెలియ వచ్చింది. తగిన ఆధారాలతో కోర్టుకు సమర్పించి ముందస్తు బెయిల్ కోసం ప్రకాష్ రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదిలా ఉండగా వైఎస్ జగన్ పర్యటనలో దెబ్బతిన్న హెలికాప్టర్ కి సంబంధించి ఇప్పటికే ఒకసారి సికె పల్లె పోలీసులు బెంగళూరులోని సంబంధిత సంస్థ పైలెట్ కు, కో పైలెట్ కు విచారణకు రావాలని నోటీసులు ఇవ్వగా కో పైలట్ మాత్రమే విచారణకు హాజరయ్యారు. పైలెట్ విచారణకు హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో మే నెల రెండో తేదీన విచారణకు రావాలని సంబంధిత పైలెట్ కు, కో పైలెట్ కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మే రెండో తేదీ అంటే శుక్రవారం అయినా పైలెట్ విచారణ కు హాజరవుతారా లేదా అన్నది సస్పెన్స్ గా ఉంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన హెలికాప్టర్ దెబ్బతిన్న ఘటనపై శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు చేపట్టిన విచారణ ఇంకా కొనసాగుతోంది. బెంగళూరులోని చిప్సన్ ఏవియేషన్ హెలీకాప్టర్ కో పైలెట్ లను సుమారు నాలుగున్నర గంటల పాటు గతంలో పోలీసులు విచారించారు. ఇప్పుడైనా పైలెట్ విచారణకు వస్తే విచారణ ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో రామగిరి మండలం పాపిరెడ్డిపల్లికి చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఇటీవల దారుణహత్య కు గురయ్యారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 8వ తేదీన రామగిరి మండలం పాపిరెడ్డిపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా కుంటిమద్ది వద్ద హెలీపాడ్ ఏర్పాటు చేశారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ను చూసేందుకు వేలాది గా తరలివచ్చిన ప్రజలు, వైఎస్సార్ సీపీ శ్రేణులను పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఇదే సమయంలో కుంటిమద్ది హెలీపాడ్ వద్ద కు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాగానే.. హెలీకాప్టర్ ను వేలాది మంది చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో హెలీకాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతింది. విషయాన్ని గుర్తించిన పైలెట్... తిరుగు ప్రయాణంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని తీసుకెళ్లలేమని చెప్పడంతో రోడ్డు మార్గాన బెంగళూరుకు తిరిగి వెళ్ళారు. వైఎస్ జగన్ అక్కడి నుంచి వెళ్లిపోయిన తర్వాత ఆ హెలికాప్టర్ లోనే పైలట్ కో పైలట్లు బెంగళూరుకి వెళ్లిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రయాణించిన చిప్సన్ ఏవియేషన్ హెలీకాప్టర్ పైలెట్ అనీల్ కుమార్, కో పైలెట్ శ్రేయాస్ జైన్ లు పోలీసుల విచారణలో ఏమి చెప్తారు అన్నది ఆసక్తికరంగా ఉంది.

# తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు అనుమతి



**అనంతపురం, మే 1, ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ నేత, అనంతపురం జిల్లా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడపత్రి లో నివాసం ఉండేందుకు, తాడపత్రి నియోజకవర్గంలో పర్యటించేందుకు గురువారం రాష్ట్ర హై కోర్టు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి ఊరట కలిగించి నట్లు అయ్యింది.. ఇప్పటివరకు శాంతి భద్రతల సమస్యగా ఉంటుందని చెబుతూ తాడపత్రిలో పర్యటించేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి జిల్లా పోలీసు అధికారులు అనుమతి నిరాకరిస్తూ వచ్చారు.. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు చర్చనీయాంశంగా మారింది. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత రాష్ట్ర హైకోర్టు జడ్జి హరినాథ్ తీర్పిస్తూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ను తాడపత్రి నియోజకవర్గంలో తిరిగేందుకు అనుమతి ఇవ్వడంతోపాటు శాంతి పద్ధతుల సమస్య తలెత్తకుండా పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని తీర్పు చెబుతూ ఉత్తర్వులు ఇచ్చారు. ఐదు వాహనాల కంటే ఎక్కువగా వెళితే తాడపత్రి డిఎస్పీ అనుమతి తీసుకోవాలని హైకోర్టు తీర్పించింది. రిట్ పిటిషన్ నెం: 23241/2024 మేరకు ఇరు వర్గాల వాదన విన్న తర్వాత పై విధంగా హైకోర్టు తీర్పించింది. 2024 శాసనసభ ఎన్నికల తర్వాత తాడపత్రి నియోజకవర్గంలోకి అనుమతించడం లేదని, తాడపత్రిలో తన ఇంటికి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, తాడపత్రిలో తన ఇంటి పై దాడి జరిగిన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.. ఈ పిటిషన్ పై ఇరువర్గాల వాదనలు హైకోర్టు జడ్జి విన్న తర్వాత పై మేరకు తీర్పించినట్లు సమాచారం.

# రైలు ఢీకొని మహిళ మృతి

**నెల్లూరు క్రైమ్, మే 1, ప్రభాతవార్త :** రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన నెల్లూరు నగరంలోని సౌత్ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. సుమారు 35 - 40 ఏళ్ళ మధ్య వయసు కలిగిన మృతురాలు నలుపు తెలుపు టాప్, బ్లాక్ కలర్ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టెం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# రూ.400 కోట్లతో రోడ్ల ఆధునీకరణ : మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం,మే 1,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రహదారులకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖమంత్రి బిసి జనార్ధనరెడ్డి అన్నారు. రాష్ట్రంలోగ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా..ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు రూ.400కోట్లతో రాష్ట్రంలోని రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. నాబార్డు పథకంలో భాగంగా గ్రామీణ రహదారుల అభివృద్ధి నిధి ద్వారా రూ.400కోట్లతో 192 పనులను చేపట్టి 1246కిమీ జిల్లా ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా ధ్వంసమైన రహదారులు- ఇంకా మరమ్మత్తులు చేయాల్సి ఉన్న రోడ్లను ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి చేసేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత,ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనలతో మా ప్రభుత్వం నిరంతరం శక్తివంచన లేకుండా పనిచేస్తుంది. రాష్ట్రాన్ని అర్థిక ఇబ్బందులు వెంటాడుతునా ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత రూ.861కోట్లతో దాదాపు 20వేల కిమి రోడ్లను గుంతల రహితంగా నిర్ణీత కాల వ్యవధిలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అలాగే రూ.600కోట్లతో అభివృద్ధి చేస్తున్నరు.

# పాముకాటుతో బాలుడు మృతి

**చేజర్ల (నెల్లూరు), మే 1, ప్రభాతవార్త :** చేజర్ల గిరిజన కాలనీలో గత రాత్రి పాముకాటుకి గురై 8 సంవత్సరాల బాలుడు నాగులూరు . ఉమామహేష్ గిరిజన బాలుడు మృతి చెందడం జరిగింది. ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా పాముకాటుకు గురై మృతి చెందాడు. దీంతో బాలుడు తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగి పోయారు.

# కార్మిక, కర్షక సోదరులకు సిఎం చంద్రబాబు మేడే శుభాకాంక్షలు

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక, కర్షక సోదరులకు ఏపీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు ట్విట్టర్ వేదికగా తెలిపారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాటాల ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందన్నారు. "ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఇది. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదు." అని అన్నారు.

కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. నాలా చట్టం రద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణాలకు, లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో ఇప్పటికే నిర్మాణ రంగాన్ని నిలబెట్టి లక్షల మంది జీవితాలకు భద్రత కల్పించామన్నారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, అన్ని ప్రాంతాల్లో పరిశ్రమల ఏర్పాటుతో పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని తేల్చి చెప్పారు. కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా, కష్టజీవుల ప్రభుత్వంగా ఉంటుందన్నారు.

# ప్రధాన వేదికపై 14 మందికే చోటు..

**విజయవాడ మే 01 ప్రభాతవార్త ప్రతినిధి:** భద్రతా కారణాల దృష్ట్యా ప్రధాని సభలో ప్రధాన వేదికపై 14 మందికే చోటు కల్పించనున్నారు. ప్రధాని నరేంద్రమోదీతో పాటు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్, రాష్ట్ర మంత్రి లోకేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రులు కె రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, పురపాలక శాఖమంత్రి పి నారాయణ, పరిశ్రమల శాఖ మంత్రి టిజి భరత్, రోడ్లు భవనాల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధ్వేరి వేదికపై ఉంటారని అధికారులు చెబుతున్నారు. మొత్తం 31 గ్యాలరీలను ఏర్పాటు చేశారు. అమరావతి రైతుల కోసం ఐదు గ్యాలరీలను సిద్ధం చేశారు. ముఖ్యమైన పారిశ్రామికివేత్తలకు ప్రభుత్వం ఆహ్వానాలు పంపించింది. దాదాపు 500 మంది వస్తారని అంచనా వేస్తున్నారు. హెలిప్యాడ్ నుంచి ప్రధాని నేరుగా వేదిక పైకి చేరుకుంటారు. అక్కడి నుంచే వేదిక వెనుక వైపు ఉన్న పైలాన్‌ను రిమోట్ ద్వారా ఆవిష్కరిస్తారు. ప్రధాని రోడ్డుషోను రద్దు చేశారు. సభావేదిక వరకు కారు నుంచే రాజధాని రైతులు ప్రజలకు అభివాదం చేస్తారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరయ్యే ఏ ఒక్కరికి చిన్నపాటి ఇబ్బంది కూడా తలెత్తడానికి వీల్లేదని ఏర్పాట్లన్నీ పక్కాగా జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. మొత్తం అధికారుల మీదే వదిలేయకుండా మంత్రులు, ప్రజాప్రతినిదులు చొరవ తీసుకుని పనిచేయాలని సృష్టం చేశారు. ఆయన మంత్రులు ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులు రేపు (శుక్రవారం) పున: ప్రారంభం కానున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పాల్గొనే ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది.

# జి.అయ్యవారిపల్లెలో పిడుగు పాటు

**ఉదయగిరి (నెల్లూరు), మే 1, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండ కింద గ్రామాలలో ఒకటైన జి.అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం భారీగా పిడుగు పాటు చోటు చేసుకుంది. ఇప్పుడు పాటు వల్ల మానవాళికి జంతుజలానికి ఎలాంటి ప్రమాదం లేకపోయినప్పటికి వ్యవసాయ పొలాల కంచ మాత్రం పూర్తిగా దగ్ధమైపోయింది. అంతే కాకుండా ఆ గ్రామంతో పాటు పరిసర గ్రామాలలోని విద్యుత్ పరికరాలు పూర్తిగా కాలిపోయాయి. పిడుగు పడిన ప్రదేశాన్ని చూసి గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కూడా విరివిగా తరలివచ్చారు. ప్రతినిత్యం కంచె వెంబడి గేదులు, ఆవులు మేస్తూ ఉంటాయని అదృష్టవశాత్తు ఈ రోజు అవి లేకపోవడంతో అపార నష్టం తప్పిందని గ్రామస్తులు అంటున్నారు.

# పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేటకు ఎన్నో అవకాశాలు

## పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుకునేందుకు పుష్కలంగా అవకాశాలున్నట్లు పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఒ డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. గురువారం జగ్గయ్యపేటలోని ప్రాచీన బౌద్ధస్తూపాన్ని ఆయన సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మాజీమంత్రి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ సూచనలతో తాము జగ్గయ్యపేట బౌద్ధస్తూపాన్ని పరిశీలించేందుకు విచ్చేసినట్లు విలేకరులకు తెలిపారు. 2,000 సంవత్సరాల నాటి బౌద్ధక్షేత్రానికి రవాణా, పర్యాటక సౌకర్యాలు కల్పించేందుకు తగు ప్రణాళికలను సిద్ధం చేయటంలో తమ వంతు సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర పర్యాటక, కేంద్ర పురావస్తు శాఖలతోపాటు జగ్గయ్యపేట మున్సిపాల్టీతో కలిసి తగిన అంచనాలతో నివేదిక రూపొందించి కేంద్రం ద్వారా కూడా నిధులు మంజూరు చేయించేందుకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సహకారం కూడా తీసుకుంటామన్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలోని సుప్రసిద్ధ హిందూ ఆధ్యాత్మిక క్షేత్రాలు కూడా ఉండటంతో పర్యాటకులను మరింతగా ఆకర్షించే అవకాశాలపై కూడా అధికారులు దృష్టి సారిస్తున్నారు. యుగాల నాటి వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనరసింహక్షేత్రం, తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్రాలతోపాటు, ముక్త్యాల భవానీ ముక్తేశ్వరస్వామి క్షేత్రం, పెనుగంచిప్రోలు గోపయ్య సమేత లక్ష్మీతిరుపతమ్మవారి క్షేత్రాలు, ముక్త్యాల కోటిలింగ హరిహర మహాక్షేత్రాలకు నిత్యం ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తరలివస్తున్న నేపథ్యాన్నికూడా అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకోవాల్సి వుంది. కాగా సిఇఒ పర్యటనలో మీసాల బాలాజీరావు, సుంకర సాంబశివరావు, వెంకటరెడ్డి కూడా పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలోని ప్రాచీన బౌద్ధస్తూపాన్ని పరిశీలిస్తున్న పురావస్తు పరిశోధకులు, ప్లీచ్ ఇండియా సిఇఓ డాక్టర్ ఈమని

# హత్యకేసులో ఇద్దరికి యావజ్జీవకారాగారశిక్ష

**నంద్యాల, మే 1, ప్రభాతవార్త ప్రతినిధి** డోన్ మండలం గుండాల గ్రామానికి చెందిన బోయగుడిమిరాళ్ల కౌలుట్లను 2016 మే 15న రైల్వేస్టేషన్ సమీపంలో మురికికాలువ వద్ద తలపై బండరాయితో విచక్షణా రహితంగా కొట్టి హత్య చేసి కాలువలో పడవేశారు. ఈ మేరకు మృతుడి కుమారుడు బోయగుడిమిరాళ్ల కాంతారావు ఫిర్యాదు మేరకు డోన్‌మండలం మాదిగనరేష్, బాలమద్దులేటి కేసు నమోదైంది.

# కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా చంద్రబాబు పాలన: మంత్రి సవిత..

**విజయవాడ,మే1.ప్రభాతవార్తప్రతినిధి:** కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. తన కుటుంబ సభ్యుల మాదిరిగా కార్మికుల బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతారన్నారు. కార్మికుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సీఎం చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారన్నారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన మే డే ఉత్సవాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. సంపద సృష్టికి మూలమైన కార్మికుల క్షేమం, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలోని నాలుగు ఈఎస్ఐ ఆసుపత్రులను మరింత బలో పేతం చేస్తున్నామన్నారు. ముఖ్యంగా కార్మికుల ఆరోగ్య భద్రత, కాలుష్య నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టామని, దీనిలో భాగంగా ఫ్యాక్టరీల్లో భద్రతా ప్రమాణాలపై థర్డ్ పార్టీతో ఆడిట్ చేయిస్తున్నామని తెలిపారు. ఇబ్రహీం పట్నం థర్మల్ విద్యుత్ ప్లాంట్ (వీటీపీఎస్) కాలుష్యం నియంత్రణతో పాటు ప్లాంట్ నుంచి విడుదలయ్యే కాలుష్య కారకాలను తగ్గించడానికి రూ.600 కోట్లతో ప్రణాళికలు రూపొందించామన్నారు.



గొల్లపూడి ఇంటికి ఇంటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేస్తున్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

# కృష్ణా నదిపై బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ టెండర్లు పిలిచిన అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్

**రాజంపేట అర్బన్, మే1 ప్రభాతవార్త** రాష్ట్ర రాజధానికి తలమానికంగా మారనున్న అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు ముందడుగు పడింది. అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ గురువారం అమరావతి ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి డిపిఆర్ రూపొందించేందుకు టెండర్లు పిలిచింది. కృష్ణా నదిపై ఈ ఐకానిక్ బ్రిడ్జిని భారత దేశంలోనే ఒక వినూత్నంగా అద్భుత డిజైన్తో రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే పలు ఆకృతులను ఎల్ అండ్ టి సంస్థ, ఎస్పీ సింగ్లా మరో సంస్థ కలిసి రూపొందించాయి. వివిధ యూనివర్సిటీకు చెందిన ఐఐటి విద్యార్థులు కూడా ఈ ఆకృతులను రూపొందించారు. ఈ ఆకృతులను ఇప్పటికే సీఎం ముందు ఉంచారు. ఈ నేపథ్యంలో ఏడిసిఎల్ తాజాగా టెండర్లను ఆహ్వానించింది. కృష్ణా నదిపై నిర్మించే ఈ ఐకానిక్ బ్రిడ్జి హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారితో అనుసంధానం చేస్తారు. ముళ్లపూడి వద్ద ఎన్ హెచ్ 65 ను రాజధాని అంతర్గత రోడ్డు అయిన ఎన్13 కు కలుపుతారు. 3.8 కిలోమీటర్ల పొడవున కృష్ణా నదిపై ఈ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడతారు. బిడ్లు దాఖలు చేసేందుకు ఈనెల 15 చివరి గడువుగా నిర్ణయించారు. ఇదే రోజున టెక్నికల్ బిడ్ కూడా ఓపెన్ చేస్తారు. వివిధ నిర్మాణ సంస్థల అంచనాలను పరిశీలించిన తర్వాత అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రాథమిక అంచనా వ్యయం సుమారు 800 కోట్లు దాటవచ్చని భావిస్తున్నట్లు సమాచారం.

2-05pg5.qxd:2-05pg5.qxd 01/01/01 9:47 AM Page 1



# పహల్గాంకు ముందు 3 ప్రాంతాలు టార్గెట్



**శ్రీనగర్, మే 1:** పహల్గాం దాడికి రెండు రోజుల ముందు నుంచే బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని తెలుస్తోంది. వాస్తవానికి ఉగ్రవాదులు వేరే మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని నిర్ణయించుకున్నారు. అసలు దాడి చేయాలనుకున్నది ఈ మూడు చోట్ల.. 2 రోజుల ముందే పహల్గాంకు ఏప్రిల్ 22న, జమ్ము కశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై సాయుధ ఉగ్రవాదులు కాల్పులు జరిపిన ఘటనకు సంబంధించి సంచలన విషయాలు ఒక్కక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఉగ్రమూకలు దాడికి పాల్పడ్డ పహల్గాంలోని బైసరన్ లోయకు రెండు రోజుల ముందే చేరుకున్నట్టు తెలుస్తోంది. ఏప్రిల్ 22 దాడికి రెండు రోజుల ముందు బైసరన్ లోయలో ఉగ్రవాదులు ఉన్నారని కూడా నివేదిక పేర్కొంది. అంతేకాదు, వాస్తవానికి ఉగ్రవాదులు మరో మూడు చోట్ల మారణకాండ సృష్టించాలని భావించినట్టు తెలుస్తోంది. అరు వ్యాలీ, ఎమ్యూజ్ మెంట్ పార్క్, బేతాబ్ వ్యాలీ ప్రదేశాలపై దాడి చేయాలని ఉగ్రవాదులు మొదట ప్రణాళిక వేసుకున్నారని నిఘా వర్గాలు చెబుతున్నాయి. అయితే ఈ ప్రదేశాలలో భద్రతా దళాలు ఉండటం వల్ల వారి ప్రణాళిక విఫలమైందని సమాచారం. బైసరన్ లోయ దాడికి సంబంధించి ఉగ్రవాదులకు నలుగురు భూగర్భ కార్మికులు సహాయం చేసినట్లు సమాచారం. దీనికి సంబంధించి అధికారులు దాదాపు 20 మంది ఉగ్రవాదులను గుర్తించగా, మరికొందరిని కూడా అరెస్టుచేశారు. దాడికి సంబంధించి మొత్తం 186 మందిని విచారిస్తున్నారు. బైసరాన్ వ్యాలీలో నరమేధానికి పాల్పడిన ఉగ్రవాదులు ఇంకా జమ్ము కశ్మీర్‌లోనే ఎన్ఐఎ అధికారులు అనుమానిస్తున్నారు. ఉగ్రఘటన జరిగి వారం రోజులు గడిచినా దాడికి పాల్పడిన

## భద్రతా దళాలతో వెనుకంజవేసిన ముష్కరులు

ముష్కరులు మాత్రం ఇంకా కశ్మీర్‌లోనే దాగి ఉన్నట్లు సమాచారం. ఈ మేరకు ఎన్ఐఏ వర్గాలు తాజాగా వెల్లడిం చాయి. ముష్కరులు దక్షిణ కశ్మీర్‌లో తలదాచుకు న్నట్లు ఎన్ఐఏ వర్గాలు భావిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలు ఉన్నట్లు తాజాగా వెల్లడించాయి. ఒకవేళ భద్రతా బలగాలు వారిని గుర్తించి కాల్పులు జరిపితే.. కవర్ ఫైర్ చేసేలా మరింతమంది ముష్కరులను వీరికి బ్యాకప్‌గా ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తమ ఉనికి బయటపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు సదరు వర్గాలు గుర్తించాయి. ఆహార సామగ్రితోపాటు ఇతర ముఖ్యమైన వస్తువులను తమవెంట తీసుకెళ్లినట్లు గుర్తించామని ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. అటవీ ప్రాంతంలో ఎక్కువ కాలం గడిపినా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లూ చేసుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. అంతేకాదు దక్షిణ కశ్మీర్ ప్రాంతంలో మరింత మంది ఉగ్రవాదులు దాక్కుని ఉన్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**మరో ఉగ్రకుట్ర గుట్టురట్టు**

దేశంలో మరో ఉగ్రదాడి గుట్టు చేసారు. పంజాబ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్తో ఈ ముప్పు తప్పింది. పంజాబ్ రాష్ట్రం అమృతసర్‌లోని భరోపాల్ గ్రామంలో ఈ ఉగ్రమూక బాగోతం బట్టబయలైంది. దుండగులు ఆయుధాల అక్రమ రవాణాకు ఉపక్రమిస్తోన్న తరుణంలో బీఎస్ఎఫ్, పంజాబ్ పోలీసులు చాకచక్యంగా ఉగ్రమూక ఉనికిని పసిగట్టి పెద్ద ముప్పును తప్పించారు. సరిహద్దు భద్రతా దళం, పంజాబ్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో భాగంగా అమృత్‌సర్ జిల్లాలోని సదరు గ్రామం నుండి రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు ఇవాళ బిఎస్ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. భరోపాల్ గ్రామం సమీపంలో ఈ ఆపరేషన్ జరిగింది. స్వాధీనం చేసుకున్న వస్తువులలో రెండు హ్యాండ్ గ్రెనేడ్‌లు, ఆరు మ్యాగజైన్‌లతో మూడు పిస్టళ్లు ఇంకా 50 లైవ్ రౌండ్లు ఉన్నాయి. పంజాబ్ పోలీసులతో వేగంగా సమన్వయం చేసుకోవడం వల్లే ఒక పెద్ద ఉగ్రవాద ఘటన జరగకుండా నిరోధించాం" అని బిఎస్ఎఫ్ అధికారి తెలిపారు. గత వారం రోజుల్లో భారత అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో భారీగా పట్టుబడ్డ ఆయుధాలు, పేలుడు పదార్థాల రికవరీలలో ఇది ఒకటి. కొన్ని రోజుల క్రితం, అమృతసర్‌లోని సహోవాల్ గ్రామంలో ఇలాంటి ఉమ్మడి ఆపరేషన్‌లో ఐదు హ్యాండ్ గ్రెనేడ్‌లు, 4.50 కిలోల ఆర్‌డిఎక్స్, నాలుగు పిస్టళ్లు, 220 రౌండ్లు, రెండు రిమోట్ కంట్రోల్‌లు, బ్యాటరీ ఛార్జర్ స్వాధీనం చేసుకున్నారు.



## బంగ్లా బోర్డర్ వెంబడి
# నిరంతర పహారా
## మరింత భద్రతాకార్యాచరణ పెంచిన కేంద్రం

**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకున్నాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మరిన్ని అలజడులు సృష్టించేందుకు పాకిస్థాన్ ప్రయత్నించే అవకాశాలున్నాయని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆక్రమంలో పొరుగునున్న బంగ్లాదేశ్, మయన్మార్ సరిహద్దుల వద్ద సైతం భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. బంగ్లాదేశ్‌లో కొలువు తీరిన మహ్మద్ యూనస్ సర్కార్ పాకిస్థాన్‌తో స్నేహ సంబంధాలను కొనసాగిస్తోంది. అదీకాక బంగ్లాదేశ్‌లోని తీవ్రవాద వర్గాలతో సంబంధాలు బలోపేతం చేసుకొనేందుకు పాకిస్థాన్ తీవ్రంగా ప్రయత్నిస్తోందని స్పష్టం చేశాయి. దీంతో బంగ్లాదేశ్‌ను స్థావరంగా చేసుకొని ఈతీవ్రవాద గ్రూప్‌ల ద్వారా భారత్‌లో అలజడులు రేపే అవకాశ ముందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ సరిహద్దు ప్రాంతంలో గస్తీని మరింతపెంచాలని సైనిక అధికారులను నిఘా వర్గాలు సూచించాయి. అదీకాక భారత్‌లో వక్ఫ్ సవరణ బిల్లు ఇటీవల పార్లమెంట్ ఆమోదం పొందింది. సదరు బిల్లు ఆమోదాన్ని పొందడాన్ని వ్యతిరే కిస్తూ.. భారత్, బంగ్లాదేశ్ సరిహద్దు.. పశ్చిమ బెంగాల్‌లోని ముర్షీదాబాద్ జిల్లాలో పలు హింసాత్మక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో ముగ్గురు మరణించగా.. వంద ^లాది మంది తీవ్రంగాగాయపడ్డారు. మర్షీదాబాద్ జిల్లాలో ఈ హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోవడానికి బంగ్లాదేశ్‌లోని దుండగులుకారణమంటూ కేంద్రానికి నిఘా వర్గాలు ఇప్పటికే నివేదిక అందించింది. ఇదే విషయాన్ని ఆర్మీ అధికారులకు నిఘా వర్గాలు తాజాగా వివరిం చాయి. ఈ నేపథ్యంలో భారత్‌లో మళ్లీ అలజ డులు జరిగే అవకాశముందని అభిప్రాయం వ్యక్త మవుతోంది. దీంతో బంగ్లాదేశ్, మయన్మార్ దేశా లతో సరిహద్దులుగా ఉన్న భారత్ భూభాగంగా మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించింది. అంతేకాకుండా దాడికిముందు మిలిటెంట్లలో ఒకరితో బంగ్లాదేశ్ కేర్‌టేకర్ ప్రధాని మహ్మద్ యూనస్‌మాట్లాడారన్న వార్తలు గుప్పుమన్నాయి. ఈపరిణామాల నేపథ్యంలో ఇపుడు బంగ్లాదేశ్ భారత్‌తో కయ్యానికి కాలుదువ్వుతోంది. అటుచైనా, ఇటు పాకిస్థాన్‌లు బంగ్లాకు చేరు వయ్యేందుకు తహతహలాడుతున్న క్రమంలో భారత్ సరిహద్దు మొత్తం గస్తీని, భద్రతను మరింతపెంచాలని ఆదేశాలు జారీ అయ్యాయి.



## పహల్గాంలో మళ్లీ పర్యాటకుల సందడి

**శ్రీనగర్, మే 1:** జమ్ము కశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతం పెహల్‌గామ్‌లో గల మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్ వ్యాలీలో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడితో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ముష్కరులు సృష్టించిన నరమేధంలో 26 మంది బలయ్యారు. అయితే, ఈ దాడి తర్వాత జనం ఆ ప్లేస్‌కు వెళ్లేందుకు కాస్త వెనకడుగు వేసిన ప్పటికీ.. మళ్లీ పెహల్‌గామ్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో ఆ ప్రాంతానికి పర్యాటకులు క్యూ కడుతున్నారు. దాడి అనంతరం రెండు మూడు రోజులు నిర్మానుష్యంగా మారిపోయినపెహల్‌గామ్ ప్రాంతం.. ప్రస్తుతం టూరిస్ట్‌లతో కళకళలాడుతోంది. వేసవిలో కశ్మీర్ అందాలను ఆస్వాదించేందుకు టూరిస్టులు మళ్లీ పహల్‌గామ్ బాటపడుతున్నారు. అక్కడ అందమైన ప్రదేశాల్లో ప్రకృతి అందాలను ఆస్వాదిస్తున్నారు. ఫ్యామిలీతో కలిసి వ్యాలీని చుట్టేస్తున్నారు. ఫొటోలు, సెల్ఫీలు తీసుకుంటూ తెగ ఎంజాయ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

మరోవైపు కశ్మీర్ లోయలో మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో జమ్ము కశ్మీర్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ మేరకు కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలను మూసివేసింది. లోయలో మొత్తం 87 పర్యాటక ప్రాంతాలుండగా.. అందులో 48 ప్రాంతాలను మూసివేసింది. ఆ ప్రాంతాల్లో సాయుధ బలగాలతో భద్రత కల్పించిన తర్వాతే వాటిని తిరిగి ఓపెన్ చేస్తామని వెల్లడించింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న టూరిస్ట్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

# భారత్‌లోని పాకిస్తానీలకు కేంద్రం గుడ్‌న్యూస్!



**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌లోని పాకిస్థానీయులంతా స్వదేశానికి వెళ్లిపోవాలంటూ కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 30వ తేదీ లోపు వారంతా భారత్ విడిచి వెళ్లాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. అయితే ఈ ఆదేశాలపై భారత్ కాస్తా వెనక్కి తగ్గింది. ఆ క్రమంలో పాకిస్థానీయులు దేశం విడిచి వెళ్లాలంటూ జారీ చేసిన ఆదేశాలను కేంద్రం గురువారం కొంతమేర సవరించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు.. వాఘా అట్టారీ సరిహద్దు నుంచి పాకిస్థానీలు స్వదేశానికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాక్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులోభాగంగా సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. సరిహద్దులోని అట్టారీ, వాఘా సరిహద్దును సైతం మూసివేస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీలు దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు ఏప్రిల్ 30వ తేదీ తుది గడువుగా నిర్ణయించింది. ఇక న్యూఢిల్లీలోని పాక్ రాయబారిని సైతం భారత్ వీడి వెళ్లాలని స్పష్టంచేసింది. అందుకు వారం రోజులు గడువు విధించింది. దీంతో చాలా వరకు భారత్‌లోని పాకిస్థానీలు దేశం వీడి స్వదేశానికి పయనమయ్యారు. అలాగే వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీల ఆచూకీ కనుగొని వారి వివరాలను సైతం కేంద్రానికి ఇవ్వాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దేశంలోని సీఎంలకు ఫోన్ చేసి మరి స్పష్టం చేశారు.

# భారత్‌తో యుద్ధమంటే పాక్‌కు వణుకే

## 1993లో సిఐఎ పత్రం



**న్యూఢిల్లీ, మే 1:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో భారత్ 36 గంటల్లో తమపై దాడి చేస్తుందని పాకిస్థాన్ సమాచార మంత్రి అలావుల్లా తరార్ పేర్కొనడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ పరిస్థితుల్లో 1993లో భారత్-పాక్ సంబంధాలపై అమెరికా నిఘా సంస్థ ఓ రహస్య అంచనాలు ప్రచురించింది. ఇస్లామాబాద్‌కు న్యూఢిల్లీ అంటే లోలోపల ఉన్న భయాలను దీనిలో వెల్లడించింది. నేషనల్ ఇంటెలిజెన్స్ ఎస్టిమేట్ (ఎన్ఐఇ) ఇరు దేశాల సంబంధాలను పరిశీలించి ఈ పత్రాన్ని తయారుచేసింది. ఒకవేళ యుద్ధం మొదలైతే.. దానికి కశ్మీర్ కారణం ఉంటుందని అంచనా వేసింది. పాకిస్థాన్ ఆ సమయంలో కచ్చితంగా వెనుకంజ వేస్తుందని తెలిపింది.

**1993 అంచనాలు ఇవి..**

నాడు ఎన్ఐఇ సిఐఎకు పనిచేసే బ్రూస్ రీడెల్ నేతృత్వంలో పత్రాన్ని సిద్ధం చేశారు. నాటికి భారత్‌లో బాబ్రీ మసీద్ ఘటన చోటుచేసుకోగా.. పాక్ అంతర్గత కలహాలతో సతమతమవుతోంది. అణ్వాయుధాల విషయం ఇంకా బాహ్య ప్రపంచానికి తెలియలేదు. నాడు సిఐఎ అంచనా ప్రకారం ఇరు దేశాల మధ్య పూర్తి స్థాయి యుద్ధం జరగడానికి 20 శాతం అవకాశం ఉంది. దీనికి తప్పుడు అంచనాలు, కవ్వింపు చర్యలు, ప్రతిచర్య, పెద్ద ఉగ్రదాడి, సైనిక విన్యాసాలపై అపోహలు, హఠాత్తుగా చెలరేగే మత విద్వేషాలు వంటివి కాణం కావచ్చని పేర్కొంది.

ఇక ఇటు భారత్ కానీ అటు పాకిస్థాన్ కానీ యుద్ధం కోరుకోవడం లేదని ఆ పత్రం వెల్లడించింది. కానీ, భారత్ ఎదుగుదలను చూసి పాక్ నిర్ఘాంతపోయి.. కశ్మీర్‌లో వేర్పాటువాద శక్తులతో చేతులు కలపడం, ఉగ్రవాదులతో జట్టు కట్టడం వంటివి చేసే అవకాశం ఉందని వెల్లడించింది. కశ్మీర్‌ను వేరు చేసేందుకు సాయుధ ఉగ్రమూకలకు శిక్షణ, ఆయుధాలు సమకూర్చడం వంటివి చేస్తుందని పేర్కొంది.

**పాక్ వ్యూహాత్మక భయం..**

అప్పటికే ఆధిపత్యం భారత్‌వైపు మొగ్గిందని పేర్కొంది. ఆర్థికంగా, సైనిక పరంగా, దౌత్యపరంగా న్యూఢిల్లీ వేగంగా ఎదుగుతోందని అభివర్ణించింది. ఇరు దేశాల మధ్య ఆ అంతరాన్ని పాక్ అందుకోలేదని వెల్లడించింది. ఆ సమయంలో భారత్‌కు కేవలం అంతర్గత సమస్యలు, ఆర్థిక వృద్ధి సవాలుగా ఉంది. నాడు పివి నరసింహారావు ప్రధానిగా, మన్మోహన్‌సింగ్ ఆర్థిక మంత్రి ఉన్నారు. ఇక పాకిస్థాన్ మాత్రం సైనిక పాలన, రాజకీయ అస్థిరత, ఆర్థిక పతనం మధ్య ఊగిసలాడుతోంది. ఆ దేశంలో భయంతోనే.. కశ్మీర్‌లో విద్వేషాలను మరింత ఎగదోసింది. ఇక ఈపత్రం కేవలం సిఐఎ మాత్రమే విశ్లేషించకుండా శ్వేతసౌధం, విదేశాంగ శాఖకు బ్రీఫింగ్ ఇచ్చేందుకు వినియోగిస్తారు. బిల్ క్లింటన్ హయాం నుంచి దక్షిణాసియాకు ప్రాధాన్యం పెరిగింది.

## అయోధ్య శిఖరంపై బంగారు కలశం



**అయోధ్య, మే 1:** అయోధ్య రామాలయ శిఖరంపై బంగారు తాపడంతో చేసిన కలశాన్ని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. 20 గేజ్ రాగి షీట్‌కు బంగారు పూత వేసి దాన్నే ఆలయ శిఖరంపై ప్రతిష్ఠించనున్నారు. మరోవైపు, ఆలయ మొదటి అంతస్తులోని రామ దర్బార్‌లో బంగారు తలుపును ఏర్పాటు చేయనున్నారు. రామ భక్తులు కోరుకున్నట్లుగానే ఆలయ శిఖరంపై కలశాన్ని ఏర్పాటు చేయబోతున్నామని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ అనిల్ మిశ్రా తెలిపారు. భక్తుల కల త్వరలో నెరవేరబోతోందని చెప్పారు. కలశంపై బంగారు పూత పూసే పని జరుగుతోందని వెల్లడించారు. ప్రాకార నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. బంగారు తాపడం చేయనున్న కలశం శరవేగంగా రామాలయ నిర్మాణ పనులు మరోవైపు, రామ దర్బార్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. రామ దర్బార్‌లో బంగారు తలుపును త్వరలో ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నట్లు వెల్లడించారు. రామ్ దర్బార్‌లోని విగ్రహాలు ఈ నెలలో వచ్చే అవకాశం ఉందన్నారు. ఆలయ ఈశాన్యంలో శివాలయం నిర్మాణం జరుగుతోంది. నైరుతిలో సూర్యదేవుని ఆలయం నిర్మితమవుతోంది. రామమందిరంలో ఏడు మండపాల నిర్మాణం త్వరలోనే పూర్తికానున్నాయి. అన్ని విగ్రహామూర్తులు ఆలయ సముదాయానికి చేరుకున్నాయి.

## ఖనిజాల ఒప్పందంపై ఎట్టకేలకు
# ఉక్రెయిన్-యుఎస్ సంతకం

**వాషింగ్టన్, మే 1:** ఉక్రెయిన్-అమెరికా మధ్య ఎట్టకేలకు అరుదైనఖనిజాల తవ్వకాల ఒప్పందం కుదరింది. యుఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బీసెంట్, ఉక్రెయిన్ ఫస్ట్ డిప్యూటీ ప్రధాని యులియా సిర్దెంకో ఈ ఒప్పందంపై సంతకం చేశారు. దీంతో ఉక్రెయిన్‌లో అరుదైన సహజ వనరులు అయిన అల్యూమినియం, గ్రాఫైట్, చమురు, సహజవాయువు, ఇతర ఖనిజాలను తవ్వుకునేందుకు అమెరికాకు అనుమతి లభించినట్టయింది.

ఈ ఒప్పందం కుదరడం వల్ల ఉక్రెయిన్‌లో అమెరికా సంయుక్త నిధిని ఏర్పాటు చేయనుంది. ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి చేపట్టాల్సి పలు అభివృద్ధి ప్రాజెక్టుల్లో యుఎస్ పెట్టుబడిదారులకు ప్రాధాన్యత లభించనుంది. ఈ ఒప్పందం కుదరడంపై అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్ ఎక్స్‌లో పోస్టు చేసింది. 'ఉక్రెయిన్ పునర్నిర్మాణానికి కావాల్సిన ఉమ్మడి పెట్టుబడి నిధిని స్థాపించడానికి ఉక్రెయిన్, అమెరికాలు సంతకం చేశాయి. స్వేచ్ఛాయుత, సార్వభౌమ, సంపన్నమైన ఉక్రెయిన్ కోసం ట్రంప్ నిబద్ధతను ఈ చరిత్రాత్మక ఆర్థిక భాగస్వామ్యం సూచిస్తుంది' అని తెలిపింది.

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు తాము చొరవ తీసుకుంటామని, అందుకు బదులుగా ఉక్రెయిన్‌లో ఖనిజాల తవ్వకానికి తమను అనుమతించాలని యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ గతంలో ప్రతిపాదించిన విషయం విదితమే. ఈ యేడాది ఫిబ్రవరిలోనే ఈ ఒప్పందంపై ఇరు దేశాలుసంతకం చేయాల్సి ఉండగా, ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ట్రంప్, జెలెన్‌స్కీ మధ్య మీడియా ముందే మాటల యుద్ధం జరిగింది. దీంతో అప్పటి నుంచి ఇది అలాగే ఉండిపోయింది. అయితే ఈ ఒప్పందం కోసం ఇరుదేశాలు చాలా రోజులుగా తెరవెనుక ప్రయత్నాలు సాగించాయి.

## అక్కను ప్రేమిస్తున్నాడని తమ్ముళ్ల ఘాతుకం

**న్యూఢిల్లీ, మే 1:** తమ అక్కను ప్రేమిస్తున్నాడన్న కోపంతో ఇద్దరు మైనర్లు దారుణానికి ఒడిగట్టారు. వార్నింగ్ ఇచ్చినా వినకపోవడంతో అక్క ప్రియుడ్ని చంపడానికి సిద్ధమయ్యారు. స్నేహితుడితో కలిసి ప్లాన్ వేశారు. అక్క ప్రియుడ్ని దొరకబుచ్చుకుని నడిరోడ్డుపై కత్తులతో దాడి చేశారు. ఇష్టం వచ్చినట్లు పొడిచారు. తీవ్రంగా గాయపడ్డ బాధితుడు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నాడు. ఈ సంఘటన ఢిల్లీలో ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే ఢిల్లీకి చెందిన లావిష్ తన కటుంబంతో కలిసి రానా పార్క్‌లోని లిబాస్‌పూర్‌లో ఉంటున్నారు. లావిష్ బదార్ పూర్‌కు చెందిన ఓ బిల్డర్ దగ్గర పని చేస్తున్నాడు. షాలీమార్ భాగ్‌లోని లయన్ బ్లడ్ సెంటర్‌లో పని చేస్తున్న ఓ యువతితో అతడికి పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమగా మారింది. ఈ ప్రేమ విషయం యువతి ఇద్దరు తమ్ముళ్లకు తెలిసింది. వారు ఈ ప్రేమను వ్యతిరేకించారు. తమ అక్కకు దూరంగా ఉండాలంటూ గతంలో కొన్నిసార్లు లావిష్‌కు వార్నింగ్ ఇచ్చారు. అయితే, లావిష్‌మాత్రం వారి వార్నింగ్ పట్టించుకోలేదు. దీంతో అతడ్ని చంపాలని నిశ్చయించుకున్నారు. మరో మిత్రుడి సాయం తీసుకున్నారు. మంగళవారం నాలుగు గంటల సమయంలో అతడిపై దాడికి తెగబడ్డారు. పట్ట పగలు నడిరోడ్డుపై అతడ్ని కత్తులతో పొడిచారు. లావీష్‌కు వారి నుంచి తప్పించుకోవడానికి పరుగులు పెట్టాడు. ఒంటి నిండా గాయాలతో ఉన్న అతడ్ని చూసిన పాదచారులు.. వెంటనే దగ్గరలోని బాబా సాహెబ్ అంబేద్కర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

# రాణా నమూనాలు సేకరణకు కోర్టు అనుమతి



**న్యూఢిల్లీ, మే 1:** ముంబయి ఉగ్రదాడి కేసులో ప్రధాన సూత్రధారి తహవ్వుర్ హుస్సేన్ రాణా వాయిస్, చేతిరాత నమూనాలను సేకరించేందుకు ఢిల్లీ కోర్టు అనుమతి ఇచ్చింది. నమూనాలను సేకరించాలని బుధవారం ఎన్ఐఏ అభ్యర్థించగా, ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి చందర్ జిత్ సింగ్ ఈ మేరకు ఆమోదం తెలిపారు. ఇక సోమవారమే రాణా ఎన్ఐఏ కస్టడీని ఢిల్లీ కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన 18రోజుల కస్టడీ గడువు ముగియడం వల్ల రాణాను కోర్టు ముందు హాజరుపర్చారు. ఈ క్రమంలోనే ప్రత్యేక కోర్టు మరో 12 రోజులపాటు కస్టడీకి పొడిగించింది. ఇక ఎన్ఐఏ కస్టడీలో ఉన్న రాణాను ఇటీవల ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు విచారించగా, తప్పించుకునే విధంగా సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. విచారణకు ఏ మాత్రం సహకరించలేదని సమాచారం. 26/11 ముంబయి ఉగ్రదాడులతో తనకు ఎలాంటి సంబంధం లేదని విచారణలో రాణా వెల్లడించినట్లు తెలుస్తోంది. ఇక తహవ్వుర్ రాణా పాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడు. ముంబయి దాడులకు ముందు ఆకుట్రకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబయిలో రెక్కీ నిర్వహించాడు. అతడికి తహవూర్ రాణా సహకరించినట్లు ఆరోపణలున్నాయి. 15ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహి స్తున్నపుడు అతడికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబయిలో ఉగ్రదాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉన్నట్లు తెలియడం వల్ల రాణా, హెడ్లీపై ఉగ్రదాడులు, కుట్ర కేసులు నమోదు చేశారు.

26/11 దాడులు జరిగిన ఏడాది తర్వాత షికాగో ఎఫ్‌బీఐ అధికారులు రాణాను అదుపులోకి తీసుకున్నారు. దాదాపు 14 ఏళ్ల పాటు అమెరికా జైల్లో శిక్ష అనుభవించిన అతడిని అప్పగింత ప్రక్రియలోభాగంగా భారత్ తీసుకొచ్చారు. అయితే అంతకుముందు విచారణలో పలువు కీలక విషయాలు చెప్పినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ఆర్మీ వైద్యదళంలో కొంత కాలం పనిచేసి బయటికొచ్చినట్లు, ఆ తర్వాత కూడా లష్కరే ఉగ్రవాదులు, పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐ సంబంధీకులను కలిసేటప్పుడు ఆర్మీ యూనిఫాంనే రాణా ధరించేవాడని సమాచారం.

## ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు.. జెరూసలెంను అలుముకున్న పొగ

**జెరూసలెం, మే 1:** ఇజ్రాయెల్‌లో భీకర కార్చిచ్చు చెలరేగింది. జెరూసలెం శివారులోని అడవుల్లో మంటలు ఎగసిపడుతున్నాయి. ఆ నగరంలో దట్టమైన పొగ అలముకుంది. దీంతో దేశంలో అత్యవసర పరిస్థితి ఏర్పడింది. 24 గంటల్లో వేలాది మంది స్థానికులను అధికారులు సురక్షిత ప్రాంతానికి తరలించారు. దేశ చరిత్రలో అతిపెద్ద అగ్నిప్రమాదాల్లో ఒకటిగా దీనిని అధికారులు అభివర్ణిస్తున్నారు. కార్చిచ్చు కారణంగా 13 మంది గాయపడ్డారు. అయితే ప్రాణనష్టం ఇంకా తెలియరాలేదు. ప్రస్తుతం ఈ కార్చిచ్చు దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వాతావరణం పొడిగా ఉండటం, బలమైన గాలుల వల్ల ఈ మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయి. ఈ అగ్ని కీలలు జెరూసలెం నగరానికి చేరుకోవచ్చని ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. ఇది జాతీయ అత్యవసర పరిస్థితి అని అన్నారు. జెరూసలెంను రక్షించుకోవడం ప్రస్తుత ప్రాధాన్యం అని పిలుపునిచ్చారు. టెల్ అవీవ్, జెరూసలెంను కలిపే రోడ్డును మూసివేశారు. రహదారులు మొత్తం దట్టమైన పొగ కమ్ముకుంది. రోడ్డు మార్గంలో మంటలు చుట్టుముట్టడంతో, పలువురు తమ వాహనాలు విడిచిపెట్టి పెరుగెడుతున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సహాయక చర్యల కోసం సైన్యం కూడా రంగంలోకి దిగింది. అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు.

## ఐదు బాటిళ్ల లిక్కర్‌తాగి ప్రాణం తీసుకున్న యువకుడు

**కోలార్, మే 1:** మద్యం ఆరోగ్యానికి హానికరం అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. రెగ్యులర్‌గా తాగితే లివర్ డామేజ్ అవ్వడంతో పాటు, హార్ట్ ఫెయిల్ అవుతుందని తెలిసినా కూడా కొంతమంది తాగేవాళ్లు ఉన్నారు. ఇక, స్పీడుగా మద్యం తాగితే ఉన్నపళంగా ప్రాణాలే పోతాయి. అయితే, ఈ విషయం తెలియక కర్నాటకలోని కోలార్ జిల్లా పూజారహళ్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు తన ప్రాణం కోల్పోయాడు. వివరాల్లోకి వెళ్తే.. కార్తీక్ అనే 21 ఏళ్ల యువకుడు నీళ్లు కలపకుండా 5 క్వార్టర్ల మద్యం బాటిల్లు తాగుతానంటూ తన స్నేహితులతో పందెం వేశాడు. ఓడిపోతే తాను రూ. 10 వేలు ఇస్తానని వెంకట రెడ్డి అనే వ్యక్తితో సవాలు కూడా చేసినట్లు తెలుస్తోంది. పందెం కుదరడంతో కార్తీక్ తన దగ్గర ఉన్న డబ్బుతో ఐదు బాటిళ్ల మద్యాన్ని తెచ్చుకున్నాడు. ఒక్క చుక్క నీరు కూడా కలపకుండా ఏకంగా 5 బాటిళ్ల మద్యాన్ని గడగడా తాగేశాడు. ఆ ఆల్కహాల్ అతని శరీరంలోకి చేరడంతో కార్తీక్ ఆరోగ్యం ఒక్కసారిగా క్షీణించింది. వెంటనే అతడిని కోలార్ జిల్లాలోని ముల్బాగల్‌లోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ కార్తీక్ చికిత్స పొందుతూ తన ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంకట రెడ్డి సహా ఆరుగురు వ్యక్తులపై నంగలి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

2-5P□g7exHMNWJQE.qxd:2-5P□g7exHMNWJQE.qxd 01/01/01 10:40 AM Page 1



# కేంద్రం చేపడుతున్న కులగణన సర్వేను స్వాగతిస్తున్నాం

## నెరవేరనున్న రాహుల్ విజన్

### పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశ జనాభా లెక్కలతోపాటు, కులగణన కూడా చేపట్టాలనే సంచలన నిర్ణయం కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి, కేబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో జనాభా లెక్కల్లో ఎస్సీ, ఎస్టీ మినహా ఇతర కులాలను పరిగణనలోకి తీసుకునేవారు కాదని, ఈ విషయంపై రాహుల్‌గాంధీ ఎన్నోసార్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారని గుర్తుచేశారు. దీంతో రాహుల్‌గాంధీ విజన్ నెరవేరబోతోందని అన్నారు.దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన చేశామని ఆయన అన్నారు.ఇది స్వతంత్ర దేశంలోనే మొదటిదని వివరించారు. తెలంగాణలో నిర్వహించిన కులగణన దేశానికి ఆదర్శం అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర సామాజిక, ఆర్థిక, కుల సర్వే నిర్వహించడం జరిగిందనిజనాభాలో 56.32 శాతం మంది వెనుకబడిన కులాలకు చెందినవారని తేలిందని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని అసెంబ్లీలో ఆమోదముద్ర వేశామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కుల గణనకు అంగీకరించాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద నిరసన తెలియజేశామని గుర్తుచేశారు.

# డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం నేడే దోస్త్ నోటిఫికేషన్

## 3 విడతల్లో ప్రవేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల కోసం శుక్రవారం దోస్త్ నోటిఫికేషన్ విడుదల కానుంది. మధ్యాహ్నం పన్నెండున్నర గంటలకు ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి దోస్త్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మగాంధీ, శాతవాహన, జేఎన్టీయూహెచ్, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీల్లో బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఏ, తదితర సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం కానుంది. మూడు విడతల్లో ప్రవేశాలు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. దోస్త్ వెబ్‌సైట్, మొబైల్ యాప్, మీసేవ యాప్, మీసేవ కేంద్రాల ద్వారా ప్రవేశాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

# అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మే 1. ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం సిర్సవాడలో యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.



మంగళి రమేష్ (ఫైల్)

సిరసవాడ గ్రామానికి చెందిన మంగలి రమేష్ (30) అదే గ్రామంలో తన కులవృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. మంగళి రమేష్ తల్లిదండ్రులు గతంలోనే చనిపోవడంతో తన నాయనమ్మ రామలక్ష్మమ్మ దగ్గర ఉంటున్నాడు. గురువారం ఉదయం రమేష్‌ను నిద్ర లేపడానికి వెళ్లి తలుపులు కొట్టగా రమేష్ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో అతని నాయనమ్మకు ఇంటి గది కిటికీలో నుంచి చూడగా చున్నీతో ఉరేసుకొని విగతజీవిగా కనిపించాడు. అది చూసిన నాయనమ్మ తన మనవడు మృతి చెందినట్లు గుర్తించి బోరున విలపిం చడంతో చుట్టుపక్కల వారు వచ్చి చూసి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన రమేష్ ఒంటిపై రక్తపు మరకలు, గాయాలు ఉండడంతో గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉరి వేసుకునే క్రమంలో తగిలిన గాయాలా లేక వేరే ఏమైనా గాయాలా అనే విషయాలు పోలీసు విచారణలో తెలియాల్సి ఉంది. మృతుడి తండ్రికి రెండో భార్య కూడా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. వీరి మధ్య ఆస్తి తగాదాలు ఉండడం వల్ల ఇతని మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నానమ్మ రామలక్ష్మమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాడూరు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.



స్వాధీనం చేసుకున్న బంగారం బిస్కెట్లు

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా బంగారం పట్టివేత

## స్వాధీనం చేసుకున్న అధికారులు

**హైదరాబాద్ (శంషాబాద్) మే 1, ప్రభాతవార్త :** హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో గురువారం భారీగా బంగారం పట్టుబడింది. డిఆర్ఐ అధికారులు స్వాధీనం చేసుకున్న బంగారం విలువ మూడు కోట్ల 45 లక్షల రూపాయలు ఉంటుందని అంచనా. గురువారం తెల్లవారుజాము నదుబాయ్ లోని మస్కట్ నుంచి వచ్చిన ప్రయాణికుడి లగేజ్‌ను చెక్ చేయగా అక్రమంగా తరలిస్తున్న బంగారం పట్టుబడింది. ప్రయాణికుడు తను లగేజ్ బ్యాగ్ లో దాచుకొని తీసుకు వస్తున్న బంగారాన్ని తనిఖీలు భాగంగా అధికారులు గుర్తించారు. ప్రయాణికుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మూడున్నర కోట్ల విలువైన బంగారాన్ని డిఆర్ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మూడు కిలోల 500 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్న అధికారులు తెలిపారు.

# ఎల్ఆర్ఎస్‌కు 3 రోజులు గడువు పెంపు

## ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్)కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్నిమరో 3 రోజులు పొడిగించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి ఈ మేరకకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అక్రమ ప్లాట్ల క్రమబద్ధీకరణను వేగవంతం చేసేందుకు సర్కార్ 25 శాతం డిస్కౌంట్‌తో వన్ టైమ్ సెటిల్మెంట్ (ఎల్ఆర్ఎస్)పథకాన్ని తీసుకొచ్చింది. అయితే, 2020లో అందుకు సంబంధించి మొత్తం 25,67, 107 దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు సుమారు 8 లక్షల అప్లికేషన్లను మాత్రమే అధికారులు క్లియర్ చేశారు. మిగిలిన వాటిని కూడా పరిష్కరించాలని ఉద్దేశంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో 25 శాతం రాయితీతో ప్రభుత్వం వన్టైమ్ సెటిల్మెంట్ను ప్రకటించింది. కానీ, అందుకు లాస్ట్ డేట్ గడువు మార్చి 31న ముగియగా.. దరఖాస్తుదారుల అభ్యర్థన మేరకు ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. ఈ నేపథ్యంలోనే మరో మూడు రోజులు వన్ టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని పొడిగిస్తూ రాష్ట్ర పురపాలక, పట్టాణాభివృద్ధి శాఖ సెక్రటరీ టీకే శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు.

# రెవెన్యూ అవగాహన సదస్సులకు అనూహ్య స్పందన

## 555 మండలాల్లో పూర్తి.. భూ సమస్యలపై 11,630 దరఖాస్తులు స్వీకరణ

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూ సమస్యలు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ఏమాత్రం ఆటంకం కలగకుండా ఉండేలా పైలట్‌గా ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, నారాయణ్‌పేట్ జిల్లా మద్దూర్, ములుగు జిల్లా వెంకటాపూర్ నాలుగు మండలాల్లో పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారు. ఇదే సమయంలో ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక మండలంలో రెండు గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తోంది. ఈ రెండు సదస్సుల్లో కలెక్టర్లు స్వయంగా పాల్గొనాలని ఆదేశించింది. ఇందుకోసం మండల స్థాయిలో తహశీల్దార్ డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో రెండు బృందాలను ఏర్పాటు చేసింది. ఈ భూభారతి చట్టం రైతులకు అర్థమయ్యే విధంగా చట్టాన్ని అమలు చేసే అధికారులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించింది. భూభారతి చట్టంలో కీలక పాత్ర వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక సవాల్‌గా తీసుకొని విస్తృత స్థాయిలో జిల్లాల్లో పర్యటించి రోజుకు రెండు, మూడు అవగాహనా సదస్సులలో స్వయంగా పాల్గొన్నారు. ఏప్రిల్ 17వ తేదీనుంచి 30వ తేదీవరకు దాదాపు 20 జిల్లాల్లో సుమారు 45 సదస్సులలో పాల్గొన్నారు. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17వ తేదీ నుంచి 30వ తేదీవరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. ఈ సదస్సుల్లో చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే మరోవైపు ఆయా మండలాల్లో భూసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు అందజేశారు. ఒక ప్రత్యేక ఫార్మాట్ లో తయారు చేసిన దరఖాస్తులను రెవెన్యూ సదస్సుకు ముందు రోజే ప్రజలకు అందించారు లింగంపేటలో 3,702, వెంకటాపూర్‌లో 3,969, మద్దూర్‌లో 1,341, నేలకొండపల్లిలో 2,618 మొత్తం 11, 630 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో ప్రధానంగా పీపీబీకి సంబంధించి 3,446, సాదాబైనామాలపై 2,796 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులన్నింటిని ఏరోజుకు ఆరోజు కంప్యూటర్ లో నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపించారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఈ సదస్సుల్లో పాల్గొన్నారు. హైదరాబాద్ మినహా 605 మండలాలకు గాను 555 మండలాలలో బుధవారం నాటికి సదస్సులు పూర్తి అయ్యాయి. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూన్ 2వ తేదీ నాటికి ఆ నాలుగు మండలాల్లో భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. మరోవైపు హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలాన్నిపైలట్ గా తీసుకొని 28 మండలాల్లో పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. మంత్రి పొంగులేటి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం దార్శనికతతో తీసుకువచ్చిన భూభారతి చట్టం విప్లవాత్మక మార్పుకు నాంది పలకబోతోంది. నూటికి నూరు శాతం ప్రజలే కేంద్ర బిందువుగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రైతు సంక్షేమమే లక్ష్యంగా ఈ చట్టం ఉంది. ఈచట్టానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. జిల్లాల్లో పర్యటించిన సందర్భంలో తమ భూ సమస్యలు ఈ భూభారతి చట్టంతో పరిష్కారమవుతాయనే నమ్మకం,విశ్వాసాన్ని రైతులు వ్యక్తం చేశారు. ధరణితో వారు అనుభవించిన కష్టాలను,బాధలను వ్యక్తం చేశారు. ధరణి తో వారు ఎదుర్కొన్న సమస్యలను చెప్తుంటే వారు పడ్డ కష్టం కళ్ళముందే కనిపించింది. రైతుల భూ సమస్యలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించడానికి అధికార యంత్రాంగాన్ని సంసిద్ధం చేశాం. ఇకనుండి రైతులు ఏ కోర్టుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రెవెన్యూ కార్యాలయంలోనే వాళ్ళ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.ప్రజల వద్దకే అధికారులు వచ్చి పైసా ఖర్చు పరిష్కరించే విధానం నిరంతరం కొనసాగుతుంది.

ఈ నెల 5వ తేది నుంచి రాష్ట్రం లోని 28 జిల్లాల్లో జిల్లాకు ఒక మండలంలో పూర్తి స్థాయిలో భూ భారతిని అమలు చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఆ చట్టం పూర్తి స్థాయిలో అమలు జరిగినప్పుడే రైతులకు నిజమైన న్యాయం లభిస్తుంది. ఆ దిశగా మా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్న సంగతి తెలిసిందే.

# అసోం సిఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## గాంధీభవన్ వద్ద రోడ్డుపై మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీతారావు బైఠాయింపు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని తిరస్కరించి మనుధర్మం తో పాలించేందుకు సంఘపరివార్ చేసే కుట్రలో భాగంగా మహిళలను రాజకీయాల్లోకి రాకుండా అడ్డుకొనేందుకు వారి శీలహనం చేసే దిశగా అసోం ముఖ్యమంత్రి హేమంత్ బిస్వాస్ అనా గరికంగా వ్యాఖ్యలు చేశారని ఇది సభ్య సమాజానికి



సిగ్గుచేటని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. అస్సాం సీఎం హేమంత్ బిస్వాస్ శర్మ అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా గురువారం గాంధీ భవన్ వద్ద రోడ్డు మీదబైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

గాంధీభవన్‌లో ఆఫీస్ బేరర్ల సమావేశంలో సికింద్రాబాద్, ఖైరతాబాద్, రంగారెడ్డి, ఇతర సమీపజిల్లాల నుంచి పెద్దఎత్తున ఆఫీస్ బేరర్లు వచ్చి సమా వేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ కాంగ్రెస్‌లో మహిళలు పదవులు కావాలంటే శీలం కోల్పోక తప్పదని చెప్పడం ఆయన స్థాయికి తగది కాదని అన్నారు. మహిళలను అవమాన పరచడమే అని మొగలి సునిత అన్నారు. సిఎం హేమంత్ బిస్వాశర్మ మాటలు స్త్రీజాతిని అవమాన పరిచేలా ఉందని అన్నారు.

అనాగరికంగా బిస్వాస్‌శర్మ మాట్లాడరని ఇది బిజెపికి మహిళల పట్ల ఉన్న చులకన భావం తెలుపుతోందని అన్నారు. బిజెపి పార్టీ మొత్తంగా ఇదే విధంగా మహిళల పట్ల ఇదే భావంతో ఉందా లేక పోతే వెంటనే ఆయనను సిఎం పదవి నుంచి దించివేయాలని ఆమె డిమాండ్‌చేశారు. అస్సాం సిఎం బేషర్తుగా క్షమాపణ చెప్పాలని అన్నారు. హేమంత్ బిస్వా ఫోటోకు చెప్పుల దండ ఏర్పాటు చేయాలని సునీత ఇచ్చిన పిలుపు మేరకు పోలీసులు అప్రమత్తమై ఏలాంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా నిలువరించారు. పోలీసులు నిరసన దిగిన మహిళలను అరెస్ట్ చేసి బండ్లగూడా, కంచంబగ్,చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్లకు తరలించారు. కంచన్‌బాగ్ పోలీసు స్టేషన్‌లో ఇద్దరు మహిళా కాంగ్రెస్ నేతలు స్పృహ కోల్పోయారు.

# తెలుగులో రాసిన వాళ్లకు మార్కులు ఎలా వేశారు?.. టిజిపిఎస్సీని నిలదీసిన హైకోర్టు

## సబ్జెక్ట్ నిపుణులు మూల్యాంకనం చేసి మార్కులు వేశారన్న టిజిపిఎస్సీ న్యాయవాది

### గ్రూప్1 పిటిషన్లపై హైకోర్టులో నేడు మరోసారి విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** గ్రూప్1 నియామకాలు చేపట్టొద్దంటూ హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని టీజీపీఎస్సీ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల వల్ల గ్రూప్1 నియామక ప్రక్రియ ఆలస్యమవుతోందని, దీనివల్ల అర్హులైన అభ్యర్థులు అన్యాయానికి గురవుతున్నారని మధ్యంతర పిటిషన్‌లో టీజీపీఎస్సీ పేర్కొంది. మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నా యంటూ గ్రూప్1 అభ్యర్థులు దాఖలు చేసిన పిటిషన్లతో పాటు టీజీపీఎస్సీ దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌పైనా గురువారం కూడా హైకోర్టులో వాదనలు జరిగాయి.గ్రూప్1 మెయిన్స్ పరీక్షల నిర్వహణలో టీజీపీఎస్సీ అడుగడుగునా నిబంధనలు ఉల్లంఘించిందని పిటిషనర్ల తరఫు న్యాయవాది రచనారెడ్డి వాదించారు.ప్రిలిమ్స్, మెయిన్స్‌కు ఒకే నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ, హాల్ టికెట్లు మాత్రం వేర్వేరుగా జారీ చేశారని కోర్టుకు తెలిపారు.ఎంపిక చేసుకున్న అభ్యర్థులకు వరుసగా నెంబర్లు కేటాయించడం కోసమే ఈ విధంగా మెయిన్స్ కోసం మరోసారి హాల్‌టికెట్లు జారీ చేశారని వాదించారు. పరీక్షా కేంద్రాల కేటాయింపులోనూ నిబంధనలు ఉల్లంఘించారన్నారు. కోటి మహిళా విశ్వవిద్యాలయంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో కేవలం మహిళా అభ్యర్థులను మాత్రమే కేటాయించారని,అంత కంటే ఆర్నెల్ల ముందు జరిగిన ప్రిలిమ్స్‌లో పురుష అభ్యర్థులను కేటాయించిన అధికారులు, మెయిన్స్ విషయంలో వ్యవహరించిన తీరు సరిగ్గా లేదని రచనా రెడ్డి వాదించారు. మెయిన్స్ పరీక్ష రాసిన అభ్యర్థుల సంఖ్య విషయంలోనూ గందరగోళం ఏర్పడిందని, అధికారులు తుది మార్కులు ప్రకటించే సమయానికి పది మంది అభ్యర్థులను ఎక్కువగా చూపారని ఆమె కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.కొన్ని పరీక్షా కేంద్రాల్లో పక్కపక్కన లేదా ఒకరి వెనుక మరొకరు కూర్చున్న అభ్యర్థులకు ఒకే విధమైన మార్కులు రావడం అక్రమాలు జరిగాయనడానికి ఊతమిస్తోందన్నారు. మూల్యాంకనంలోనూ నిబంధనలు పాటించలేదన్నారు. దాదాపు రెండున్నర గంటలపాటు రచనా రెడ్డి వాదనలు వినిపించారు. కోర్టు సమయం ముగిసినా సాయంత్రం 6 గంటల వరకు ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు చెప్పిన అంశాలనే పదే పదే చెబుతున్నారని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రూప్1పై వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయని అన్నారు. ఒక పిటిషన్ తరఫు న్యాయవాది వినిపించిన వాదనల్ని, మరో పిటిషనర్ తరఫు న్యాయవాది వినిపిస్తున్నారని టీజీపీఎస్సీ న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఒకే అంశంపై పదే పదే వాదించకుండా ఇతర అంశాలేవైనా ఉంటే వాదించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. ఇదే కేసులో బుధవారం కూడా విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి జస్టిస్ ఎన్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, తమిళనాడులో ప్రజలకు ఎన్ని భాషలు వచ్చినా తమిళంలోనే మాట్లాడతారని,ఇక్కడ మాత్రం ఆంగ్లంలో మాట్లాడిన వారికే ఎక్కువ మర్యాద ఇస్తారని అన్నారు.ఇది నా స్వీయ అనుభవం కూడా. తెలుగులో గ్రూప్-1 పరీక్ష రాసిన వారికి తక్కువ మార్కులు వచ్చాయన్నది ఇక్కడ ప్రధాన ఆరోపణ. దీనికి కారణమేమిటో స్పష్టత ఇవ్వాలని అన్నారు. మెయిన్స్ మూల్యాంకంలో అనుసరించే ప్రాతిపదిక, మార్కుల కేటాయింపు విధానంపై వివరణ ఇవ్వాలని టీజీపీఎస్సీని ఆదేశించారు

# హైదరాబాద్‌లో టమాటా ఫైట్

## 11న అంతర్జాతీయ ఫెస్టివల్

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త :** తెలంగాణలో మరో అంతర్జాతీయ ఫెస్టివల్ జరగబోతోంది. ఇందుకు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వేదిక



కానుంది. హైదరాబాద్ నగరంలో మొట్ట మొదటి సారిగా టమాటా ఫైట్ ఫెస్టివల్ నిర్వహించబోతున్నారు. ఈ ఉత్సవం స్పెయిన్లోని ప్రసిద్ధ లా టమాటినా నుండి స్ఫూర్తి పొందింది. ఈ ఈవెంట్ ఈ నెల 11వ తేదీన ఉదయం 10 గంటల నుండి ఎక్స్‌పీరియం ఎకో పార్క్‌లో జరుగుతుంది. ఇక్కడ పాల్గొనేవారు వేల కిలోల టమాటాలను ఒకరిపై ఒకరు విసురుతూ ఆనందిస్తారు. ఒకరినొకరు టమాటాలతో కొట్టుకుంటూ సందడి చేయనున్నారు. ఇందుకు గాను ఇప్పటికే 1,000 కేజీల వరకూ టమాటాలను సిద్ధం చేశారు. అంతేకాకుండా ఈ టమాటా ఫైట్ ఫెస్టివల్‌లో లైవ్ డీజే సంగీతం, క్రేజీ ఫన్ జోన్, నృత్య ప్రదర్శనలు, ఫుడ్ స్టాల్స్, షాపింగ్ కోసం ఫ్లీ మార్కెట్, ఫన్ జోన్స్ కూడా ఉంటాయి. రుచికరమైన వంటలతో పలు రకాలకు సంబంధించిన ఫుడ్‌ను కూడా తినేందుకు అవసరమైన స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

అయితే టికెట్ల ధరలు 499 రూపాయల నుండి 3,499 రూపాయల వరకు ఉండనున్నాయని నిర్వాహకులు తెలియ జేశారు. ఈ ఫెస్టివల్‌లో ఉపయోగించిన టమాటాలను వృథా కాకుండా ఎరువుగా రీసైకిల్ చేసి, రైతులకు అందించనున్నారు. కాగా ఎండలతో అల్లాడుతున్న హైదరాబాదీలకు ఈ ఉత్సవం ఒక సరికొత్త సరదా అనుభవాన్ని అందించనుంది.

# పనులే ప్రామాణికంగా ముందుకు సాగండి

## ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ షానవాజ్ ఖాసిం

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ఎన్‌ఫోర్స్‌మెంట్ పని తీరు.. ప్రజలకు ప్రామాణికంగా ఉండాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ ఐఏఎస్ షానవాజ్ ఖాసిం అన్నారు. గురువారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం తన చాంబ ర్‌లో పదవీ బాధ్యతలను చేపట్టారు. అబ్కారీ భవన్‌కు తొలిసారిగా డైరెక్టర్‌గా వచ్చిన డైరెక్టర్ షానవాజ్ ఖాసిం కు ఇంచార్జ్ అడిషనల్ కమిషనర్, జాయింట్ కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషి జాయింట్ కమిషనర్ కేఏబీ శాస్త్రీ, నాలుగురు ఎస్ టి ఎఫ్ టీమ్‌లు పుష్పగుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికారు. షానవాజ్ ఖాసిం గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ డైరెక్టర్ పదవి పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. తెలంగాణను "డ్రగ్ ఫ్రీ" రాష్ట్రంగా మార్చడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు.నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రాపిక్ పదార్థాలకు వ్యతిరేకంగా ప్రస్తుతం కొనసాగుతున్న డ్రైవ్ కొనసాగించాలన్నారు. శాస్త్రీయ దర్యాప్తు విధానాలను అనుసరించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలన్నారు. శిక్షా రేటును పెంచి, నేరస్థులలో భయాన్ని కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా స్వేదనం చేసిన మద్యం (గుడుంబా) నేరాలు రాష్ట్రంలోని కొన్నిచోట్ల కొనసాగుతున్నాయి. వాటిని నిర్మూలించడంపై దృష్టి పెట్టాలన్నారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ (ఎన్‌డిపిఎల్) ప్రభుత్వ ఆదాయాన్ని ప్రత్యక్షంగా గండి కొడుతుందిని, కొన్నిసార్లు ఇలాంటి మద్యం ప్రజారోగ్య సమస్యలకు కూడా దారి తీయవచ్చు అన్నారు. ఇన్‌ఫ్లోను పూర్తిగా కట్టడి చేయడం, రాష్ట్రంలో దాని రవాణా మరియు అమ్మకాల కట్టడికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు కెటిఆర్‌కు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు హాజరు కానున్నారు. 2025 జూన్ 20, 21 తేదీల్లో ఇంగ్లాండ్‌లో జరిగే ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సదస్సుకు ముఖ్యవక్తగా పిలుస్తూ ఆ సంస్థ ప్రత్యేకంగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, ప్రొఫెసర్లు, వివిధ దేశాల నిపుణులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఇండియా సాధిస్తున్న ప్రగతిని కేటీఆర్ వివరించనున్నారు. 'భారత అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు' అనే థీమ్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్టు ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం వ్యవస్థాపకులు సిద్ధార్థ్ సేఠీ తెలిపారు. కేటీఆర్ తన అనుభవాలను, ఆలోచనలను అంతర్జాతీయ విద్యార్థులు, వివిధ దేశాల నిపుణులతో పంచుకుంటే చర్చలు మరింత ఆసక్తికరంగా ఉంటడంతో పాటు భారతదేశ అభివృద్ధి ప్రస్థానంలో భాగం అవ్వడానికి వారందరికీ స్ఫూర్తిగా ఉంటుందని సిద్ధార్థ్ సేఠి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచ సమస్యలను పరిష్కరించడంతో పాటు భారత్‌లోని స్థిరమైన అభివృద్ధికి అత్యాధునిక సాంకేతికతలు ఎలా ఉపయోగపడతాయన్న అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా వక్తలు చర్చిస్తారు. వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, నిపుణుల సమక్షంలో భారతదేశ ప్రగతిపథాన్ని, తెలంగాణలో అమలు చేసిన వినూత్న విధానాలను, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధి మోడల్‌ను కేటీఆర్ వివరించనున్నారు. ఈ సదస్సులో కేటీఆర్ పాల్గొంటే రాబోయే రోజుల్లో ప్రపంచంపై ఇండియా చూపే సానుకూల ప్రభావాన్ని, నాయకత్వ లక్షణాలను ప్రపంచానికి బలంగా చాటొచ్చని సిద్ధార్థ్ సేఠి తెలిపారు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించి, సదస్సుకు రావాలని సిద్ధార్థ్ కోరారు. ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరమ్ సమావేశం యూరప్‌లో భారత్‌కు సంబంధించిన అతి పెద్ద కార్యక్రమం. భారతదేశ పురోగతి, ఆవిష్కరణలను ప్రపంచానికి చూపే వేదిక. మనదేశ అభివృద్ధి, సాంకేతిక రంగాల్లో జరుగుతున్న మార్పులు, గ్లోబల్ సహకార అవకాశాలపై ఈ సమావేశంలో చర్చలు జరగనున్నాయి.

# మిరుదొడ్డి పోలీసుస్టేషన్‌లో ఎసిబి అధికారుల దాడులు

## ముగ్గురు మధ్యవర్తుల నుంచి రూ.10 వేల నగదు స్వాధీనం.. కేసు నమోదు

**మిరుదొడ్డి, మే 1, ప్రభాతవార్త :** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌లో ఎబిసి అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. సోదాలలో పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు సంతోష్‌కుమార్‌ను విచారణ చేసి ముగ్గురు మధ్యవర్తుల ద్వారా రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకొని సంతోష్‌కుమార్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఎసిబి అధికారి సుదర్శన్ విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బెజగామ రాజు అనే వ్యక్తి బైక్ యాక్సిడెంట్ ఘటనలో బైక్ పూర్తిగా డ్యామేజ్ కాగా సదరు బైక్‌ను ఢీ కొట్టిన హైదారాబాద్‌కు చెందిన వ్యక్తి నుంచి బైక్ యాక్సిడెంట్ కేసును సెటిల్మెంట్ చేస్తానని రూ.10 వేల లంచం హోంగార్డు సంతోష్ కుమార్ డిమాండ్ చేసినట్లు తెలిపారు.



హోంగార్డు సంతోష్ నుంచి రూ.10 వేలు స్వాధీనం చేసుకున్న దృశ్యం

సంతోష్‌కుమార్ సూచన మేరకు సదరు వ్యక్తి మండల కేంద్రంలోని రేణుక హోటల్ యజ మాని చెన్నె శేఖర్‌కు రూ.2 వేలు, దుర్గ భవాని వైన్స్‌లో పని చేస్తున్న కార్మికుడు నెరెళ్ల రాజుకు రూ. 3 వేలు, మరో వ్యక్తికి రూ.2 వేలు అందజేశారు.బాధితుని ఫిర్యాదు మేరకు నమ్మదగిన సమాచారంతో మిరుదొడ్డి పోలీసు స్టేషన్‌లో దాడులు నిర్వహించి హోంగార్డు సంతోష్‌కుమార్‌ను విచారణ చేసి ముగ్గురు మధ్యవర్తుల నుంచి రూ.7 వేలతోపాటు మొత్తం రూ.10 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. సంతోష్ కుమార్‌పై కేసు నమోదు చేసి హైదారాబాద్ నాంపల్లి ఎసిబి కోర్టు న్యాయ మూర్తి ముందు హాజరు పర్చినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. లంచం అడిగితే ఎసిబి టోల్ ఫ్రీ నంబరు 1064కు కాల్ చేయాలన్నారు.

# సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు విద్యార్థులు నీటిలో మునక

**కొల్లాపూర్, మే 1. ప్రభాతవార్త :** ఈత సరదా రెండు కుటుంబాల్లో విషాదం నింపిన సంఘటన వివరాలు నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రంలో ఉండే పోతినేని చెరువులో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి చెందారు. ముగ్గురు చిన్నారులు చెరువులో ఈతకు వెళ్ళి గల్లంతైన సమాచారం అందుకున్న అధికారులు చెరువు దగ్గరకు చేరుకుని స్థానికుల సహాయంతో ముగ్గురు చిన్నారుల మృతదేహాలు వెలికితీశారు. మృతి చెందిన చిన్నారులు గణేష్ రెడ్డి (13) రక్షిత (10)లు ఒకే కుటుంబానికి చెందిన అన్న, చెల్లెలు, ధర్మారెడ్డి పిల్లలు కాగా, వారి తల్లి రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కాగా, శ్రావణ్ (7) మరొక కుటుంబానికి చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. చిన్నారుల మృతదేహాలు చూసిన తల్లిదండ్రులు కన్నీరు, మున్నీరుగా విలపించారు.

# జింబాబ్వేపై బాంగ్లాదేశ్ ప్రతీకారం

## రెండో టెస్టులో 106 పరుగుల తేడాతో గెలుపు

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో తొలి టెస్టులో ఎదురైన ఓటమికి బంగ్లాదేశ్ ప్రతీకారం తీర్చుకుంది. ఛటోగ్రామ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో జింబాబ్వేను ఇన్నింగ్స్ 106 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ జట్టును చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే తమ మొదటి ఇన్నింగ్స్‌లో 227 పరుగులకు ఆలౌట్ అయింది. జింబాబ్వే బ్యాటర్లలో సీన్ విలియమ్స్ 67 పరుగులు, నిక్ వెల్చ్ 54 పరుగులతో అర్ధ సెంచరీలు చేసి రాణించారు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో స్పిన్నర్ తైజుల్ ఇస్లాం 6 వికెట్లు పడగొట్టి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అతడితో పాటు, నయీమ్ హసన్ 2 వికెట్లు, తాంజిమ్ ఒక్క వికెట్‌ను సాధించారు. అనంతరం బంగ్లాదేశ్ తమ మోదటి ఇన్నింగ్స్‌లో 444




పరుగుల భారీ స్కోరు సాధించింది. బాంగ్లా బ్యాటర్లలో షాద్మాన్ ఇస్లాం 120 పరుగులు, మెహిదీ హసన్ మీరాజ్ 104 పరుగులతో అద్భుతమైన సెంచరీలు సాధించి చెలరేగిపోయారు. వారిద్దరితో పాటు, ముష్ఫికర్ రహీం 40 పరుగులు, మోనిమల్ 33 పరుగులు, షకీబ్ 41 పరుగులతో రాణించారు. జింబాబ్వే బౌలర్లలో విన్సెంట్ మసెకేసా 5 వికెట్లు పడగొట్టగా, ముజారబానీ, వెల్లింగ్టన్ మసకడ్జా బెన్నట్ తలా వికెట్ సాధించారు. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా జింబాబ్వే ఆట తీరులో ఏ మాత్రం మార్పు రాలేదు. బంగ్లా బౌలర్ల ధాటికి రెండో ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 111 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా బౌలర్లలో మెహదీ హసన్ 5 వికెట్లుతో రెచ్చిపోగా, తైజుల్ ఇస్లాం 3 వికెట్లు పడగొట్టాడు. జింబాబ్వే బ్యాటర్లలో బెన్ కుర్రాన్ 46 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈ విషయంతో రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో బంగ్లాదేశ్ సమం చేసింది.




# జూన్ 12 నుండి మహిళల వరల్డ్ కప్

## మొత్తం 12 జట్లు, 33 మ్యాచ్‌లు.. లండన్‌లో ఫైనల్ మ్యాచ్

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరుగనున్న వుమెన్స్ టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌ను జులై 5న చారిత్రాత్మక లండన్‌లోని లార్డ్స్ మైదానంలో జరుగనున్నది. ఈ విషయాన్ని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గురువారం ప్రకటించింది. ఈ టోర్నీలో 12 జట్లు పాల్గొంటాయి. జూన్ 12 నుంచి మొదలయ్యే వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో మొత్తం 33 మ్యాచులు జరుగనున్నాయి. 2017 వుమెన్స్ వన్డే ప్రపంచ కప్ ఫైనల్ సైతం లార్డ్స్‌లో జరిగింది. టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఓల్డ్ ట్రాఫోర్డ్, హెడింగ్లీ, ఎడ్జ్‌బాస్టన్, ఓవల్, హాంప్‌షైర్ బౌల్, బ్రిస్టల్‌కౌంటీ గ్రౌండ్‌లలో జరుగనున్నాయి.టోర్నమెంట్‌లోని జట్లను రెండుగ్రూపులుగా విభజించారు. గ్రూప్ రౌండ్ మ్యాచ్‌ల తర్వాత నాకౌట్ మ్యాచులు జరుగుతాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, భారత్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌తో సహ ఎనిమిదిజట్లు అర్హత టీ20 ప్రపంచకప్‌కి అర్హత సాధించాయి. మిగతా నాలుగు జట్లకు క్వాలిఫైయర్ పోటీలు నిర్వహించనున్నారు. ఐసీసీ అధ్యక్షుడు జై షా మాట్లాడుతూ అన్ని జట్లకు బ్రిటన్‌లో అభిమానుల నుంచి మద్దతు లభిస్తుందన్నారు. 2017లో లార్డ్స్‌లో జరిగిన మహిళల ప్రపంచ కప్ ఫైనల్‌లో స్టేడియం కిక్కిరిసిపోయిందని ఫైనల్‌కు ఇంతకంటే మంచి వేదిక లేదన్నారు. టోర్నమెంట్‌కు సిద్ధమవడంపైనే దృష్టిని కేంద్రీకరించినట్లు తెలిపారు. ఆస్ట్రేలియాఇంగ్లాండ్ మధ్య జరిగిన 2020 టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌ను చూసేందుకు మెల్‌బోర్న్‌లో రికార్డు స్థాయిలో 86,174 మంది ప్రేక్షకులు వచ్చారు. ఆ తర్వాత కేప్ టౌన్ (2023), దుబాయి (2024) టీ20 ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్‌లల సమయంలోనూ స్టేడియాలు ప్రేక్షకులతో నిండిపోయాయి. కాగా ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఇంగ్లాండ్ మహిళల జట్టు కెప్టెన్‌గా నాట్ సివర్ బ్రంట్‌ను ఎంపిక చేసింది. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో నాట్ సివర్ ముంబయి ఇండియన్స్ తరఫున బరిలోకి దిగింది. హీథర్ నైట్ స్థానంలో మహిళల ఇంగ్లాండ్ జట్టుకు కెప్టెన్‌గా ఎంపికైంది. తొమ్మిది సంవత్సరాలు జట్టు కెప్టెన్‌గా కొనసాగింది.

# ప్లేఆఫ్స్ నుంచి చెన్నై ఔట్

## ఆర్‌సిబి, కెకెఆర్, రాజస్థాన్, గుజరాత్‌లకు కొత్త టెన్షన్



**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, 18వ సీజన్‌లో అధికారికంగా చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) ప్లేఆఫ్స్ రేసుకు దూరమైంది. ఇప్పటి వరకు చెన్నై 10 మ్యాచ్‌లు ఆడగా కేవలం రెండు మ్యాచ్‌ల్లోనే విజయం సాధించింది. లీగ్ దశలో చెన్నై మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిచినా, ఓడినా కూడా ఇప్పుడు చెన్నైకి వచ్చిన నష్టం లేదు. ప్లేఆఫ్స్ రేసులో ఉంటామా ఉండమా అన్న టెన్షన్ ఇప్పుడు చెన్నైకి లేదు. ఈ సమయంలో మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో ఆటగాళ్లు అత్యుత్తమ ప్రదర్శన చేసే ఛాన్స్ ఉంది. ఇప్పటికే ప్లేఆఫ్స్ నుంచి దూరం కావడంతో కనీసం మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో గెలవాలనే పట్టుదలతో ఉంది. అదే జరిగితే అప్పుడు మిగిలిన జట్ల ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు దెబ్బతింటాయి. ఈ నెల 3న ఆర్‌సీబీతో, 7న కేకేఆర్‌తో, 12న రాజస్థాన్‌తో, 18న గుజరాత్‌తో చెన్నై సూపర్ కింగ్స్ ఆడనుంది. ఈ మ్యాచ్‌ల్లో గనుక చెన్నై సూపర్ కింగ్స్ విజయం సాధిస్తే అది ఆయా జట్ల ప్లేఆఫ్స్ అవకాశాల పై ప్రభావం చూపించవచ్చు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. 7 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. 14 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో కనీసం రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా కూడా ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుంది. అయితే ఇక్కడ ఆర్‌సీబీకి చెన్నైతో మ్యాచ్ కీలకం కానుంది. ఫైనల్ చేరుకునేందుకు టాప్2 జట్లకు రెండు అవకాశాలు ఉంటాయి. అదే 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లకు ఇలాంటి అవకాశం ఉండదు. టాప్2తో ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టాలంటే చెన్నైని ఆర్‌సీబీ ఓడించాల్సి ఉంటుంది. ఇక కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 10 మ్యాచ్‌లు ఆడింది. కేవలం నాలుగు మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఓ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా ఆ జట్టు ఖాతాలో 9 పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో మరో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లోనే విజయం సాధిస్తేనే ఆ జట్టు ప్లేఆఫ్స్ చేరుకునేందుకు అవకాశాలు ఉన్నాయి. ఇందులో చెన్నైతో మ్యాచ్ కూడా ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో కేకేఆర్ ఓడిపోతే ఆజట్టు ప్లేఆఫ్స్ అవకాశాలను గట్టిగానే ప్రభావితం చేస్తుంది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు రాజస్థాన్ 10 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 3 మ్యాచ్‌ల్లోనే గెలిచింది. ఆ జట్టు ఖాతాలో ఆరు పాయింట్లు ఉన్నాయి. లీగ్ దశలో ఆ జట్టు ఇంకో నాలుగు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ నాలుగు మ్యాచ్‌ల్లో గెలిస్తే ఆ జట్టు ప్లేఆఫ్స్ రేసులో ఉంటుంది. అయితే అది మిగిలిన జట్ల సమీకరణాలపై ఆధారపడి ఉంది. చెన్నైతో మ్యాచ్‌లో ఆర్‌ఆర్ ఓడిపోతే ఆ జట్టు ఇంటి ముఖం పట్టాల్సిందే. గుజరాత్ టైటాన్స్ ఇప్పటి వరకు తొమ్మిది మ్యాచ్‌లు ఆడగా 6 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. పాయింట్ల పట్టికలో ప్రస్తుతం నాలుగో స్థానంలో కొనసాగుతోంది. ఇంకో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో కనీసం మూడు మ్యాచ్‌లు గెలిస్తే ఎలాంటి సమీకరణాలతో సంబంధం లేకుండా ఆ జట్టు ప్లేఆఫ్స్‌లో అడుగుపెడుతుంది. అయితే టాప్2లో నిలవాలంటే మాత్రం చెన్నైతో మ్యాచ్ కూడా గుజరాత్ కు కీలకమే.

# టైటిల్ రేస్‌లో గ్రాండ్ మాస్టర్

**న్యూఢిల్లీ:** సూపర్బెట్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో ఇండియా గ్రాండ్ మాస్టర్ ఆర్. ప్రజ్ఞానంద టైటిల్ రేసులో నిలిచాడు. పోలాండ్‌లోని వార్సా వేదికగా జరగుతున్న బ్లిట్జ్ సెక్షన్లో ఆరంభంలో నిరాశపరిచినా తర్వాత మెరుగ్గా ఆడిన ప్రజ్ఞా ఫస్ట్ ఆఫ్ ముగిసే సరికి 9 గేమ్స్‌లో 5.5 పాయింట్లు సాధించాడు. దాంతో మొత్తంగా 15.5 పాయింట్లతో ఓవరాల్ జాబితాలో రెండో స్థానానికి దూసుకొచ్చాడు. ఈ మెగా టోర్నీలో తొలి రెండు రోజులు ర్యాపిడ్ గేమ్స్‌లో ఇండియా గ్రాండ్ మాస్టర్ బాగా ఆడలేకపోయినా తదుపరి మొదలైన బ్లిట్జ్ విభాగంలో మాత్రం తన మార్కు ఎత్తులు వేస్తూ ప్రత్యర్థులపై పైచేయి సాధించాడు. బ్లిట్జ్ తొలి రెండు గేమ్స్‌లో డేక్స్ బొగ్డాన్ (రొమేనియా), లెవోన్ అరోనియన్ (అమెరికా) చేతిలో ఓడినప్పటికీ తర్వాత వరుసగా అలీరెజా ఫిరౌజా (ఫ్రాన్స్), మ్యాగ్జిమ్ లాగ్రావ్ (ఫ్రాన్స్), వాసెలిన్ తొపలోవ్ (బల్గేరియా), తన టీమ్ మేట్ అరవింద్ చిదంబరం, డేవిడ్ గావ్రిలెస్కు (రొమేనియా)పై విజయం సాధించాడు.



మరోవైపు ర్యాపిడ్‌లో సంయుక్త ఆధిక్యంలో నిలిచిన అరవింద్ బ్లిట్జ్ మొదటి నాలుగు రౌండ్లలో 2.5 పాయింట్లు నెగ్గి ఆకట్టుకున్నాడు. కానీ, తర్వాతి ఐదు గేమ్స్‌లో కేవలం ఒక పాయింట్తోనే పరిమితమయ్యాడు. దాంతో 14.5 పాయింట్లతో మరో ఇద్దరితో కలిసి సంయుక్తంగా మూడో స్థానంలో ఉన్నాడు.

# బాక్సింగ్ టోర్నీలో ఛాంపియన్‌గా భారత్

**న్యూఢిల్లీ:** ఆసియా జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా భారత్ నలిచింది. టోర్నీలో అండర్-15 విభాగంలో భారత్ బాక్సర్లు ఏకంగా 25 పతకాలతో అదరగొట్టారు. ఇందులో 11 సర్వర్ణాలు, 3 రజతాలు, 11 కాంస్య పతకాలు ఉన్నాయి. ఫలితంగా ఈ విభాగంలో భారత్ ఓవరాల్‌గా ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. బాలికల విభాగంలో భారత్ బాక్సర్లు కోమల్ (33 కేజీలు), ఖుషీ (35 కేజీలు), తమన్నా (37 కేజీలు), సువీ (40 కేజీలు), మిల్కీ (43 కేజీలు), ప్రిన్సీ (52 కేజీలు), నవ్య (58 కేజీలు), సునైనా (61 కేజీలు), తృష్ణ (67 కేజీలు), వన్షిక (ప్లస్ 70 కేజీలు)తో బంగారు పతకాలు సంపాదించుకున్నారు. బాలుర విభాగంలో సంస్కార్ వనోద్ (35 కేజీలు) స్వర్ణ పతకాన్ని సాధించాడు. అలాగే బాలుర విభాగంలో రుద్రాక్ష్ (46 కేజీలు), అభిజిత్ (61 కేజీలు), లక్ష్యయ్ (64 కేజీలు) ఫైనల్లో ఓడపోయి రజత పతకాలు దక్కించుకున్నారు.



# జిఎస్‌టి వసూళ్లు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, మే 1:** వస్తు, సేవల పన్ను 'జిఎస్‌టి' వసూళ్లలో సరికొత్త రికార్డు నమోదైంది. ఏప్రిల్ నెలలో రూ.2.37 లక్షల కోట్లు జిఎస్‌టి రూపంలో వసూలైనట్లు కేంద్రం గురువారం వెల్లడించింది. గతేడాది ఏప్రిల్ నెలలో ఈ మొత్తంగా రూ.2.10 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పటి వరకు ఇదే అత్యధికం కాగా, తాజాగా ఆ రికార్డు బద్దలైంది. 2017 జులై 1 నుంచి జిఎస్‌టి అమల్లోకి వచ్చిన తర్వాత అత్యధిక వసూళ్లు నమోదైన నెలగా 2025 ఏప్రిల్ నిలిచింది. గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే జిఎస్‌టి వసూళ్లు 12.6 శాతం మేర పెరగడం విశేషం. అంతకుముందు నెలలో జిఎస్‌టి వసూళ్లు 1.96 లక్షల కోట్లుగా నమోద య్యాయి. ఏప్రిల్ నెల మొత్తం వసూళ్లలో దేశీయ లావాదేవీల ద్వారా రూ.1.9 లక్షల కోట్లు వసూళ్లు జరిగాయి. గతేడాదితో పోలిస్తే ఈ మొత్తం 10.7 శాతం మేర పెరిగింది. దిగుమతైన వస్తువులపై వేసే జిఎస్‌టి ద్వారా వచ్చే ఆదాయం 20.8 శాతం మేర పెరిగి రూ.46,913 కోట్లకు పెరిగింది. రూ.27,341 కోట్ల రిఫండ్లు జారీ తర్వాత నికర జిఎస్‌టి వసూళ్లు 9.1 శాతం వృద్ధితో రూ.2.09 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.




# టెస్లాకు కొత్త సిఇఒ! స్పందించిన ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, మే 1:** ట్రంప్ ప్రభుత్వంలో కీలకంగా మారిన ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ను టెస్లా సిఇఒ బాధ్యతల నుంచి తప్పించాలని కంపెనీ బోర్డు భావిస్తోంది. కొత్త వ్యక్తి నియామకం కోసం ఇప్పటికే ప్రయత్నాలు ముమ్మకం చేసినట్లు తెలిసింది. ఎలక్ట్రిక్ వాహనాలు, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో దిగ్గజ వ్యాపారవేత్తగా ఎదిగిన ఎలాన్ మస్క్ ట్రంప్ ప్రభుత్వంలో సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన 'డోజ్' సారథిగా పని చేస్తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నిల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం కోసం శ్రమించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌కు కీలక పదవి దక్కింది. అయితే ట్రంప్ పరిపాలనలో మస్క్ అధిక ప్రమేయం ఉందనే వాదనలతో పెద్దఎత్తున విమర్శలు ఎదుర్కొన్నారు. ఫెడరల్ ఉద్యోగులను తొలగిస్తూ ట్రంప్ చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నారని, ఇందులో మస్క్ కీలక పాత్ర పోషించారని విమర్శలు వచ్చాయి. రాజకీ యాల్లో అధిక జోక్యంతో ఈ కుబేరుడు తన



వ్యాపారాలను పట్టించుకోవడం లేదని పెట్టుబడి దారులపై ఆందోళనలు ఎక్కువయ్యాయి. ఫలితంగా టెస్లా విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో మస్క్‌ను తప్పించి వేరొకరికి ఆ బాధ్యతలు అప్పగించాలని బోర్డు సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. టెస్లా ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసిక ఫలితాల్లో పెద్దఎత్తున నష్టాల్ని మూటగట్టుకుంది. లాభంలో 71శాతం క్షీణత నమోదు చేసుకుంది. టెస్లా ఆదాయ వ్యవహారాలపై నిర్వహించిన సమావేశంలో కీలక ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. ట్రంప్ పరిపాలనకు తాను కేటాయించే సమయాన్ని గణనీయంగా తగ్గించుకుంటానని, తన కంపెనీలు నడిపేందుకు ఎక్కువ సమయం కేటాయిస్తానని మస్క్ తెలిపినట్లు తెలిసింది. టెస్లా సంస్థకు వేరొక సిఇఒను నియమించాలని బోర్డు భావిస్తోందని, అందుకు ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయన్న వార్తలను ఎలాన్ మస్క్ కొట్టిపారేశారు.

# వాణిజ్యం

## అమూల్ పాల ధరలు పైపైకి..

**ముంబై, మే 1:** ప్రతిరోజు ప్రతి ఇంట్లో పాలు అనేది అందరు ఉపయోగించేది. అయితే పసి పిల్లల నుండి ప్రతి ఒక్క వ్యక్తి వరకు పాలు తాగే అలవాటు ఉంటుంది. తాజాగా అమూల్ పాల ధరలు సవరించింది. దీంతో ప్రస్తుతం అముల్ పాలు కొనడానికి మరో 2 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అవును, మదర్ డెయిరీ తర్వాత అమూల్ కంపెనీ కూడా పాల ధరను లీటరుకు రూ.2 పెంచింది. మదర్ డెయిరీ ఏప్రిల్ 30 నుండి పాల ధరలను లీటరుకు రూ.2 సవరించింది ఇంకా మే 1 నుండి కొత్త అముల్ పాల ధరలు అమల్లో ఉంటాయి. అమూల్ బ్రాండ్ పాలను విక్రయించే గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్, కంపెనీ పాల కొత్త ధరలు గురువారం అంటే 1 మే 2025 నుండి వర్తిస్తాయని తెలిపింది. దీనికి కంపెనీ కారణం ఏం చెబుతుందని అనే దానిపై వివరణ కూడా ఇచ్చింది. ఢిల్లీఎన్‌సిఆర్, ఉత్తరప్రదేశ్, హర్యానా సహ ఉత్తరాఖండ్, తెలంగాణ మార్కెట్లలో అముల్ పాల కొత్త ధరలు ప్రస్తుతం వర్తిస్తాయని కంపెనీ ప్రతినిధి




తెలిపారు. ఉత్పత్తి ఖర్చులు పెరగడం వల్ల పాల ధరలు పెంచినట్లు పేర్కొంది. గత ఏడాది కూడా ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా పెరిగాయి, దీని వలన పాల ధరలు పెరగాల్సి వచ్చింది. ఈసారి సమ్మర్ కాలం ముందుగానే ప్రారంభమైంది దింతో వేడిగాలులు కూడా మొదలయ్యాయి, ఈ కారణంగా పాడి పాల ఉత్పత్తి తగ్గడం ప్రారంభమైంది. ప్రస్తుతం లీటరు పాల ధర ఎంతకు అమ్ముతున్నారంటే :ఈ రోజు మే 1 నుండి కొత్త రేట్లు అమల్లోకి వచ్చిన తర్వాత అముల్ స్టాండర్డ్, అముల్ బఫెలో మిల్క్, అముల్ గోల్డ్, అముల్ స్లిమ్ ట్రిమ్, అముల్ చాయ్ మజా, అముల్ తాజా అలాగే అముల్ కౌ మిల్క్ ధరలు రూ.2 పెరిగాయి. నేటి నుండి అముల్ ఫుల్ క్రీమ్ పాల ధర లీటరుకు రూ.65 నుండి రూ.67కి పెరిగింది. బల్క్‌వెండెడ్ పాలు (టోన్డ్) ధర లీటరుకు రూ.53 నుండి రూ.55కి పెరిగింది.

# కమర్షియల్ సిలిండర్ ధర తగ్గింపు..

**న్యూఢిల్లీ, మే 1:** హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర తగ్గింది. ఒక్కోసిలిండర్‌పై రూ.14.50 తగ్గిస్తున్నట్లు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. అంతర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ఈ సవరణ చేపట్టాయి. ఇంట్లో వినియోగించే సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదు. మరోవైపు విమాన ఇంధన ధరలనూ చమురు కంపెనీలు తగ్గించాయి. దేశ రాజధాని ఢిల్లీలో కిలో లీటరుకు 4.4 శాతం మేర తగ్గించాయి. అంటే రూ.3,954 మేర తగ్గింది. దీంతో కిలోలీటర్ 85,486.80కు దిగొచ్చింది. ఏప్రిల్ 1న కూడా ఎటిఎఫ్ ధరల్ని 6.15 శాతం మేర చమురు కంపెనీలు తగ్గించాయి. ఎటిఎఫ్ ధరలు తగ్గడం వరుసగా ఇది రెండోసారి. తగ్గిన ధరలతో ఆ మేర విమానయాన సంస్థలకు ప్రయోజనం చేకూరనుంది.



# రూ.2వేలు తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మే 1:** అంతర్జాతీయ పరిణామాలతో దేశీయ మార్కెట్లో ఆల్‌టైమ్ గరిష్టానికి చేరిన బంగారం ధర గత కొన్ని రోజులుగా కాస్త దిగొస్తోంది. గురువారం ఒక్క రోజు 10 గ్రాముల పసిడి ధర దాదాపు రూ.2వేల పైన తగ్గింది. దీంతో 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.2,180 తగ్గి రూ.95,730గా పలికింది. దాదాపు 10 రోజుల్లో పసిడి ధర దాదాపు రూ.5వేల మేర తగ్గింది. అటు అంతర్జాతీయ మార్కెట్లోనూ బంగారం ధర కాస్త దిగొచ్చింది. ప్రస్తుతం ఔన్సు ధర 3,236.94 డాలర్ల వద్ద ట్రేడయింది. అమెరికా-చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందానికి సంకేతాలు కనిపించడం, డాలర్ విలువ బలపడుతుండడంతో బంగారం గిరాకీ తగ్గినట్లు విశ్లేషకులు చెబుతున్నారు. త్వరలోనే అమెరికా ఆర్థిక గణాంకాలు వెలువడనున్నాయి. ఇవి కూడా పసిడి ధరలపై ప్రభావం చూపే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, అక్షయ తృతీయ సందర్భంగా దేశీయ మార్కెట్లో బంగారానికి గిరాకీ పెరిగింది. అక్షయ తృతీయ విక్రయాలు రూ.12వేల కోట్ల విలువైన 12 టన్నుల పసిడి, రూ.4వేల కోట్ల విలువైన వెండి కలిపి మొత్తంగా రూ.16వేల కోట్లుగా ఉండొచ్చని ఆలిండియా జ్యుయెల్లర్ అండ్ గోల్డ్‌స్మిత్ అసోసియేషన్ అధ్యక్షుడు పంకజ్ అరోరా వెల్లడించారు.



# వోక్స్‌వ్యాగన్ నుంచి 7వేల ఉద్యోగులు ఔట్!

**న్యూఢిల్లీ, మే 1:** యూరప్‌లోని అతిపెద్ద వాహన తయారీ సంస్థగా పేరున్న వోక్స్‌వ్యాగన్ పునర్నిర్మాణ ప్రయత్నంలో భాగంగా 7వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటిం చింది. కంపెనీకి అనుబంధ సంస్థగా ఉన్న కారియాడ్ సాఫ్ట్‌వేర్ విభాగంలో అధికంగా ఈ లేఆఫ్స్ ప్రభావం పడనుంది. దిగుమతి చేసుకున్న వాహనాలపై అమెరికా సుంకాలు, యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలకు సంబంధించిన జరిమానాల కారణంగా 2025 మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 40శాతం తగ్గిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. దిగుమతి చేసుకున్న ఆటోమొబైల్స్ పై అమెరికా 25శాతం సుంకం విధించింది. ఇది వోక్స్‌వ్యాగన్ మెక్సికో యూనిట్‌లో తయారవుతున్న వాహనాలను తీవ్రంగా ప్రభావితం చేసింది. ఇవి దాని యుఎస్ అమ్మకాలలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉంది. సుంకాలు పెరగడంతో ఖర్చులు అధిక మయ్యాయి. డిమాండ్ తగ్గిపోయింది. ఇది లాభాలమార్జిన్లపై ప్రభావంచూపింది.




వోక్స్‌వ్యాగన్ కఠినమైన యూరోపియన్ యూనియన్ కర్బన ఉద్గారాల లక్ష్యాలను చేరుకోవడం సవాలుగా మారు తుంది. నిబంధనలు పాటించనం దుకు విధించే జరిమానాల కోసం కంపెనీ 600మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది దాని ఆర్థిక దృక్పథాన్ని మరింత దెబ్బతీసింది. ఎలక్ట్రిక్ వెహికల్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో కంపెనీ అనుబంధ సంస్థ కారియాడ్ నిరంతరం జాప్యం చేస్తోంది. ఇది వోక్స్‌వ్యాగన్ ఈవీ లక్ష్యాలను ప్రభావితం చేసింది. ఈ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించడానికి కంపెనీ 200 మిలియన్ యూరోలను కేటాయించింది. ఇది ఉద్యోగాల కోతకు, కార్యాచరణ మార్పులకు దారితీసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14